www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 14 పుటలు : 52

జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి పుష్య బహుళ త్రయోదశి

27 జనవరి-02 ఫిబ్రవరి 2025

వెల : ₹20/-

సేద్యంలో డ్రోన్‌ల రాజ్యం

ఆత్మగౌరవ ప్రతిష్ఠకు ప్రథమ వార్షికోత్సవం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

గత 12 సంవత్సరాలుగా మేము జంటనగరాలలో 14 కు పైగా ఉన్న మా భారత్ వికాస్ జనరిక్ మెడికల్ షాపుల ద్వారా అందిస్తున్న సేవలను షుమారు నెలకు 20,000 మందికి పైగా ప్రజలు వినియోగించుకుంటూ, ప్రతి నెలా కోటి రూపాయల వరకు ఆదా చేసుకుంటున్నారు. మా వద్ద షుగర్, బి.పి., గ్యాస్ ట్రబుల్, గుండె జబ్బు, నరాల బలహీనత, ఎలర్జీ మొదలైన రోగాలకు మరియు కాల్షియం, విటమిన్‌లకు సంబంధించిన షుమారు 600 రకాల జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయి. మేము నాణ్యమైన మందులు మరియు సిప్లా, ఎలంబిక్, ర్యాన్‌బ్యాక్సీ, ఆబ్బోట్ వంటి ప్రముఖమైన కంపెనీల మందులను మాత్రమే అమ్ముతున్నాము.

Rate Chart of Few Generic Medicines

S.No.	Brand Name	Company Price	Generic Brand Name	Generic Medicine	Prescribed Price	BVP Price
1	Amaryl 2 (10's)	166.64	Glimicut-2mg (10's)	Glimipride 2mg	62	10
2	Rosuvas-10mg (10's)	210	Rosu-HDL (10's)	Rosuvastatin 10mg	185	34
3	Clopitab-75 (10's)	85	Clopizen 75mg (10's)	Clopidogrel 75mg	77.50	18
4	Telma-40 (10's)	96.39	Telmiwock 40mg (10's)	Telmisartan 40mg	72.57	19
5	Shelcal (15's)	131	Sheldeal (15's)	Calcium Carbonate 500mg+D3	90	17
6	Pantop-40mg (10's)	155	Pantosec 40mg (10's)	Pantoprazole 40mg	130.51	26
7	Zincovit (15's)	105	Zincotop (15's)	B Complex with Vitamins	81	47
8	Amlopres-AT (10's)	34.96	Amlip AT (10's)	Amlodipine+Atenolol	72.60	12
9	Augmentin Duo 625 (6's)	126.70	Megamentin 625mg (6's)	Amoxycillin+Potassium Clavulanate	96	71
10	Pregalin-m-75mg (10's)	174	Pregabanyl (10's)	Pregabalin+Mehylcobalamin	130	42
11	Glycomet-gp1 (10's)	100.50	Glymp M1 (10's)	Glimipride+Metformin	96.25	12

* రూ. 500/- ఆపై విలువగల ఆర్డర్‌లకు డోర్ డెలివరీ ఉచితం *

KOTI - 93929 36187 • MOOSAPET - 78936 45599 • PADMARAO NAGAR - 88859 69292 • KPHB ROAD #4 - 93917 99239
MADHURA NAGAR - 93929 36185 • VIVEKANANDA NAGAR COLONY - 93919 07080 • CHANDA NAGAR - 93919 16073
S.R. NAGAR - 93919 04207 • MALKAJGIRI - 040-35490428 • CHIKKADPALLY - 93919 03805 • MUSKIPET - 040-35102572
SANTOSH NAGAR - 72070 57737 • KUKATPALLY - 93914 24994 • SHANTINAGAR - 040-35166998

For any Enquiries & Other Shops Details, Contact Manager: 93905 08904 / 74160 57751
e-mail: agm@bvpgenerics.org, mngr.ops@bvpgenerics.org.

జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి.. జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి
చెల్లించడానికి ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల: రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్
(మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/-
+ మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)



Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

విడి ప్రతి
రూ.20/-

వివరాలకు సంప్రదించండి సర్కులేషన్ మేనేజర్ : 040-2756 1453, 99599 97013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

ఇక పార్లమెంట్‌లో కూర్చోవడం ఎందుకు? అడవులలోకో, అజ్ఞాతంలోకో వెళ్లవచ్చు కదా! 'రాజ్యం' (స్టేట్) మీద పోరాటం చేయమని, చేస్తానని ప్రకటించిన వ్యక్తికి పార్లమెంట్‌లో మాట్లాడే అర్హత ఇంకా ఉంటుందా? రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడే నైతిక హక్కు మిగులుతుందా? కాంగ్రెస్‌లో అక్షరాలా మకుటం లేని మహారాజు, లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ గురించే ఇదంతా. ఢిల్లీలో నిర్మించిన పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ను ప్రారంభిస్తూ జనవరి 15న రాహుల్ మాట్లాడిన మాటలు జాతిని నివ్వెరపరిచాయి. అందులోని ప్రతి మాట విషపూరితమే. ప్రతి భావం దేశ వ్యతిరేకమే.

'రాజకీయ సంస్థలు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లతోనే మనం పోరాడుతున్నామని మీరు అనుకుంటే, ఇక్కడేం జరుగుతున్నదో మీకేమీ అర్థం కానట్టే. ఈ దేశంలోని ప్రతి వ్యవస్థని బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆక్రమించాయి. కాబట్టి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లతో మాత్రమే కాదు, ఇప్పుడు మనం ఇండియన్ స్టేట్‌తో కూడా పోరాడుతున్నాం' ఇదీ రాహుల్ సందేశ సారం. తన పార్టీ తన పోరాటం దేనిమీదో అర్థం కాలేదనే రాహుల్ నమ్ముతున్నట్టు కనిపిస్తున్నది. కానీ వాస్తవం, కాంగ్రెస్ వారంతా కనీసం రాజ్యం పట్ల గౌరవంతో ఉన్నారు. దాని నాయకుడే ఓకిజం, డీప్‌స్టేట్ బంధంలో చిక్కుకున్నాడు. గాంధీ-నెహ్రూ కుటుంబీకుల సహజమైన ఆభిజాత్యం, అహంకారం రాహుల్ ప్రతి మాటలోను గమనించవచ్చు. కేంద్ర కార్యాలయం మార్పుతో పార్టీలో రాబోతున్న మార్పు ఏమిటో రాహుల్ చెప్పకనే చెప్పారు.

భారత రాజ్య వ్యవస్థనీ, భారతీయ జనతా పార్టీనీ వేర్వేరుగా చూడాలన్న కనీస ఇంగిత జ్ఞానం లేని ఒక వ్యక్తి ఇంటి పేరు చెప్పుకుని పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత హోదాలో చొరబడ్డాడు. బీజేపీని విమర్శించడం, దాని విధానాలను సిద్ధాంతాలను తూర్పార పట్టడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు. ఆ హక్కును ఉపయోగించుకుంటే తప్పు పట్టక్కరలేదు. కానీ ఇదేమిటి? భారత రాజ్య వ్యవస్థ మీద పోరాడాలంటూ పార్టీ కార్యాలయంలో ఆ వాగాడంబరం ఏమిటి? 'రాజ్యం' మీద పోరాటం ఎవరి ఊతపదం? ఒకప్పుడు నక్సలైట్లది. తరువాత, నగరాలలో ఉండి మావోయిస్టులకు

శాలివాహన 1946 శ్రీ క్రోధి పుష్య బహుళ త్రయోదశి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

ఆత్మగౌరవ ప్రతిష్ఠకు ప్రథమ వార్షికోత్సవం

ధారావాహిక నవల 11

తూర్పు-పడమర

- గన్నవరపు నరసింహమూర్తి

20లో

ప్రత్యేక వ్యాసం

కాకోరి.. నులి వెచ్చటి నెత్తుటి ఝరి

40లో

జాగృతి

సంపాదకీయం

వంతపాడే దొంగ మేధావులది.దేశంలోని ప్రతి వ్యవస్థని పెట్టుబడిదారులు కబ్జా చేశారన్న మాట కమ్యూనిస్టుల, ఆ తానులో ముక్కలు మావోయిస్టుల సొంతం. రాహుల్ పెట్టుబడిదారులు మాట స్థానంలో బీజేపీ అని వాడారంతే. అంతేనా! ఇంతకు మించిన ప్రమాదకర ధోరణికి రాహుల్ ఒడిగడుతున్నారు. మతోన్మాద ముస్లింల వితండవాదం కూడా రాహుల్ మాటలలో ఉంది. ఎర్రముఠా పెట్టుబడిదారులు అంటుంది. ముస్లిం మతోన్మాదులు ఈ దేశ వ్యవస్థలన్నీ అవిశ్వాసులు, ముస్లిమేతరులు చెరబట్టారని అంటారు. ఇప్పుడు ఎరుపు-ఆకుపచ్చ అక్రమబంధం ప్రపంచమంతటా పరిఢవిల్లుతున్నది కూడా. రాహుల్ నాయకత్వంలోని కాంగ్రెస్ కూడా అటే చూస్తున్నది కాబోలు!

ఏమిటీ వాగుడు?

ఇప్పుడు పార్టీ కార్యాలయం ప్రారంభవేళ, దాదాపు తొలి ఉపన్యాసంలో అవే మాటలు వినిపించడం యాదృచ్ఛికం ఏమీ కాదు. కాంగ్రెస్ పార్టీకి చాలా కాలం వెనక ఉండి నడిపించిన ఎర్ర సిద్ధాంతమే ఇప్పుడు బాహాటంగా బోర విరుచుకుని జాతి ముందు నిలబడింది. కాంగ్రెస్ బుజ్జగింపుతో బలిసిన ముస్లిం మతోన్మాదం విన్యాసమూ అందుకే. రాహుల్ అర్బన్ నక్సల్స్, డీప్‌స్టేట్, ఓకిజానికి చెందిన వాళ్ల గుప్పెట్లో ఉన్నాడని ఇదంతా సుస్పష్టంగా వెల్లడించడం లేదా? రాజకీయ ప్రత్యర్థి, నిజానికి రాహుల్ శత్రువుగా భావిస్తున్న రాజకీయ పక్షానికీ, భారత రాజ్య వ్యవస్థకీ మధ్య తేడాను గుర్తించలేని, అలాంటి విచక్షణ ఏదీ కానరాని రాహుల్ ఈ దేశానికి జాతీయ స్థాయిలో విపక్ష నేత. అదే ఈ దేశ దౌర్భాగ్యం. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ ఒక బాధ్యతాయుతమైన విపక్షం బాధ్యత నుంచి తప్పుకుని, భారత వ్యతిరేక శక్తులకు సన్నిహితంగా మెలగడం మొదలుపెట్టింది. ఈ దేశ స్వరాజ్యం కోసం సాగిన పోరాటంలో ముందున్న కాంగ్రెస్, ఇప్పుడు సార్వభౌమాధికారాన్ని నడి వీధిలోనే ఎద్దేవా చేసే స్థాయికి పతనమైంది. సిద్ధాంత భ్రష్ట కూడా అయింది.

రాజ్యాంగం ఆమోదించిన, అనుమతించిన అన్ని చర్యలను విమర్శించడం కాంగ్రెస్ విధానంగా మారింది. పైగా అవన్నీ తొందరపాటు వ్యాఖ్యలో, ఆవేశ పూరితంగా చేసినవో కాదు. ఉద్దేశపూర్వకంగా పదే పదే చేస్తున్నవి. జమ్ము కశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని ఇచ్చే 370 అధికరణం తొలగింపు రాజ్యాంగ బద్ధం. దానిని శతాధిక వర్షాల పార్టీ వ్యతిరేకించింది. ఆ చర్యను సుప్రీంకోర్టు సమర్థించినా కాంగ్రెస్ పాతపాటను వదలలేదు. బాలాకోట్ గగనతల దాడులను పరిహసించింది. వాస్తవాధిన రేఖ గురించి తప్పుడు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుంది. ఇవన్నీ భారత్‌ను బలహీనపరచే అవకాశం కోసం వేచి ఉన్న ఇరుగుపొరుగుకు ఉపయోగపడుతున్నవే. ఎన్నికల సంఘాన్ని, ఎన్నికల ఫలితాలను వెక్కిరించడం రివాజుగా మార్చుకున్న పార్టీ కాంగ్రెస్. న్యాయ వ్యవస్థ సమగ్రతను ప్రశ్నార్థకం చేసే ప్రయత్నాలను బలోపేతం చేస్తున్న పార్టీ కూడా అదే.

రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడాలని, పోరాడుతున్నామని ఎవరు చెప్పినా క్షమార్హం కాదు. అది పూర్తిగా భారత్‌కు ద్రోహమే. దేశ వ్యతిరేకమే. అలా మాట్లాడడం ఈ దేశ నాగరికతను, సంస్కృతిని, భాషలను, మొత్తంగా వైవిధ్యాన్ని నిరాకరించడమే. దేశానికి ఒక గొప్ప పోరాటం ద్వారా, మహోన్నత త్యాగాల ద్వారా స్వాతంత్ర్యం సిద్ధించింది. భారత్ సార్వభౌమాధికార దేశమైంది. దానిపై రాహుల్ వంటి అంగుష్టమాత్రులు పోరాడతామంటే జుగుప్సాకరంగా ఉంది. ఇలాంటి వ్యక్తి పార్లమెంటుకు అవసరమా? రాహుల్ 'రాజ్యం' వ్యాఖ్యల మీద ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయి. ఆ మాత్రానికే రాహుల్‌కు బుద్ధిజ్ఞానం వస్తుందని అనుకోలేం. ఇక అతడిని ప్రజలే నిలదీయాలి. ★

27 జనవరి 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్

36లో

కథ

యద్భావం తద్భవతి

- డా॥ ఎమ్.సుగుణరావు



సేద్యంలో డ్రోన్‌ల రాజ్యం (కొత్తపంట)	-	10
ముగిసిన హిండెన్‌బర్గ్ కథ! (అంతర్జాతీయం)	-	14
ప్రగతే లక్ష్యంతో కొండంత అండగా మోదీ (ఆంధ్రప్రదేశ్)	-	16
మొత్తానికి కాల్పుల విరమణ (అంతర్జాతీయం-1)	-	22
రేడియో 'మంగమ్మ'! (మహిళ)	-	26
ఉన్నత విద్యను కాపాడుకుందాం! (ప్రమాణం)	-	29
రాహుల్ గాంధీ తెలుసుకోవాలి (అభిప్రాయం)	-	30
గాంధీ.. నెహ్రూ.. సంభాల్ సంభాషణ (వాస్తవం)	-	32
సరికొత్త చరిత్రకు సింధు సై! (క్రీడ)	-	43
పండగ విజేత 'సంక్రాంతికి వస్తున్నాం' (సినిమా)	-	50

ఈ ఏడాది జనవరి 11న ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరంలోని రామమందిరంలో బాలరాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవం పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తుల సమక్షంలో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. హిందూ పంచాంగం ప్రకారం చూస్తే గతేడాది సరిగ్గా ఇదే రోజున అంటే పౌష్య శుక్ల ఏకాదశి నాడు జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. అత్యంత పవిత్రమైన ఈ కార్యక్రమానికి పెట్టిన ముహూర్త బలం ఎలాంటిదో, రామభక్తుల ఆధ్యాత్మిక ఆరాటం ఎటువంటిదో ఇక్కడ ఓ మాట చెప్పాలి. గతేడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 47 కోట్ల 61 లక్షల మంది భక్తులు రామమందిరాన్ని దర్శించుకుంటే, ఈ ఏడాది కొత్త సంవత్సరం తొలి రోజైన జనవరి ఒకటవ తేదీన 2 లక్షల మందికి పైగా భక్తులు బాలరాముడి దర్శనం చేసుకున్నారు.

ఒకసారి సింహావలోకనం చేసుకుంటే, రామజన్మ భూమిలో బాలరాముడికి గుడి కోసమని సుదీర్ఘ న్యాయ పోరాటమే జరిగింది. 1989లో దేశమంతటా శిలా పూజ కార్యక్రమాలు జరిగాయి. అయితే ఈ రూపంలో తారస్థాయికి చేరుకున్న ఈ హైందవ చైతన్యాన్ని అప్పట్లో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, దాని మిత్రపక్షాలు వ్యతిరేకించాయి. అధికారికంగా జరుగుతున్న ఈ అన్యాయాన్ని చూస్తూ తట్టుకోలేక అనేక మంది రామభక్తులు కోర్టు తలుపులు తట్టారు. వారి న్యాయపోరాటానికి వెలుపల నుంచి మరింత ఊతమిచ్చే ఓ మహత్తరమైన కార్యక్రమం 1990 సెప్టెంబర్‌లో జరిగింది. బీజేపీ అగ్రనేత లాల్‌కృష్ణ అద్వానీ నేతృత్వంలో గుజరాత్‌లోని సోమనాథ్ నుంచి అయోధ్య వరకు రామరథయాత్ర జరిగింది. యాత్ర కారణంతో దేశం రామ నామంతో మారుమోగిపోయింది. దీనికంటే ముందు అంటే 1982, 1983 మధ్యకాలంలో దేశంలో మూడు చోట్ల నుంచి దాదాపు 50,000 కి.మీల మేర ఏకాత్మతాయాత్ర మూడు మార్గాల్లో జరిగింది. ఇందులో ఒకటి హరిద్వార్ నుంచి కన్యాకుమారి దాకా, రెండవది ఖాట్మండూలో పశుపతినాథ్ మందిర్ నుంచి రామేశ్వరం వరకు, మూడవది పశ్చిమ బెంగాల్‌లో గంగాసాగర్ నుంచి సోమనాథ్‌కు చేరుకుంది. ఈ మూడూ కూడా ఒక నిర్దేశిత రోజున నాగపూర్‌లోకి ప్రవేశించాలని నిర్ణయించడమైనది. ఇదంతా కూడా సంఘ సీనియర్ ప్రచారక్ మోరోపంత్ పింగ్లే నేతృత్వంలో పక్కాగా జరిగింది. ఈ చరిత్రాత్మకమైన ఘటనలన్నీ కూడా శ్రీరామచంద్రుని వల్ల దేశమంతటా ఉన్న హిందువుల్లో అణువణువున వ్యాపించిన అచంచలమైన భక్తి, విశ్వాసాలను ప్రపంచానికి చాటి చెప్పాయి. తరతమభేదం లేకుండా ప్రతి ఒక్క హిందూ బంధువు కూడా అటువంటి జనజాగరణ కార్యక్రమంలో మునుపెన్నడూ కూడా కనీవినీ ఎరుగని విధంగా ప్రత్యక్షంగా పాలుపంచుకున్నారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ కపిల్ సిబల్ కోర్టులో తీవ్రంగా వ్యతిరేకించిన వైనం అందరికీ తెలిసిందే.

సుప్రీంకోర్టులో 40 రోజుల పాటు అంటే దాదాపు 170 గంటలసేపు క్రమం తప్పకుండా వాదోపవాదాలు జరిగాయి. ఎట్టకేలకు 2019

ఇది కలయో, వైష్ణవమాయో అన్న సంభ్రమాశ్చర్యాలతో కళ్లెదుట నిలిచిన రామమందిరాన్ని తనివితీరా చూసుకుంటున్నాడు సగటు హిందూ బంధువు. రామా..బాలరామా.. పరంధామా.. త్రిలోకరక్షకా.. నీవు పుట్టిన గడ్డపై నీకో గుడి ఉండాలని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న మమ్మల్ని ఏకతాటిపై నిలిపావు. ఉద్యమాల బాట పట్టించావు. వీధుల్లోనూ, న్యాయస్థానాల్లోనూ పోరాటానికి ప్రేరేపించావు. ఇదేమిటిది ఒక గుడి కోసం కోటానుకోట్ల మంది హిందువులు కొట్లాడుతున్నారేమిటి? రామభక్తి ఇంత గొప్పదా? హిందువుల్లో ఐక్యత ఆచంద్రతారార్కం నిలిచిపోయేంతలా ఆదర్శప్రాయమైనదా? అని యావత్ ప్రపంచం భారతావని వైపు విస్తుపోయేలా చేశావు. ఇంటింటి నుంచి ఇటుకలను అయోధ్యకు చేర్చేలా మమ్మల్ని కరసేవకు ప్రేరేపించావు. కడకు న్యాయమూర్తులు నీ మూర్తికి పట్టం కట్టారు. కాలపురుషుడు నీకు ప్రణమిల్లాడు. కాలచక్రం గిర్రున తిరగసాగింది. రెప్పపాటు కాలంలో అన్నట్టుగా నీవు కన్ను తెరిచిన నేలపై నీ గుడి ఊపిరి పోసుకుంది. నీ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. అలా జరిగి అప్పుడే ఏడాది కాలమైంది.. మా జన్మ ధన్యమైంది అని అంటూ గర్భగుడిలో ప్రశాంత వదనంతో నిలబడి ఉన్న బాల రాముడికి భక్తితో రెండు చేతులు జోడించి అర్ధనిమీలిత నేత్రాలతో ఆనందపారవశ్యంలో మునిగితేలుతున్నారు యావత్ హిందూ బంధువులు.

ఆత్మగౌరవ ప్రతిష్ఠకు ప్రథమ వార్షికోత్సవం

నవంబర్ 9న రామజన్మభూమికి అదే బాలరాముడికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తర్వాత రామమందిర నిర్మాణానికి ప్రణాళికలు, పనులు చకచకా జరిగిపోయాయి. ఫలితంగా గతేడాది జనవరి 22న అయోధ్యలో భవ్యమైన రామమందిరంలోని గర్భగుడిలో బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరిగింది. అయితే ప్రాణ ప్రతిష్ఠ జరగడానికి ముందు దేశంలో ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమానికి శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు పిలుపునిచ్చింది. 2024 జనవరి ఒకటవ తేదీ నుంచి 15 వరకు దేశమంతటా జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్‌తో పాటుగా హిందూ సమాజానికి చెందిన అనేక సంస్థలకు చెందిన ప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. 4,727 నగరాలు, 5,78,778 గ్రామాల్లో 19,98,49,071 కుటుంబాలను స్వయంసేవకులతో పాటుగా దాదాపు 44,98,334 మంది కార్యకర్తలు కలుసుకున్నారు. అక్షింతలను అందజేశారు. అదే విధంగా ప్రాణ ప్రతిష్ఠ జరిగిన రోజున అయోధ్యకు వేర్వేరు కారణాలతో రాలేకపోయిన 27,81,54,665 మంది రామభక్తులు అందుకు తగ్గట్టుగా దేశమంతటా దాదాపు 5,59,231 ప్రాంతాల్లో జరిగిన 9,85,625 కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈ సంపర్క కార్యక్రమాలు హిందూ సమాజం మరోసారి జాగృతం కావడానికి సిద్ధంగా ఉందనే సంగతిని నిరూపించాయి. ఇదే భావన అయోధ్యలో దేవాలయాన్ని పునర్ నిర్మిస్తున్నప్పుడు కనిపించింది. దేశం నలుమూలల నుంచి వచ్చిన హిందూ బంధువులకు తమ శక్తి కొద్దీ అతిథి మర్యాదలు చేయడంలో అందివచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని జారవిడుచుకోవడానికి అయోధ్యలోని ఏ ఒక్క గృహస్థు సిద్ధంగా లేరు. అలా వచ్చిన వారందరికీ టీ, చిరుతిళ్లు, భోజనం సమకూర్చారు. అయోధ్య అంతటా ఇదే ధోరణి కనిపించింది. బాలరాముడు చేరుకున్న ఏడాది కాలంలో అయోధ్యలో చిన్న వ్యాపారుల ఆదాయం పెరిగింది. ప్రాణ ప్రతిష్ఠ జరగడానికి ముందు అయోధ్యకు వచ్చే భక్తులు, పర్యాటకులు రామమందిరం నమూనాను కొనుగోలు చేసి వారి ఇళ్లలో దేవుడి గదిలో పెట్టుకోవడానికి ఉత్సాహం చూపేవారు. ఆ తర్వాత వస్తున్న భక్తులు

ఏడాది కాలం సంపూర్ణమైందిలా..

2024, జనవరి 22: రామ మందిరంలో బాలరాముడి విగ్రహానికి ప్రధాని నరేంద్ర మోది, ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రాణప్రతిష్ట చేశారు.

2024, జనవరి 26:

సాంస్కృతిక సంప్రదాయాలను అనుసరించి 100 మందికి పైగా పేరొందిన కళాకారులతో బాలరాముడికి రాగసేవ.

2024, మార్చి 17:

భక్తుల సౌకర్యార్థం రామమందిరం ప్రాంగణంలో అధునాతన సదుపాయాల ఏర్పాటు.

2024, మార్చి 25:

హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మందిరం ప్రాంగణంలో తొలిసారిగా రంగోత్సవం.

2024, ఏప్రిల్ 9:

తొలిచైత్ర నవరాత్రికి బాలరాముడికి చేతితో నేసిన బంగారు జరీ ఖద్దరు వస్త్రాలంకరణ.

2024, ఏప్రిల్ 17:

శ్రీరామనవమి పర్వదినాన రామచంద్రుడికి దివ్యాభిషేకం.

2024, ఆగస్టు 9:

నాగపంచమి నాడు సోదరులతో కలిసి ఊయలలో ఆశీనుడైన పితృవాక్య పరిపాలకుడు.

2024, అక్టోబర్ 3:

రామమందిర శిఖర నిర్మాణంలో తొలి శిలకు పూజ, స్థాపన.

2024, అక్టోబర్ 11:

శిఖరానికి తొలి వరుస రాళ్లు పేర్చే పని పూర్తి.

2024, అక్టోబర్ 30:

దీపావళి పర్వదినాన రామమందిరం దేదీప్యమానం.

2024, నవంబర్ 25:

ప్రతి యేటా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట వార్షికోత్సవాన్ని పుష్య శుక్ల ద్వాదశినాడు జరుపుకోవాలని శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నిర్ణయం. ఆ ప్రకారం 2025, జనవరి 11న తొలి వార్షికోత్సవం.

2024, డిసెంబర్ 20:

రామమందిరానికి బ్రిటీష్ భద్రతా మండలి వారి స్వోర్డ్ ఆఫ్ ఆనర్ పురస్కారం, భారత జాతీయ భద్రతా మండలి నుంచి సర్వశ్రేష్ఠ సురక్ష పురస్కారం.

2025, జనవరి 11:

అంగరంగవైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ తొలి వార్షికోత్సవం.

ఇంట్లో పూజించడానికని బాలరాముడి విగ్రహాన్ని భక్తిప్రపత్తులతో కొంటున్నారని చిరువ్యాపారులు అంటున్నారు. ప్రతి రోజూ లక్షలాది మంది భక్తులు అయోధ్యకు వస్తున్నారు. విగ్రహాలైతేనేమీ, బస ఐతేనేమీ, ఆహార విహారాలైతేనేమీ వారు చేస్తున్న ఖర్చులతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి జీఎస్టీ రూపేణా పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతున్నది. తాజా అంచనాల ప్రకారం ఆగ్రాలో తాజ్‌మహల్‌ను చూసేందుకు వచ్చే పర్యాటకుల కన్నా అనేక రెట్లు ఎక్కువమంది భక్తులు అయోధ్యలో రామమందిరాన్ని దర్శించుకోవడానికి వస్తున్నారు. కలిసి ఉండే కలదు సుఖం విడిపోతే పడిపోతాం అంటూ పెద్దలు చెప్పే మాటకు హిందువుల ఐక్యత నుంచి నిర్మితమైన రామమందిరమే నిజమైన నిదర్శనం. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని జనజాగరణ కార్యక్రమాల్లో పాల్గొని హిందుత్వను పరిరక్షించుకుంటూ ముందుకు సాగడం ప్రతి ఒక్క హిందువు కర్తవ్యం.

ఆధ్యాత్మికతకు సౌభాగ్య సిరులు

భవ్యమైన అయోధ్యలో బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట, రఘుకుల తిలకుడి నుదుటన సూర్య కిరణం తిలకమై విరాజిల్లిన ఘటనకు ఏడాది పూర్తయింది. ఆధ్యాత్మికతకు తోడుగా సౌభాగ్యం రామమందిరం కొలువైన అయోధ్య నగరం, చుట్టుపక్కల ప్రాంతాలను సుసంపన్నం చేస్తోంది. పర్యాటకం, ఆతిథ్య రంగాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఆధ్యాత్మిక పర్యాటకానికి ఆయువు పట్టుగా అయోధ్య నగరం నిలిచింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ వెలువరించిన ఓ నివేదిక

ప్రాణ ప్రతిష్ఠ ద్వాదశిగా పిలుచుకునే బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ తొలి వార్షికోత్సవం జనవరి 11న రామ మందిర ప్రాంగణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పెద్ద సంఖ్యలో భక్తుల సమక్షంలో వేడుకగా, నయనా నందకరంగా జరిగింది. ఉదయం 8 గంటలకు యజ్ఞ మండపంలో వేదపండితులు శుక్ల యజుర్వేదంలోని మంత్రోచ్చారణతో అగ్నిహోత్రంతో కార్యక్రమాలకు అంకురార్పణ జరిగింది. అదే చోట భక్తులు 6 లక్షల సార్లు శ్రీరామ మంత్ర పఠనంతో పాటుగా రామ రక్షా స్తోతం, హనుమాన్ చాలీసా పఠించారు.

ప్రకారం 2024 జనవరి, సెప్టెంబర్ మధ్య కాలంలో 13.55 కోట్ల మంది దేశీయ పర్యాటకులు, 3,153 మంది విదేశీ పర్యాటకులు విచ్చేశారు. ఇంతలా పర్యాటకులు వెల్లువెత్తడం వెనుక రామమందిరం ఉన్నదని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. నగరంలో హోటళ్లు, అతిథి గృహాలు, పేయింగ్ గెస్ట్ అకామడేషన్ బుకింగ్ విషయానికి వస్తే 2023తో పోలిస్తే 2024లో అది 70% వృద్ధిని నమోదు చేసుకుంది. భవన నిర్మాణం, రవాణా, సేవలు లాంటి రంగాల్లో ఉద్యోగావకాశాలు పెరిగాయి. స్థానిక కళాకారులకు, సంప్రదాయ వృత్తులు చేసుకుంటూ జీవనం సాగించేవారికి చేతినిండా పని దొరికింది. పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య పేరు ప్రతిష్ఠలు యావత్ ప్రపంచానికి తెలిసిపోవడంతో రియల్ ఎస్టేట్ రంగం కొత్త రెక్కలు తొడుక్కుంది. భూములు, ఇళ్ల స్థలాల విలువ అమాంతం పెరిగిపోయింది. నగరంలో, పరిసర ప్రాంతాల్లో హౌసింగ్ ప్రాజెక్టులు, రిటైల్ పరిశ్రమ, ఆతిథ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చిపడుతున్నాయి. ప్రతిపాదిత న్యూ అయోధ్య టవున్‌షిప్‌తో పాటుగా పట్టణీకరణ దిశగా చేపట్టిన అనేక ప్రణాళికలు ఇంతటి వృద్ధికి ఓ చోదక శక్తిగా నిలుస్తున్నాయి. అలాగే ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక జోనుకు తోడుగా దాదాపు 50 నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో సరికొత్త పారిశ్రామిక జోను రూపుదిద్దుకోనుంది. అయోధ్యకు సంబంధించి అత్యంత కీలకమైన ప్రాజెక్టుల్లో ఒకటిగా మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం నిలుస్తుంది. 2,250 మీటర్ల కాంక్రీటు రన్‌వేతో అతిపెద్ద విమానాల రాకపోకలకు ఊతమిస్తూ ప్రయాణికులకు అధునాతనమైన సౌకర్యాలను అందిస్తున్న ఈ విమానాశ్రయాన్ని 2023, డిసెంబర్ 30న ప్రధాని నరేంద్ర మోది ప్రారంభించారు. తక్కువ వ్యవధిలో భవ్యమైన రామమందిరాన్ని సందర్శించుకోవాలనుకునే భక్తులు, పర్యాటకుల ఆకాంక్షను నెరవేరుస్తున్నట్టుగా 2024, జనవరి 10న విమానాశ్రయం వాణిజ్య కార్యకలాపాలు మొదలయ్యాయి. అదే సమయంలో ఎస్కలేటర్లు, లిఫ్టులు, సౌకర్యవంతమైన వేచి ఉండే గదులు, అప్‌గ్రేడెడ్ ప్లాట్‌ఫారమ్‌లతో అయోధ్య రైల్వే జంక్షన్ తొలి దశ అధునీకరణకు అంకురార్పణ జరిగింది. బాలరాముడి విగ్రహం ప్రాణప్రతిష్ఠ తర్వాత తొలి దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని 25 లక్షల దీపాలతో వెలిగిపోయిన అయోధ్య నగరం ప్రపంచ రికార్డులకు పేరొందిన గిన్నిస్‌బుక్‌లో సరికొత్త రికార్డుతో చోటు దక్కించుకుంది. అంతేకాకుండా ప్రమిదలు, దీపపు వొత్తులు, నూనె, నెయ్యి, వ్యవసాయం, పెయింట్లు, తదితర రంగాలకు చెందిన చేతివృత్తులవారు, విక్రయదారులు లక్షలాది దీపాల పుణ్యమాని మంచి ఆదాయం కళ్లచూశారు. ముందుగా చెప్పుకున్నట్టుగా 2024, సెప్టెంబర్ నాటికి 3,153 మంది విదేశీ పర్యాటకులు రామమందిరాన్ని సందర్శించుకుంటే, సగటున ఒక విదేశీ భక్తుడు లేదా భక్తురాలు రూ.50,000 ఖర్చు చేసారని అనుకుంటే విదేశీ మారక ద్రవ్యం రూపేణా ఆర్జించిన మొత్తం దాదాపు రూ.150 కోట్లు ఉంటుంది.

వేడుకగా ప్రాణప్రతిష్ఠ ద్వాదశి

ప్రాణ ప్రతిష్ఠ ద్వాదశిగా పిలుచుకునే బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ తొలి వార్షికోత్సవం జనవరి 11న రామమందిర ప్రాంగణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పెద్ద సంఖ్యలో భక్తుల సమక్షంలో వేడుకగా, నయనానందకరంగా జరిగింది. ఉదయం 8 గంటలకు యజ్ఞ మండపంలో వేదపండితులు శుక్ల యజుర్వేదంలోని మంత్రోచ్చారణతో అగ్నిహోత్రంతో కార్యక్రమాలకు అంకురార్పణ జరిగింది. అదే చోట భక్తులు 6 లక్షల సార్లు శ్రీరామ మంత్ర పఠనంతో పాటుగా రామ రక్షాస్తోతం, హనుమాన్‌చాలీసా పఠించారు. మందిరం కింది అంతస్తులో రాగసేవ, బధాయి గాన్, యాత్రికుల సేవా కేంద్రం మొదటి అంతస్తులో రామచరితమానస్ సంగీత పఠనం, అంగద్ తీలాలో రామకథా శ్రవణం, రామచరితమానస్ ప్రవచనం, సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీరామ ప్రసాద వితరణ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

– 'ఆర్గనైజర్' నుంచి

సేద్యంలో డ్రోన్‌ల రాజ్యం

అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందడానికి శాస్త్ర సాంకేతికత ప్రధాన పాత్ర పోషిస్తోంది. వాహనాలు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు మొదలుకొని గృహోపకరణాల వరకు శాస్త్ర సాంకేతికతను జోడించడం మన జీవితాలలో ఎంతో మార్పు తీసుకువచ్చింది. ఈ మార్పులు శారీరక శ్రమను తగ్గించడం, సమయాన్ని పరిమితం చేయడం, ఖర్చులను తగ్గించడం వంటి ప్రయోజనాలను కూడా అందించాయి. వ్యవసాయం వంటి రంగాలలో కూడా శాస్త్ర సాంకేతికతను జోడించడం ద్వారా సమర్థవంతమైన మార్పులు తీసుకురావడం సాధ్యమవుతోంది. ప్రస్తుతం డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు సేద్యంలో డ్రోన్లు పంట, ఆరోగ్యం గురించి, స్థితిగతులను తెలియచేస్తున్నాయి. డ్రోన్లు పారిశ్రామిక రంగాన్ని విప్లవాత్మకం చేసిందన్న ప్రశంసను సాధించింది. అక్కడి పని సంస్కృతిలో గణనీయమైన మార్పు తెచ్చింది. అసాధ్యాలను కూడా సుసాధ్యాలను చేసింది. అయితే వీటి మీద వివాదాలు కూడా లేకపోలేదు. ముఖ్యంగా వ్యక్తుల ఏకాంతాన్ని భగ్నం చేస్తున్నాయన్న విమర్శ తీవ్రమైనదే. 2021లోనే వీటి వినియోగం మీద చట్టాలు చేశారు.

డ్రోన్‌లను ఫిక్స్‌డ్ వింగ్ డ్రోన్లు, సింగిల్ రోటర్ డ్రోన్లు, మల్టీ రోటర్ డ్రోన్లు, హైబ్రిడ్ వీటీఓఎల్ డ్రోన్లు అని విభజిస్తారు. ఇంకా ఫోటోగ్రఫీ డ్రోన్లు, బ్రష్‌లెస్ గింబల్ డ్రోన్లు, మిలటరీ డ్రోన్లు, వ్యవసాయ రంగ డ్రోన్లు, బ్రష్‌లెస్ గింబర్ మోటార్లు, బ్రష్‌లెస్ డీసీ మోటార్లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ డ్రోన్లు, హై టర్క్ గింబల్ మోటార్స్ కూడా ఉన్నాయి.

వ్యవసాయ రంగంలో డ్రోన్ సాంకేతికతను ప్రవేశపెట్టడం ఉపాధి, ఆదాయ మార్గాలను విస్తృతంగా పెంచింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో. ఇది గ్రామీణ యువతకు నైపుణ్యం పొందే అవకాశాలను అందిస్తుంది. వ్యవసాయ రంగంలో చక్కటి మార్పు తీసుకువస్తోంది. మానవ రహితంగా నడిచే ఈ చిన్నిచిన్న పరికరాలు సెన్సార్ల ద్వారా పనిచేస్తాయి. అంటే నేల మీద నుంచి వీటిని గాలిలో నడిపించవచ్చు. వీటికే కెమేరాలు అమర్చి ఉంటాయి. మనుషులు ప్రవేశించలేని, అధిరోహించ లేని ప్రదేశాలలోకి కూడా వీటిని పంపి అక్కడి పరిస్థితులను, రూపు రేఖలను శాస్త్రవేత్తలు తెలుసుకోగలుగుతున్నారు.

శాస్త్ర సాంకేతిక పురోగతి అభివృద్ధి రేఖ స్వరూపాన్ని అద్భుత రీతిలో మార్చివేసింది. సాంకేతిక పరిజ్ఞానం పురోగతిలో ఎన్నో విశేషమైన మలుపులు ఉన్నాయి. ఇంటర్నెట్ నుంచి ఎలక్ట్రికల్ వాహనాల వరకు ఈ మలుపులు కనిపిస్తాయి. మానవ రహిత గగన వాహనాలు (యూఏవీ అన్‌మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్ లేదా డ్రోన్‌లు) అందులో భాగమే. మన దేశానికి ఇటీవలి కాలంలోనే డ్రోన్లు ప్రవేశించినప్పటికీ మానవ ప్రమేయం లేకుండా, నిజానికి అవసరం లేకుండా ఒక వాహనం గాలిలో సంచరించడం 1849 నాటి ఒక ప్రయోగం ద్వారా జరిగింది. ఆ పని ఆస్ట్రియా చేసింది. అది కూడా వెనీస్ మీద గాలి గుమ్మటాల ద్వారా బాంబులు వేసింది.

సమీప గతంలో చూస్తే మొదటి ప్రపంచ యుద్ధంలో అమెరికా పైలట్ రహిత విమానాలను రూపొందించింది. వాటినే కెటరింగ్ బగ్స్ అనేవారు. శత్రుదేశాల సరిహద్దుల మీద బాంబులు వేసేందుకు తయారైన టార్పెడోలు ఇవే. గైరోస్కోప్ ద్వారా వీటిని క్రమబద్ధం చేసేవారు. అమెరికా, బ్రిటన్ సైన్యాలు 1930లో రేడియో కంట్రోల్డ్ విమానాలు తయారు చేశారు. ఇవి ఇప్పటి బోయింగ్ అంత ఉండవు. ఇలాంటి డ్రోన్‌లను యుద్ధాలలో సైన్యమే వినియోగించేది. 20వ శతాబ్దంలో రేడియో కంట్రోల్డ్ విమానాల ఉపయోగం ఒక హాబీగా మారింది. తరువాత ఇవి విస్తృతంగా ప్రాచర్యం పొందాయి. కానీ 2013లో అమెజాన్ డెలివరీ సంస్థ కారణంగా దీని విస్తృతి, అర్థం, పరమార్థం కొత్త రూపును సంతరించుకున్నాయి. తాము బట్వాడా చేయవలసిన వస్తువులను డ్రోన్‌ల ద్వారా అందించే ఉద్దేశంతో ఉన్నట్టు ప్రకటించి సంచలనం సృష్టించింది. అప్పటి నుంచి డ్రోన్‌ల వాడకం, ప్రయోజనాల పరిధి ఎంతో విస్తరించింది. ఇప్పుడు ఒక్క పరిశ్రమలు మాత్రమే కాదు, నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్, ఈ కామర్స్, వ్యవసాయం, ఇంధనరంగం, ఆర్థిక సేవలు, మీడియా, వినోద రంగాలలో వీటి వాడకం ఇతోధికంగా పెరిగింది. పట్టణీకరణ ప్లానింగ్‌లో, నిర్మాణరంగంలో ఇప్పుడు డ్రోన్లు ఎంతో విలువైన పరికరాలుగా అవతరించాయి. క్రాప్ మానిటోరింగ్, భూముల గుర్తింపు, చీడపీడల గుర్తింపు, మందు చల్లడం, సాగు నీటి వాడకం, చలనచిత్ర నిర్మాణం వంటి అంశాలలో డ్రోన్‌ల సేవ కీలకంగా మారింది. మరీ ముఖ్యంగా వ్యవసాయంలో వీటి వినియోగం అనూహ్యంగా విస్తరించింది. కాబట్టి దేశ భద్రతలో ఎంతో కీలకమైన రక్షణ వ్యవస్థ మొదలు సేద్యం వరకు డ్రోన్‌ల వినియోగం నేడు అంచనాకు అందనిదంటే అతిశయోక్తి కాదు. ఇటీవలి సంవత్సరాలలో డ్రోన్‌ల వాడకం బాగా పెరిగింది. బహు ముఖంగా విస్తరించింది.

భారతదేశం అంటే చాలావరకు నాగలితో చేసే సేద్యం కనిపిస్తుంది. అలాంటి రంగంలో డ్రోన్లు ప్రవేశించాయి. భారత్ ప్రపంచంలోనే బలమైన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ. కానీ దేశంలో దిగుబడి మిగిలిన వ్యావసాయక దేశాల స్థాయిలో లేదు. వ్యవసాయోత్పత్తులలో ఇంత పెద్ద వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ బ్రెజిల్, చైనా, అమెరికా వంటి దేశాలతో పోటీ పడలేకపోతున్నది. ఈ నేపథ్యంలో జరిగిన గొప్ప పరిణామం డ్రోన్ల ప్రవేశం. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ఉపయోగించే 100 డ్రోన్లను ప్రయోగించింది. ఇవన్నీ దేశీయ పరిజ్ఞానంతో చేసినవే. డ్రోన్‌శక్తి పేరుతో 2002లో ఈ పథకం ప్రవేశపెట్టినప్పటికీ ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలోనే ఇది కార్యరూపం దాల్చింది. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించడానికి నిరంతరం ప్రయత్నం జరుగుతూనే ఉంది. సర్టిఫికేషన్ ప్రోగ్రాం, డ్రోన్లతో సాగే సేద్యానికి సబ్సిడీలు ఇందులో భాగమే. ఆరు లక్షల గ్రామాల మేపింగ్‌లోను భారత ప్రభుత్వం డ్రోన్ల సాయం తీసుకుంది. కిసాన్ డ్రోన్ల ప్రయోజనం చాలా విశాలమైనది. 5–19 కిలోల సామర్థ్యం ఉన్న డ్రోన్ ఎకరం భూమిలో కేవలం పావుగంటలో పురుగు మందు చల్లి వస్తుంది. పంటల పాడు కావడం, అసమర్థ నీటి పారుదల వ్యవస్థ, నేల పటిష్టతకు అవసరమైన చర్యలు లేకపోవడం, విపరీతి నీటి వినియోగం వల్ల చోటు చేసుకుంటున్న జలవనరుల కొరత, పర్యావరణ సమస్యలు దేశంలో రైతులు ఎదుర్కొంటున్నారు. వీటన్నిటికి సమాధానం చెప్పగల సామర్థ్యం డ్రోన్‌లకు ఉంది. అందుకే వ్యవసాయరంగంలో డ్రోన్‌ల వినియోగం గురించి పరిశీలించాలి.

1. వ్యవసాయ డ్రోన్ల ద్వారా ఉపాధి అవకాశాలు

డ్రోన్ పైలట్ అర్హతలు, ఉద్యోగ అవకాశాలు :

డ్రోన్ నిర్వహణకు కనీసం పదవ తరగతి విద్య, 18 సంవత్సరాలు పూర్తయిన వారు అర్హులు. ఈ రంగంలో మహిళలు, పురుషులు ఇద్దరూ ఉపాధి అవకాశాలు పొందవచ్చు. నివేదికలు తెలిపిన ప్రకారం, భారతదేశంలో సుమారు 24,000 రిజిస్టర్డ్ డ్రోన్ పైలట్లు ఉన్నా, అసలు అవసరం చాలా ఎక్కువగా, లక్షలలో ఉందని వెల్లడైంది. ప్రస్తుతం దేశం మొత్తంలో అన్ని రంగాలలో కలిపి సుమారు 1 లక్ష డ్రోన్‌లు వినియోగంలో ఉన్నాయి, కానీ రాబోయే 2 సంవత్సరాలలో ఈ సంఖ్య 10 లక్షలకు చేరుతుంది.

సర్టిఫైడ్ డ్రోన్ పైలట్లు

డిమాండ్: డ్రోన్ల వినియోగం పెరగడంతో, వాటిని నైపుణ్యంతో నిర్వహించగల సర్టిఫైడ్ పైలట్లకు డిమాండ్ పెరుగుతోంది. అనేక సంస్థలు డ్రోన్ పైలట్ శిక్షణ కోర్సులను అందిస్తున్నాయి. ఆదాయం: సర్టిఫైడ్ డ్రోన్ పైలట్లు నెలకు రూ. 20,000 నుండి రూ. 50,000 వరకు సంపాదించవచ్చు.

డ్రోన్ టెక్నీషియన్లు

జాబ్: డ్రోన్ల నిర్వహణ, మరమ్మత్తుల బాధ్యత టెక్నీషియన్లది. ప్రాథమిక సాంకేతిక శిక్షణతో ఈ రంగంలో ప్రవేశం సాధ్యం. టెక్నీషియన్లు నెలకు రూ. 25,000 నుండి రూ. 80,000 వరకు సంపాదించవచ్చు.

స్వయం ఉపాధి (Entrepreneurs)

గ్రామీణ ప్రాంతాల యువత డ్రోన్లలో పెట్టుబడి పెట్టి, వాటిని అద్దెకు ఇచ్చే ద్వారా తమ స్వంత వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నారు.

ఒక డ్రోన్ కొనడానికి రూ. 6 లక్షలు పెట్టుబడి అవుతుంది. రైతు ట్రాక్టరు అద్దెకు నడిపినట్లుగా తన పొలంలో పిచికారి చేసుకొని ఇతరులకు డ్రోన్‌ను అద్దెకు పిచికారి చేయటం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందగలుగుతున్నారు. ఎకరా స్ప్రే చేస్తే రూ. 500 చార్జ్ చేస్తున్నారు. ఉదాహరణకు, 20 ఎకరాలు పిచికారి చేసినట్లయితే, ఒక రోజు రూ. 10,000 ఆదాయం వస్తుంది. నెలకు రూ. 3 లక్షలు ఆదాయం వస్తుంది.

నిర్వహణ ఖర్చులు

పైలట్ జీతం : రూ. 25,000.
కో–పైలట్ జీతం : రూ. 15,000.
వాహనానికి ఇంధన ఖర్చు నెలకు రూ. 3,000.
ఇతర ఖర్చులు : రూ. 2,000
మొత్తం ఖర్చు : రూ. 45,000.

నికర లాభం: పీక్ సీజన్‌లో నెలకు 2.5 లక్షల వరకు లాభం పొందవచ్చు.

సహాయక ఉద్యోగాలు

డ్రోన్ సేవల వ్యాపారానికి లాజిస్టిక్ కోఆర్డినేటర్లు, డేటా అనలిస్టులు, కస్టమర్ సర్వీస్ రిప్రజెంటేటివ్లకు

ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి.

రైతులకు ఖర్చు తగ్గింపు

సంప్రదాయ పద్ధతుల్లో ఒక ఎకరాకు రూ.700–రూ.900 ఖర్చు అవుతుండగా, డ్రోన్ల వినియోగం ద్వారా ఇది రూ.500కి తగ్గుతుంది.

వ్యవసాయం: సమస్యలు, అవసరాలు

భారతదేశం మొత్తం 70% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయితే, వ్యవసాయం కూడా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా, కూలీల కొరత, విత్తనాలు, ఎరువుల ధరల పెరుగుదల, మిగతా సౌకర్యాల కొరత వంటి సమస్యలు రైతుల ముందు ఉన్నాయి. ఈ విద్యమైన సమస్యల వల్ల గ్రామాలలోని విద్యావంతులైన యువత వ్యవసాయం చేయలేక ఉపాధి కోసం నగరాలకు పట్టణాలకు వలస వెళుతున్నారు.

మహిళలకు అవకాశాలు

గతంలో, వ్యవసాయంలో పురుషులు, మహిళలు కలిసి పనిచేసేవారు. ఈ సమానమైన భాగస్వామ్యం వ్యవసాయ కార్యకలాపాల ఆర్థిక క్రమశిక్షణను ప్రేరేపించేది. కానీ, ప్రస్తుతం సాంకేతికత పెరిగిన నేపథ్యంలో, మిషన్ల సహాయంతో పంట వేయడం నుండి కోసే వరకు అనేక కార్యకలాపాలు పురుషుల చేతుల్లోనే ఉన్నాయి. ఈ పరిస్థితి కుటుంబ ఆర్థిక పరిస్థితులను నష్టపోవడం, కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు సృష్టించడం అనేదానిని కారణంగా మారుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ మహిళలను వ్యవసాయరంగంలో భాగస్వామిగా తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ దిశగా, "నమో డ్రోన్‌దీదీ" పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా, 15,000 స్వయం సహాయ బృందాలకు రూ.8 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతోంది. ఈ విధంగా, మహిళలు కూడా డ్రోన్ టెక్నాలజీ వాడి వ్యవసాయ రంగంలో సమానంగా భాగస్వామ్యంగా వ్యవహరించవచ్చు.

డ్రోన్ టెక్నాలజీ ప్రాముఖ్యం

ప్రస్తుతం, డ్రోన్లు వివిధ రంగాలలో ఉపయోగడుతున్నాయి. వాటి ప్రయోగాలు పర్యవేక్షణ, ఫోటోగ్రఫీ, సర్వే, రక్షణ రంగం, సూర్య ప్యానెల్ క్లీనింగ్, విపత్తుల సమయంలో ఆహారం సరఫరా వంటి అనేక రంగాల్లో విస్తృతంగా పెరిగాయి. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ద్వారా సమయానికి ఎరువుల పిచికారి, విత్తనాలు చల్లడం, నేల పరిస్థితులను పరిశీలించడం వంటి ముఖ్యమైన పనులు చేపడతారు. ఇది కూలీల కొరతను అధిగమించడమే కాకుండా, ఖర్చులను కూడా తగ్గిస్తుంది.

వ్యవసాయంలో డ్రోన్ వాడటం వల్ల ఇతర ప్రయోజనాలు

1. పర్యావరణ పరిరక్షణ: డ్రోన్ పిచికారి ద్వారా ఎరువులు, రసాయనాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చు. దీనితో, పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది.

ఒక రోజు స్ప్రే చేస్తే ఎకరాలు	ఒక రోజు ఆదాయం	ఒక నెల ఆదాయం	సంవత్సర ఆదాయం 4 నెలలు
20	10,000	3,00,000	12,00,000
30	15,000	4,50,000	18,00,000
40	20,000	6,00,000	24,00,000
50	25,000	7,50,000	30,00,000
60	30,000	9,00,000	32,00,000

2. ఉపాధి అవకాశాలు: డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయంలో ఉపయోగించే క్రమం, గ్రామీణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టిస్తుంది. మహిళలు కూడా ఈ రంగంలో తమ సామర్థ్యాన్ని చూపించడానికి వీలు పొందవచ్చు.

3. ఖర్చు తగ్గింపు: డ్రోన్ వాడకం ద్వారా వ్యవసాయం ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. సాంప్రదాయ పద్ధతుల్లో కూలీలకు ఇచ్చే జీతాలపై రైతులకు భారీ ఖర్చులు వస్తుంటాయి, కానీ డ్రోన్ వాడకం ఈ ఖర్చులను తగ్గిస్తుంది.

ప్రభుత్వ సహాయం, పథకాలు

రుణ సౌకర్యం : రైతులు మరియు వ్యవసాయ వ్యాపారాలకు డ్రోన్ల కొనుగోలుకు 6% వడ్డీ రేటుతో ఒక యూనిట్‌కి 10 లక్షల రూపాయల వరకు కేంద్ర ప్రభుత్వం AIF

(Agriculture Infrastructure Fund) కింద అన్నీ బ్యాంకులు లోన్ అందిస్తున్నారు.

కస్టమ్ హైరింగ్ సెంటర్స్ (CHCs):

డ్రోన్లను అద్దెకు ఇచ్చే విధానం ద్వారా అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడుతున్నాయి.

దీర్ఘకాల ప్రయోజనాలు

యువత ఉపాధి: గ్రామీణ యువత సాంకేతిక నైపుణ్యాలు పొందడమే కాకుండా పట్టణాలకు వలస పోకుండా ఉపాధి పొందుతోంది.

వ్యాపార విస్తరణ: డ్రోన్ల ప్రయోజనాలపై అవగాహన పెరిగే కొద్దీ డిమాండ్ పెరుగుతోంది.

పర్యావరణ ప్రయోజనం: సరైన మోతాదులో మందులు వినియోగించడం వల్ల కాలుష్యాన్ని తగ్గించవచ్చు.

ముగింపు

డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో ఉపయోగించగలిగితే, ఇది రైతులకు ఖర్చులు తగ్గించి, సమయం తగ్గించి, లాభాలు పెంచేలా సహాయపడుతుంది. అలాగే, ఇది గ్రామీణ క్షేత్రంలో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించడం ద్వారా గ్రామీణ యువత మరియు మహిళలకు కొత్త మార్గాలు వేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. డ్రోన్ టెక్నాలజీని వ్యాప్తి చేసి, వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించడం ద్వారా భారతదేశంలో వ్యవసాయం మరింత సమర్థవంతమైన, లాభదాయకమైన రంగంగా మారవచ్చు.

గ్రామీణ యువతలో స్వయం ఉపాధి, స్వావలంబన ఏర్పడుతుంది. చాలా పరిశ్రమలు డ్రోన్ల ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నాలు ఆరంభించాయి. ప్రస్తుతం 150 డ్రోన్ స్టార్టప్‌లు ఉన్నాయి. ఈ స్టార్టప్‌లు సేద్యం కోసం డ్రోన్లు తయారు చేసే పనిలో ఉన్నాయి. చెన్నై కేంద్రంగా ఉత్పత్తులు చేసే ఒక స్టార్టప్ 2025 చివరికి సేద్యరంగానికి అనువైన ఆరు లక్షల కిసాన్ డ్రోన్లు తయారు చేయాలన్న సంకల్పంతో సాగుతున్నది. 2030 నాటికి భారత డ్రోన్‌ల మార్కెట్ 2.5 ట్రిలియన్ రూపాయలకు చేరుతుందని అంచనా వేస్తున్నారంటేనే, దీని భవిష్యత్ చిత్రపటాన్ని ఊహించవచ్చు. అదే సంవత్సరం భారత్‌ను ప్రపంచ డ్రోన్ తయారీ కేంద్రంగా చూడవచ్చునని అంటున్నారు. దానికి ఆకాశమే హద్దు.

రమేష్ ఇంధూరి
సిఈఓ ఏరియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
అగ్రికల్చర్ డ్రోన్ డిస్ట్రిబ్యూటర్, తెలంగాణ
9490548204

SURYA

A journey of brilliance completes

SINCE 1973

Surya Roshni has been a beacon of excellence,
illuminating lives with innovation and quality.

Here's to 50+ years of brilliance, and to many more years of lighting up the future together!

LIGHTING | FANS | APPLIANCES | WATER PUMPS | STEEL PIPES | PVC PIPES

I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY

SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya surya_roshni surya.roshni surya-roshni

Email: info@surya.in Tel.: +91-11-47108000

ముగిసిన హిండె

అమెరికా నూతన అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించడానికి కాస్త ముందే చాలా పరిణామాలు జరిగిపోయాయి. మాజీ అధ్యక్షుడు జోబైడెన్ నావలో ప్రయాణించిన వారంతా తప్పుకున్నారు! చివరిగా హిండర్‌బర్గ్ వ్యవస్థాపకుడు, నాథన్ లేదా నాటె ఆండర్సన్ కూడా తన దుకాణం మూసుకుంటున్నట్టు జనవరి 15న ప్రకటించాడు. ఇది సంచలనమే. ఎందుకంటే ఇప్పటికిప్పుడు సంస్థను మూసివేయడానికి దారితీసే బలమైన కారణాలేమీ లేవు. డీప్‌స్టేట్‌పై యుద్ధం ప్రకటించిన ట్రంప్ అధికారంలోకి వస్తే తనకు ఇబ్బందులు తప్పవని భావించాడో ఏమో!

'హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఎల్ఎల్‌బి' డెలావర్‌లో రిజిస్టరైంది. దీని వెనకాల ఎవరున్నదీ, వాళ్లు చేసే వ్యాపారాలేంటనేది ఎవ్వరికీ తెలియదు. అయినప్పటికీ తమను తాము "యాక్టివిస్ట్ షార్ట్ సెల్లర్స్" అని చెప్పుకుంటారు. షార్ట్ సెల్లింగ్ వ్యూహాల ద్వారా దూకుడుగా వ్యవహరించడం ఈ సంస్థ ప్రత్యేకత. దీనికి హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అని పేరుపెట్టడం వెనుక ఒక నేపథ్యం ఉంది. 1937లో జర్మనీకి చెందిన హిండెన్‌బర్గ్ ఎయిర్‌షిప్ న్యూజెర్సీకి వస్తున్న సమయంలో అగ్నిప్రమాదానికి గురైంది. అది దృష్టిలో ఉంచుకొని ఆండర్సన్ తన సంస్థకు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అని పేరు పెట్టాడు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ వెలువరించిన నివేదికల్లో ఏడు ప్రధాన కేసులు ప్రపంచ వ్యాప్తంగా సంచనాలు సృష్టించాయి. వీటిల్లో ఆదానీ సంస్థ కూడా ఉండటం గమనార్హం. ఆదానీ గ్రూపుపై తప్పుడు ప్రచారం చేయడం ద్వారా అతనికి విపరీతమైన ప్రాచుర్యం లభించడంతో పాటు, నాలుగు మిలియన్ డాలర్లు ఆర్థిక ప్రయోజనం పొందాడన్న ఆరోపణలున్నాయి.

ఆదానీ గ్రూపు

ఆదాని గ్రూపు ఆర్థిక అవతవకలకు పాల్పడిందని ఆరోపిస్తూ 2023 జనవరిలో హిండన్‌బర్గ్ ఒక నివేదికను విడుదల చేసింది. ఇది విడుదల చేసే ముందు మార్క్ కింగ్‌డన్ అనే మరో అమెరికా సంస్థకు ఈ వివరాలు పంపింది. ఈ రెండు సంస్థలకు మధ్య లాభాల పంపకం ఒప్పందమే ఇందుకు కారణం. కింగ్‌డన్స్ భార్య అన్‌లా చంగ్. ఈమె చైనా–అమెరికన్ పౌరురాలు. అన్‌లా చంగ్‌కు చైనా కమ్యూనిస్ట్ పార్టీతో సన్నిహిత సంబంధాలున్నాయి. కింగ్‌డన్ క్యాపిటల్ సంస్థ ఆదానీ షార్ట్‌లో 40 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టి, తర్వాత గొడవలకు దిగి 9.2 మిలియన్ డాలర్లు లాభం పొందింది. ఇందులో సింహభాగం కింగ్‌డన్ క్యాపిటల్‌కే వెళ్లింది. కోటక్‌తో సంబంధమున్న ఇండియా ఫండ్ కూడా ఈ వాణిజ్యంలో సహాయపడినందువల్ల దానికి కూడా కొంత లాభం వెళ్లింది. ఆదానీ గ్రూపు మీద తప్పుడు నివేదికలు తయారుచేసినందుకు అండర్సన్‌కు ముట్టింది 4 మిలియన్ డాలర్లు!

హిండెన్‌బర్గ్ సంస్థ ఆదానీ గ్రూపుపై నివేదికను విడుదల చేయగానే, తనకు తానే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ సంస్థగా చెప్పుకునే ఓసీసీఆర్‌పీ రంగంలోకి దిగి ఈ నివేదికను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారంలోకి తెచ్చింది. ఈ ప్రచారం వల్ల ఆదానీ గ్రూపు సంస్థల్లో రూ. 8.13లక్షల కోట్ల మదుపర్ల పెట్టుబడులు ఆవిరైపోయాయి. ఈ నష్టాన్ని తిరిగి పూడ్చుకోవడానికి ఏడాది కాలం పట్టింది. హిండెన్‌బర్గ్ 2023 సంవత్సరమంతా అదానీ గ్రూపు లక్ష్యంగా విడుదల చేసిన నివేదికలు సంస్థ ఆర్థికంగా కుదుపులకు లోనవడానికి కారణమయ్యాయి. ఆదానీ గ్రూపు జరిపి వారు చేసిన ఆరోపణలు బూటకమని తేల్చాయి. ఆదానీ గ్రూపు ప్రతిష్టను దెబ్బతీసే రీతిలో నివేదికలను విడుదల చేయడం ద్వారా హిండెన్‌బర్గ్‌కు వచ్చిన తక్షణ లాభాలు ఒకటి అంతర్జాతీయంగా ప్రాచుర్యంలోకి రావడం, రెండోది రూ. 4మిలియన్ డాలర్లు ఆర్థిక లాభం చేకూరడం.

సెబీ చీఫ్ మాధవీ పూరీ బుచ్

2024లో హిండెన్‌బర్గ్ సెబీ చైర్‌పర్సన్ మాధవి పూరీ బుచ్ ఆమె భర్త ధావల్ బుచ్‌పై ఆరోపణలు చేసింది. ప్రధానంగా ఆదానీ గ్రూపు పెద్దఎత్తున విదేశాల్లో పెట్టుబడులు పెట్టడం వెనుక వీరిద్దరూ ప్రయోజనం పొందారని ఆరోపించింది.

నికోల కార్పొరేషన్ (2020)

నికోల కార్పొరేషన్ తన సాంకేతికపరమైన క్లెమ్‌లకు సంబంధించి 2020 లో తప్పుడు విధానాలను అనుసరించిందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపించింది. నికోల కార్పొరేషన్ తాను తయారుచేసిన ఒక ఎలక్ట్రిక్ ట్రక్‌కు సంబంధించి మార్కెట్ ప్రొమోషన్‌లో భాగంగా ఒక వీడియో విడుదల చేసింది. సంస్థ చెబుతున్నట్టుగా ఈ ఎలక్ట్రిక్ ట్రక్‌కు అంతటి సామర్థ్యం లేదని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపించడంతో, సంస్థ కోర్టుకెక్కింది. చివరకు నికోల కార్పొరేషన్ వ్యవస్థాపకుడు ట్రివర్ మిల్టన్ అబద్ధాలతో కస్టమర్లను మోసం చేసాడని 2022లో యు.ఎస్. కోర్టు తీర్పు చెప్పింది.

ఐకహాన్ ఎంటర్‌ప్రైజెస్ ఎల్.పి. (2023-24)

2023లో ఐకహాన్ ఎంటర్‌ప్రైజెస్ ఎల్.పి. (ఐఈపీ) విడుదల చేసిన తన ఆర్థిక నివేదికపై హిండెన్‌బర్గ్ సంస్థ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ఐఈపీ తన ఆస్తుల విలువను పెంచేసి చూపుతూ, డివిడెండ్ల చెల్లింపులో 'పోంజీ మాదిరి' విధానాలకు పాల్పడిందని ఆరోపించింది. ఈ నివేదిక పుణ్యమాని ఐఈపీ షేర్ల ధరలు కుప్పకూలిపోయాయి. దీంతో కార్ల్ ఐకహాన్ వ్యక్తిగత ఆస్తుల విలువ 14.7బిలియన్ డాలర్లనుంచి 2.9 బిలియన్ డాలర్లకు పడిపోయిందని ఫోర్బ్స్ వెల్లడించింది. హిండెన్‌బర్గ్ సంస్థ కేవలం స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నదని, దీర్ఘకాలిక షేర్‌హోల్డర్లను దెబ్బతీయడం ద్వారా తాను ప్రయోజనం పొందాలనుకుంటు న్నదంటూ ఐఈపీ ఆరోపించింది.

బ్లాక్ ఇన్‌కార్పొరేషన్ వివాదం (2023)

శాన్‌ఫ్రాన్సిస్‌కోకు చెందిన జాక్ డార్సే 2009లో బ్లాక్ ఇన్‌కార్పొరేషన్ పేరుతో క్రెడిట్ కార్డు సర్వీసులను ప్రారంభించాడు. క్రెడిట్‌కార్డు సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్నది ఆయన ఉద్దేశం. అయితే



హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలను కొట్టిపారేసినప్పటికీ మార్కెట్ విలువ వరంగా కొంతమేర దెబ్బతిన్నది. అయితే త్వరలోనే బయటపడి మామూలు స్థితికి చేరుకుంది. హిండెన్‌బర్గ్, దాని సహచర ఓసీసీఆర్‌పీ నంస్థల ఆరోపణల నేపథ్యంలో సుప్రీంకోర్టు, సెబీ, ముగ్గురు సభ్యుల స్వతంత్ర కమిటీ విచారణ

...న్‌బర్గ్ కథ!

హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ తన నివేదికలో బ్లాక్ క్రెడిట్ కార్డులు వినియోగించే వారి సంఖ్యను విపరీతంగా పెంచి చూపించిందని, ఇదే సమయంలో కస్టమర్లకు విధించే చార్జ్‌లను తక్కువ చేసి చూపిందని ఆరోపించింది. దీంతో, హిండెన్‌బర్గ్ సంస్థకు వ్యతిరేకంగా జాక్ డార్సే కోర్టును ఆశ్రయించాడు.

ట్విట్టర్ పెట్టుబడి బదిలీ (2022)

ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అయితే 2022లో ట్విట్టర్ సంస్థ తన షార్ట్ పొజిషన్‌ను (త్వరలోనే షేర్ల ధరలు తగ్గుతాయని అంచనా. ఇందులో మదుపర్లకు సొంత షేర్లుండవు. సంస్థ నుంచి షేర్లను అప్పు తీసుకొని మరొక మదుపరికి విక్రయిస్తారు) ప్రకటించింది. ఒకవేళ ఎలాన్ మస్క్ 44 బిలియన్ డాలర్లకు సంస్థను కొనుగోలు చేయకుండా తప్పుకుంటే, షేర్ల ధరలు తగ్గుతాయని ట్విట్టర్ అంచనా వేసింది. అదే ఏడాది అక్టోబర్ నాటికి ఎలన్ మస్క్ సంస్థను కొనుగోలు చేయడంతో కథ సుఖాంతమైంది. ఇక్కడ హిండెన్‌బర్గ్ సంస్థ ట్విట్టర్ షేర్ల విషయంలో మొదట "షార్ట్ పొజిషన్"ను అంచనావేసి, తర్వాత 'లాంగ్ పొజిషన్' (మదుపర్లు సొంత షేర్లను కలిగివుండటం)కు మళ్లడంతో ఎలాన్ మస్క్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లయింది. అయితే మొదట అనుకున్న ధరకే ఎలాన్‌మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేయడంతో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడలేదు.

జె&జె సంస్థ కొనుగోళ్లలో అవినీతి (2022)

జె&జె సంస్థ జరిపిన 400మిలియన్ డాలర్ల విలువైన కొనుగోళ్లలో ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని హిండెన్‌బర్గ్ సంస్థ ఆరోపించింది. దీంతో ఎఫ్.బి.ఐ. రంగంలోకి దిగింది. మీడియాలో కూడా ఇది విపరీతంగా ప్రచారం కావడంతో ఈ అవినీతిలో భాగస్వాములుగా ఉన్నవారిపై క్రిమినల్ విచారణకు దారితీసింది. చివరకు జె&జె సంస్థపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ విచారణ జరిపడంతో చివరకు ఈ అక్రమ లావా దేవీని పూర్తిగా రద్దు చేశారు.

మూసివేతకు కారణాలు

సిట్రన్ రీసెర్చ్ పేరుతో ఆంధ్రా లెఫ్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న "సింట్రన్ రీసెర్చ్" పేరుతో నడిచే స్వయం ప్రకటిత "యాక్టివిట్ షార్ట్ సెల్లర్" సంస్థపై అమెరికాలో ఎస్ఈసీ క్రిమినల్ కేసులను నమోదు చేసి విచారణ జరుపుతోంది. ఇదే పరిస్థితి తనకు కూడా తలెత్తే అవకాశం వున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా హిండెన్‌బర్గ్‌ను మూసేసి ఉండవచ్చునన్న అనుమానాలున్నాయి. హిండెన్‌బర్గ్ వివిధ కంపెనీల ప్రతిష్ట తెబ్బతీసే రీతిలో ఒకపక్క నివేదికలు తయారుచేస్తూ మరోవక్క వాటికి వ్యతిరేకంగా 'షార్ట్ పొజిషన్స్' తీసుకోవడం కూడా ఒక కారణం కావచ్చునని కొందరు నిపుణుల అభిప్రాయం. ఈ విధంగా 'షార్ట్ పొజిషన్స్' తీసుకోవ డానికి అవసరమైన నిధులను తప్పుడు పద్ధతుల్లో, పార దర్శకత లేకుండా సేకరించడం, ఇటువంటి నిధులతో మార్కెట్‌ను మోసగించడం వంటి చర్యలకు ఈ సంస్థ పాల్పడింది. నిజం చెప్పాలంటే షార్ట్ సెల్లర్స్‌లో సుస్థిర లాభాలను ఆర్జించేవారు చాలా అరుదు. బహుశా హిండెన్‌బర్గ్ సంస్థకు "షార్ట్ పొజిషన్స్"కు అవసరమైన నిధుల కొరత ఏర్పడి ఉండవచ్చు. వీటితో పాటు నియంత్రణా సంస్థల నుంచి నిరంతర ఒత్తిడి, చట్టపరమైన స్క్రూటినీ, పెనాల్టీల భయం కూడా ఒక కారణం కావచ్చు. సాధారణంగా షార్ట్ సెల్లర్స్ ప్రాథమిక విశ్లేషణ లేదా కార్పొరేట్ సంస్థలో సంస్కరణలకోసం పట్టుబడుతున్న క్రియాశీలక మదుపర్లపై ఆధారపడి తమ వ్యాపారాన్ని కొనసాగిస్తారు. హిండెన్‌బర్గ్ సంస్థ ఇందుకు విరుద్ధంగా కంపెనీలను దెబ్బతీసే విధంగా నివేదికలు తయారుచేసి ప్రచురించేది. ఇది ఒకరకంగా "వెంటాడి వేటాడే విధానం". ఇదే సంస్థ కొంప మునగడానికి మరో కారణం. ఆర్థిక సంక్షోభ సమయాల్లో చాలా మార్కెట్లు 'షార్ట్ సెల్లింగ్' విధానాన్ని నిషేధిస్తాయన్నది గుర్తుంచుకోవా లి.



ఆండర్సన్ ఏం చెప్పాడంటే...

"ఇప్పటివరకు చేపట్టిన పరిశోధనా ప్రాజెక్టులు పూర్తికావడమే సంస్థ మూసి వేతకు కారణం. ఇదంతా అనుకున్న ప్రణాళిక ప్రకారమే జరిగింది. నిజానికి ఈ సంస్థను మూసివేయాలని గత కొద్ది నెలలుగా అనుకుంటున్నాం. ముఖ్యంగా చేపట్టిన ఆర్థిక సంబంధ పరిశోధనా ప్రాజెక్టులు వరుసగా పూర్తవుతూ వచ్చాయి. ఇక చిట్టచివరి పోంజీ కేసుల వివరాలను నియంత్రాధికార్లకు అందజేసి ఈ రీసెర్చ్‌కు ముగింపు పలుకుతున్నాం". ఈ రీసెర్చ్ సంస్థను స్థాపించిన తొలినాళ్లలో ఎదురైన కష్టాలు, ఆర్థిక నష్టాల గురించి కూడా ఆండర్సన్ ఈ సదర్భంగా పంచుకున్నాడు. ఒక్కసారే మూడు కోర్టు కేసులను ఎదుర్కొనాల్సి రావడం, తనవద్ద చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో నానా ఇబ్బందులు పడాల్సి వచ్చిందని చెప్పుకున్నాడు. అయితే అటువంటి సంక్లిష్ట సమయంలో లాయర్ బ్రెయన్ ఉడ్స్ అండగా నిలవడంతో ఈ కేసులను తట్టుకోగలిగానని పేర్కొన్నాడు. ఆండర్సన్ టీమ్‌లో మొత్తం 11మంది సభ్యులు పనిచేశారు. వీరెవరికీ సంప్రదాయిక ఆర్థిక నేపథ్యం లేదు. వీరు చేపట్టిన పరిశోధనల వల్ల సుమారు వందమంది వ్యక్తులపై సివిల్, క్రిమినల్ కేసులు దాఖలయ్యాయి. వీరిలో బిలియనీర్లు, సమాజంలో అత్యంత గొప్పవారిగా పేరుపడిన వాళ్లూ ఉన్నారు. తమ పరిశోధనల వల్ల కొన్ని బలమైన ఆర్థిక సామ్రాజ్యాలు ఒక్కసారి పెద్ద కుదుపులకు లోనైన మాట వాస్తవం అని ఆండర్సన్ చెప్పుకున్నాడు.

ట్రంప్ విజయంతో ప్రమాదఘంటికలు

అమెరికాలో జరిగిన ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో జోబైడెన్ పాలనా యంత్రాంగంలో ప్రమాద ఘంటికలు మోగడంతో డీప్‌స్టేట్ భాగస్వాములు ఒక్కరొక్కరుగా తప్పుకోవడం మొదలైంది. ట్రంప్‌పై హత్యాయత్నం నేపథ్యంలో సి.ఐ.ఎ.డైరెక్టర్ కింబర్లీ చెటెల్ రాజీనామా చేశారు. ఎఫ్.బి.ఐ. డైరెక్టర్ క్రిస్టోఫర్ వ్రే రాజీనామా చేస్తానని ప్రకటించారు. హోష్ మనీ కేసులో ట్రంప్‌పై విచారణ జరిపిన స్పెషల్ కౌన్సెల్ జాక్ స్మిత్ రాజీనామా చేశాడు. న్యూయార్క్ రాష్ట్రానికి చెందిన తూర్పు జిల్లా అటార్నీ జనరల్ బ్రోయాన్ పీస్‌కూడా ఇంటిదారి పట్టారు. ఆదానీ గ్రూపుపై దోషారోప ణలు చేసిన మహానుభావుడు ఈయనే. అదేవిధంగా యు.ఎస్. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) చీఫ్ గారీ జెన్సలర్ జనవరి 20న రాజీనామా సమర్పించారు. ఈవిధంగా డీప్‌స్టేట్‌తో సంబంధమున్న వారంతా ఒక్కరొక్కరుగా తప్పుకుంటున్న నేపథ్యంలో ట్రంప్ వల్ల 'న్యూ వరల్డ్ ఆర్డర్' ఏర్పడుతుందా? అనేది వేచిచూడాలి.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కొండంత అండగా ఉన్నారు. రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే రూ.3 లక్షల కోట్ల అభివృద్ధి పనులు, ప్రాజెక్టులు కేటాయించిన మోదీ ఆంధ్రప్రదేశ్ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ కేంద్ర ప్రభుత్వం చేయని రీతిలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో 2014 తర్వాత ఏర్పడ్డ ప్రభుత్వానికి రూ. లక్షల కోట్ల ప్రాజెక్టులు, నిధులు కేటాయించారు. రహదారులు, రైల్వేలైన్లు, ఓడరేవులు, పలు కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు కేటాయించారు. 2019లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం కేంద్ర సాయాన్ని అందిపుచ్చుకోలేదు సరికదా విధ్వంసానికి పాల్పడింది. ఈ క్రమంలో 2024లో ఏర్పడిన తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీ, జనసేన (ఎన్డీఏ) కూటమి ప్రభుత్వం వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకువచ్చేందుకు కృషిచేస్తోంది. అందుకు అన్ని విధాలుగా ప్రధాని నరేంద్రమోదీ సహకరిస్తున్నారు. పంచాయతీలలో పండుగ కార్యక్రమంలో మౌలిక సదుపాయాలను మెరుగు పర్చడానికి కేంద్రం రాష్ట్రానికి రూ. 4 వేల కోట్లకు పైగా ఇచ్చింది. పల్లెల్లో రోడ్ల మరమ్మతులకు రూ.700 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసింది. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.12,500 కోట్లు కేటాయించింది. పోలవరం నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, దెబ్బతిన్న డయాఫ్రంవాల్ నిర్మాణం కోసం మరో రూ.900 కోట్లు ఇస్తామంది.

ప్రగతే లక్ష్యంతో కొండ

జనవరి 8న విశాఖలో పర్యటించిన ప్రధాని మోదీ రూ.2 లక్షల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 16న జరిగిన కేంద్రమంత్రి వర్గ సమావేశంలో విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించింది. ఇక 19న విజయవాడలో పర్యటించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కృష్ణా జిల్లా కొండపావులూరు వద్ద ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ ప్రాంగణంలో నిర్మించిన ఎన్ఐడీఎం దక్షిణ సముదాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఏపీకి సహకరిస్తాం : అమిత్‌షా

'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ కొండంత అండగా ఉన్నారు. ఆ ఇద్దరి నాయకత్వంలో రాష్ట్రం మూడింతల ప్రగతి సాధిస్తుంది' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్ఐడీఎం దక్షిణ సముదాయం ప్రారంభం సందర్భంగా ఏర్పాటైన బహిరంగసభలో రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారు. 'సార్వత్రిక ఎన్నికల్లో మోదీ, చంద్రబాబుపై విశ్వాసంతో ఎన్డీయే కూటమిని గెలిపించిన ప్రతి ఒక్కరికీ నమస్కారాలు. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్ వచ్చేలాగానే, మానవ విధ్వంసం నుంచి కాపాడేందుకు ఎన్డీయే ముందుంటుంది' అని వ్యాఖ్యానించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి రూ. మూడు లక్షల కోట్ల సహకారం అందించామన్నారు. అమరావతి నిర్మాణానికి నిధులిచ్చామని, 2028 నాటికి పోలవరం ప్రాజెక్టు నీళ్లు రాష్ట్రంలోని పొలాల్లో పారిస్తామన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా రైల్వే జోన్ ఏర్పాటైందని, తాజాగా విశాఖ ఉక్కుకు ఊతమిచ్చి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని మరింత పెంచామని అమిత్ షా పేర్కొన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థలు ఒకేచోట ఉంటే విపత్కర పరిస్థితుల్లో సమన్వయం చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. గ్రామ స్థాయిలో ఎన్‌సీసీ ప్రతినిధుల నుంచి కేంద్ర ప్రభుత్వం వరకూ అన్నీ సమన్వయం చేసుకుంటేనే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని పేర్కొన్నారు. గతంలో ఒడిశాలో తుఫాన్‌లలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇటీవల రెండుసార్లు తుఫాన్లను ముందస్తు ప్రణాళికతో ఎదుర్కోవడం వల్ల ఒక్క ప్రాణం కూడా పోలేదని వివరించారు. 'గతంలో ఉపశమనం తప్ప ముందు జాగ్రత్త చర్యలు ఉండేవి కావు. మోదీ ప్రభుత్వం జీరో క్యాజువాలిటీని లక్ష్యంగా నిర్దేశించుకుని పనిచేస్తోంది. దేశ, విదేశాల్లో ఎన్డీఆర్ఎఫ్ ఎన్నో విజయాలు సాధించింది.

విపత్తుల్లో చిక్కుకున్న ప్రజలు ఎన్డీఆర్ఎఫ్ యూనిఫామ్‌లో ఉన్న వ్యక్తుల్ని చూడగానే ధైర్యం వచ్చిందని నాకు చాలా చోట్ల చెప్పారు. జపాన్, నేపాల్, మయన్మార్, టర్కీ తదితర దేశాల అధ్యక్షులు

ఆధునిక ఏపీని ఆవిష్కరిస్తాం: ప్రధాని మోదీ

ఆధునిక ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరిస్తామని, రాష్ట్ర ప్రజల ఆశలకు మద్దతుగా ఉంటూ, అన్ని విధాల ఆదుకుంటామని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇచ్చారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జనవరి 8న జరిగిన బహిరంగ సభ వేదికగా రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్ర ప్రజల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు అంటూ, రాష్ట్రానికి తన అభిమానం చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందన్నారు. అరవై ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి

తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయన్నారు.



ంత అండగా మోదీ

మోదీ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి రూ.2 లక్షల కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. దీనిలో భాగంగా విశాఖ సమీపంలోని పూడిమడక వద్ద జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో భాగంగా రూ.1,85,000 కోట్లతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేయనున్న ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. రూ.149 కోట్లతో నిర్మించే దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం, రూ.320 కోట్లతో చేపట్టే దువ్వాడ – సింహాచలం ట్రాక్ నిర్మాణం, రూ.159 కోట్లతో విశాఖ– గోపాలపట్నం ట్రాక్ నిర్మాణం, రూ.154 కోట్లతో గంగవరం పోర్టు, స్టీల్ ప్లాంట్ ట్రాక్‌ల నిర్మాణం, రూ.150 కోట్లతో బొదర – విజయనగరం రోడ్డు విస్తరణ పనులతో పాటు, రూ.2,139 కోట్లతో కృష్ణపట్నం, పారిశ్రామిక పార్కు, రూ.4,593 కోట్లతో రోడ్ల నిర్మాణం, రూ.1,877 కోట్లతో నక్కపల్లి దగ్గర బల్క్ డ్రగ్ పార్క్, రూ.3,044 కోట్ల తో ఏడు ప్రాజెక్టులకు, రూ.5,718 కోట్లతో

323 కి.మీ 3 రైల్వేజోన్లు, రెండు రాయలసీమ ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు భరత్, సీఎం రమేష్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు

విశాఖ ఉక్కును ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించి పునరుజ్జీవింప చేయడానికి రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందించనున్నట్లు కేంద్రప్రభుత్వం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం ఆ మేరకు ఆమోదముద్ర వేసింది. ఈ ఆర్థిక ప్యాకేజీ తక్షణం అమల్లోకి వస్తుంది. స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కు...పోర్టు ఆధారిత స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమను ఏళ్ల తరబడి సమస్యలు వేధిస్తున్నాయి. త్వరలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్లు ప్రారంభమవుతాయి. ఆగస్టు నాటికి 3 బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి వస్తాయి. ముడిసరకు సరఫరా కోసం ఎన్ఎండీసీతో చర్చిస్తున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఆత్మనిర్భర్‌లో విశాఖ ఉక్కు కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ఉక్కు అవసరాలు తీర్చడంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ది కీలక పాత్ర. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, కార్మికులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

సైతం ఎన్డీఆర్ఎఫ్ సేవల్ని కొనియాడారు' అని అమిత్ షా వివరించారు. అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ఆర్థిక నిర్వహణలో మంచి అనుభవం ఉన్న చంద్రబాబునాయుడి కష్టానికి కేంద్రం తోడ్పాటు ఉంటుందని పునరుద్ఘాటించారు. గత వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిన రాజధాని అమరావతికి గడిచిన ఆరు నెలల్లోనే ఏపీ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచామని, ఇటీవలే రాష్ట్రపతి చేతుల మీదుగా ఎయిమ్స్ ప్రారంభమైందని, రాష్ట్రంలో రూ.1.20 లక్షల కోట్లతో జాతీయ రహదారులు నిర్మిస్తున్నామని అమిత్ షా వెల్లడించారు.

ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు

కేంద్రప్రభుత్వం రూ.220 కోట్ల అంచనాలతో చేపట్టిన పలు పనులకు అమిత్ షా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కొండపావులూరులో యాభై ఎకరాల్లో నిర్మితమైన ఎన్ఐడీఎం భవనాన్ని ప్రారంభించారు. సుపాల్ తొమ్మిదో బెటాలియన్‌లోని రీజినల్ రెస్పాన్స్ సెంటర్(ఆర్‌సీసీ)తో పాటు హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీ (ఎన్‌పీఏ)లో ప్రొబెషనరీ ఐపీఎస్‌లకు శిక్షణ ఇచ్చే ఇంటిగ్రేటెడ్ ఇండోర్ షూటింగ్ రేంజ్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. తిరుపతిలోని ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. జాతీయ, ప్రాంతీయ భాషల్లో రూపొందించిన ఎన్‌డీఆర్ఎఫ్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. విశిష్ట ప్రతిభ కనబరిచిన తొమ్మిది మందికి రాష్ట్రపతి పోలీసు సేవా పతకాలను అమిత్ షా ప్రదానం చేశారు. ప్రకృతి విపత్తుల్లో ఎన్‌డీఆర్ఎఫ్ అందించే సేవలకు సంబంధించిన మాక్‌డ్రిల్‌ను తిలకించి, ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, బండి సంజయ్, శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ నుంచి అభివృద్ధి పథకాలు

విశాఖ పర్యటనకు విచ్చేసిన ప్రధాని నరేంద్ర



52 శ్రీకృష్ణుని ఉత్తమ నాయకత్వం

పాండవ దూతగా రాయబారానికి వచ్చిన తనకు దుర్యోధనుడు ఇవ్వజూపిన ఆతిథ్యమును శ్రీ కృష్ణుడు మృదువుగా తిరస్కరించాడు. వచ్చిన కార్యం తీర్చిన తరువాత సత్కార్యాలు సబబు కానీ ముందే విందులు చేసుకోవడం తగదన్నాడు. అయినా పట్టు విడువని దుర్యోధనుడు...

"నీవు వేగపడుట మేలుకాదు. పైగా వచ్చిన కార్యము తీఱును. తీఱకుండును, దాని విషయము తగినప్పుడు మాటలాడుకొనవచ్చును. దానినట్లుం చుము. నీవు వచ్చినవాడవు, మా యింట గుడిచి కూర్చుండి మాటలాడుట చెల్లునుకాని, 'నేను తినను' అని మంకుతనము వహించుట తగదు. నీవు మా యింట తినవొల్లకుండుటకు నే నెఱిగిన కారణమేమి యులేదు."అని తన తెలివియంతయు ఉపయోగించి మాట్లాడెను. ఇంత ఒత్తి పలుకుతున్న దుర్యోధనుని మూర్ఖత్వమునకు సమాధానము తగినట్లుగా నీయ దలచిన శ్రీకృష్ణుడాతని చేతిని తన చేతిలోనికి 'గజంబు వల్లవం బల్లన దెమల్చులీల' తీసికొని 'ఇట్టి మాటలు తేటపఱుపవలయునేని వినుమని' ఇట్లు చెప్పెను.

"ప్రియమెసగం దగం బిలిచి పెట్టెడి
కూడది లెస్సకూడు నొ క్కయనయ
హీనతం దమకు నా పద యైనెడ నిట్టు నట్టు నే
మియుననలేని కూడెదిరి మేవడియై చను
నీవు మాదెసం బ్రియుడవుగావు
మాకు ధృతి పెంపఱు నా పద లేదొకింతయున్."

"బంధు ప్రేమయో, మిత్రభావమో కలవారి యింటిలో ప్రియముగా భోజన మారగింపవచ్చును. లేక తనకు ఆపద సంభవించినప్పుడు, దుర్భిక్షాతి సంకటములేర్పడినప్పుడు ఒకరి ఇంటిలో తిన వచ్చును. నీకు మా పట్ల స్నేహము లేదు, ప్రేమ లేదు, మాకా ఏ ఆపదగాని దుర్భిక్షముగాని రాలేదు. అట్టి యెడల నీ భోజనమెట్లు స్వీకరింపతలను? పగవారి ఇంట తినవలెనన్నచో అనుమానముగ నుండును. అమృతము కూడా విషముగా దోచును. నేను పగవాడనా యని నీ వడిగెదవేమో!, నీవు పాండవులతో విరోధము పెట్టుకొంటివి. వారు నాకు ప్రాణము వంటి వారు. నా ప్రాణముతో నీకు విరోధము కనుక నీవు నాకు పగవాడవనుట కనుమాన మెందుకు?" అని శ్రీకృష్ణుడు నిర్మొహమాటముగా మొగము మీద కొట్టి నట్లు సమాధానంచెప్పాడు. "మీ యందఱి యన్నములు దుష్టాన్నములు, నా కిక్కడ విదురుడొక్కని యన్నము భోక్తవ్యము' అని కచ్చితముగా చెప్పి విదురునింటికి పోయెను. భారతదేశము తన వైదేశిక నీతిలో, భారతీయనాయకులు అంతర్జాతీయ రంగమున మన దేశమున కహితులైన వారి పట్ల ప్రవర్తింపవలసిన తీరులో శ్రీకృష్ణుని వ్యక్తిత్వమును దృష్టిలో ఉంచికొని వ్యవహరించినచో ఎంతో ఉత్కృష్టముగా నుండును!

పాండవులు కౌరవులు ఇద్దరును శ్రీకృష్ణుకాప్తులు. బంధువులు. ఇరువైపులవారు ఆయనను తమ పక్షమున చేర్చికొనుటకు ప్రయత్నించిరి. "లోక సంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి" అని బోధించిన శ్రీకృష్ణునకు లోకసంగ్రహమనగానేమో తెలియకపోలేదు. 'లోకసంగ్రహ'మను దానిని 'సర్వప్రియత్వ'మని భ్రమించి న్యాయాన్యాయములను, ధర్మాధర్మములను ఒక త్రాటకట్టవలెనని ఆత డెన్నడును తలపెట్టలేదు, ప్రయత్నింప లేదు. నిరప రాధులను అపరాధులుగా, అవినీతిపరులను శీల వంతులుగా ఊహించి, అట్టివారి తోడి సామ్య వ్యవహారమును "సమదర్శిత్వం"అని ప్రకటించి తనది ఉదార హృదయమని ప్రచార మొనర్చుకొనుటకు శ్రీకృష్ణుడెన్నడును ప్రయత్నింపలేదు. ఆయన ధర్మ పక్షపాతి. అధర్మ మార్గమును అనుసరించువాడు బంధువైనను, మిత్రుడైనను రాజరాజైనను సరే ఆతనిని ఎదిర్చి నిలచెను. తుట్ట తుదకాతని యింట కూర్చుండలేదు సరిగదా, ఆతడిచ్చిన నీరు సైతము తాకలేదు. ప్రాణభయమును వీడి, భయంకర పరిస్థితు లలోనిట్లు శత్రుమిత్ర వివక్షత కల్గి శత్రువులైనవారితో నెట్లు ప్రవర్తించవలెనో, మిత్రులైన వారి పట్ల నెట్లుండ వలెనోనన్న యుక్తాయుక్త వివేకం కలిగిన శ్రీకృష్ణుడు. కాని నేటి నాయకులు, నాయక శ్రేష్ఠులు శ్రీకృష్ణునిలోని ఉత్తమ నాయక లక్షణముల నెన్నింటిని గ్రహించినారు? నేటి మననాయకులు శత్రువులను మిత్రులుగా భ్రమిం తురు. శత్రుపక్షమును వారిని గౌరవించి వారిని తల దాల్తురు. శత్రువులని తెలిసి వారికి స్వాగత వచనములు పలికి, వారిని కీర్తించి వారికి సమస్తమగు సౌకర్యము లను గావింతురు. వీరు నవీనములగు యుప సిద్ధాంతంలేవో వల్లెవేయుటమాని, ఒక పర్యాయం శ్రీకృష్ణుని చరిత్ర జాగ్రత్తగా పరిశీలించినచో ఆదర్శ వంతుడగు నాయకుని లక్షణములు తెలిసికొన వచ్చును. తాము బాగుపడి దేశమును ఉద్ధరించ వచ్చును.

- డి.చంద్రమౌళి, జాగృతి, 14.12.1964

సత్యాన్ని నిర్భయంగా, నిర్వికారంగా అంగీకరించి, చెప్పగలిగిన రుషి జాబాలి. చేసే పనిని ఉన్నంతగా భావించాడు. గురువాజ్ఞతో పుశువుల కాపరిగా వ్యవహరిస్తూ బ్రహ్మజ్ఞాని కాగలిగాడు. జాబాల అనే విప్ర స్త్రీకి కన్యత్వ దశలోనే దేవతావర ప్రసాదంగా జన్మించాడు జాబాలి. హరిద్రుమతుడు అనే గురువును విద్యను అర్థించాడు. 'బ్రహ్మోప దేశం చేస్తాను. నీ తల్లిని అడిగి గోత్ర నామాలు తెలుసుకొని రా' అని ఆదేశించాడు గురువు. 'అనేక ఇళ్లలో సేవావృత్తిలో ఉంటూ దేవతా వరప్రసాదంగా పొందిన నీ పుట్టుక గురించి పూర్తిగా తెలియద'ని చెప్పింది తల్లి. అదే మాటను దాపరికం లేకుండా జాబాలి గురువుకు విన్నవించాడు. అంతటి కఠోర విషయాన్ని నిర్వి కారంగా, నిష్కర్షగా చెప్పడం వల్ల ఆయనకు 'సత్యకామ జాబాలి'అని పేరు వచ్చింది. ఆతని తీరు మెచ్చిన హరిద్రుమతుడు గాయత్రీ మంత్రోపదేశం చేశాడు. సత్యసంధాత, వివేకం గల నీకు బ్రహ్మజ్ఞాని కాగల అర్హత ఉందని, అయితే అందుకు మరికొంత వ్యవధి ఉన్నందున ఈలోగా గోవులను మేపుకుంటూ, వాటి సంఖ్య రెట్టింపు అయిన తర్వాత తిరిగి రమ్మని సూచించాడు. గురువాజ్ఞ పాటిస్తూ, పశుసంతతి రెట్టింపైన సంగతి కూడా గమనించనంతగా ఐహిక

ఏకానేక స్వరూపి శ్రీహరి

52



భగవానుడి రూపలక్షణాలు ఎన్నయినా ఏక రూపుడు. పరాశర మహర్షి విష్ణువురాణంలో శ్రీహరిని అలానే స్తుతించాడు.'నిర్వికార, నిత్య శుద్ధ స్వరూపుడైన పరమాత్మ సర్వదా ఏకరూప మైనవాడు, సర్వవిజయి, హిరణ్యగర్భుడు, శంకరుడు, వాసుదేవాది నామప్రసిద్ధుడూ, సంసార తారకుడూ, విశ్వోత్పత్తి స్థితి లయాలకు కారణమైనవాడూ, ఏకానేక స్వరూపములు కలవాడూ, స్థూలసూక్ష్మ ఉభయాత్మక వ్యక్తావ్యక్త స్వరూపుడూ, ముక్తిప్రదాత, అయిన విష్ణుభగవానునికి నేను మాటి మాటికీ నమస్కరిస్తున్నాను. ఈ విశ్వోత్పత్తి స్థితి లయాలకు హేతుభూతమై సర్వవ్యాపియైన వాసుదేవ పరమాత్మకు నమస్క రిస్తున్నాను. విశ్వాధారుడూ, సూక్ష్మాతి. సూక్ష్ముడూ, సర్వభూతాంతర్యామీ, అచ్యుతుడూ అయిన పురుషోత్తమ భగవానునికి నేను అభివందనం చేస్తున్నాను.' అన్నాడు.

ఇక్కడ అవ్యక్తం నుండి నిర్వికార నిత్యశుద్ధ పరమాత్మ నిర్గుణరూపాన్ని అర్థం చేసుకోవాలి. వ్యక్తం నుండి సగుణ స్వరూపాన్ని గుర్తించాలి. ఆ సగుణ స్వరూపం కూడ స్థూల,సూక్ష్మ భేదద్వయ దృష్ట్యా వ్యక్తీక రింపబడింది. ఇక్కడ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు మూలకారణుడూ, సూక్ష్మాతి సూక్ష్ముడూ పురుషోత్తమ నామ ప్రఖ్యాతుడూ, సర్వవ్యాపి వాసుదేవ భగవానుని సూక్ష్మరూపునిగా గుర్తించాలి.

"బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపాలలో సృష్టి,స్థితి, లయ కార్యాలను చేసే సనాతనశక్తీ! గుణాశ్రయీ! గుణమయీ! నారాయణీ! దేవీ! నీకు నమస్కారం'అని మార్కండేయ పురాణంలో దేవతలు మహాదేవిని స్తుతించారు.

స్వయంగా శ్రీకృష్ణభగవానుడు మహాశక్తిని గురించి పలికిన పలుకులు – బ్రహ్మ వైవర్త పురాణంలో ఈ రీతిగా ఉన్నాయి..'విశ్వజననీ, మూలప్రకృతివీ, ఈశ్వరివీ నీవే. సృష్ట్యుత్పత్తివేళ ఆద్యాశక్తి రూపంలో రాజిల్లేది నీవే. స్వేచ్ఛగా త్రిగుణాత్మకపు అవుతున్నావు. వాస్తవానికి నిర్గుణివైన నీవు ప్రయోజనవశవై సగుణ స్వరూపాన్ని ధరిస్తున్నావు. పరబ్రహ్మ స్వరూపిణీ! సత్యమై నిత్యమై సనాతనమై పరమతేజః స్వరూపిణివైన నీవే భక్తానుగ్రహం కారణంగా శరీరాన్ని ధరిస్తావు. సర్వస్వరూపిణివీ, సర్వేశ్వరివీ, సర్వాధారిణివీ, పరాత్పర స్వరూపిణివీ నీవే. సమస్త బీజరూపిణివీ, సర్వజనారాధ్యవూ, ఆశ్రయరహితవూ, సర్వజ్ఞవూ సర్వమంగళవూ నీవే."

ఉషర్యుక్త విషయాలను తెలుసుకున్న మీదట మహాశక్తియే సృష్ట్యుత్పత్తి – స్థితి – లయాల కోసం బ్రహ్మ,విష్ణు,మహేశ్వర రూపాలను ధరించినట్లు సుగమంగా అర్థమవుతున్నది. దేవీ పురాణంలో బ్రహ్మను గురించి,'బ్రహ్మదేవా! నీకు జయమగుగాక! ఉత్తమ బుద్ధిశాలీ! వ్యక్తావ్యక్తస్వరూపా! త్రిగుణమయా! సర్వకారణుడవూ, విశ్వోత్పత్తి,స్థితి,సంహారాదులకై బ్రహ్మ, విష్ణు, రుద్ర రూపాలను ధరించిన నీకు నమస్కారం. మహానుభావా! రజోగుణ సంభూత హిరణ్య గర్భరూపంలో ఉండి విశ్వాన్ని సృష్టించి, సత్వగుణయుక్తుడవై పాలించి, తమో గుణ రూపాన్ని ధరించి లయం చేసే నీకు నా నమోవాకాలు."

పైన చెప్పిన విషయాలవల్ల బ్రహ్మ కూడా పరాత్పర బ్రహ్మతో పంచ రూపాలలో సాక్షాత్కరించడం సువ్యక్తమవుతూన్నది.

శ్రీరామచంద్రుని గురించి శంకరభగవానుడు పలికిన పలుకులు పద్మపురాణంలో ఇలా ఉన్నాయి. 'రామా! ప్రకృతికి అతీతమై అద్వితీయునిగా నీవు పిలువబడుతున్నావు. నిజాంశ కళతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపాలను ధరించి సృష్టి, స్థితి లయాలను సాగిస్తున్నావు. రూపరహితా! నిఖిల చరాచర జగత్కారణా! ఏకమై కూడా మాయా సంమిళితుడవై త్రివిధ రూపాలను ధరిస్తూంటావు. విశ్వోత్పత్తివేళ చతుర్ముఖ రూపంలోనూ, పాలనకాలంలో శ్రీహరి రూపంలోనూ, లయవేళ రుద్ర స్వరూపంలోనూ సాక్షాత్కరిస్తుంటావు.'

వివిధ గ్రంథాలు శ్రీకృష్ణ భగవానుడిని పర బ్రహ్మగా వర్ణించాయి. శివకేశవాది దేవతా గణమంతా శ్రీకృష్ణ దేవుడి దివ్యాంగాల నుంచే ప్రాదుర్భవించినట్లు

బ్రహ్మ వైవర్త పురాణం వర్ణించింది. ఆ ఘట్టంలో శ్రీకృష్ణుడిని శివుడు' విశ్వన్వరూవడవూ, విశ్వనాథుడవూ, జగన్నాథులకు స్వామీమీ, విశ్వ కారణకారుణవూ, విశ్వాధారుడవూ, విశ్వరక్షక సంహారకుడవూ,విశ్వంలో వివిధ రూపాలలో ప్రాదుర్భవించినవాడవూ నీవే. ఫలబీజ, ఫలాధార, ఫలస్వరూప, ఫలప్రదాతవు కూడా నీవే అని స్తుతించాడు.

– పురాణపండ రాధాకృష్ణమూర్తి, 23.6.1961

విషయాలకు అతీతంగా గురుస్మరణతో కాలం గడప సాగాడు జాబాలి. ఆయన అకుంఠితదీక్ష, అంకిత భావానికి పంచభూతాలు పరవశించాయి. ఆల మందలోని ఒక దానిలో ప్రవేశించిన వాయుదేవుడు, 'మా సంఖ్య ద్విగుణీకృత, త్రిగుణీకృతమైంది. మమ్మల్ని గురుదేవుడి వద్దకు తీసుకువెళ్లు' అని పలికాడు. అలా తిరుగుముఖుడైన జాబాలికి గోవులో ప్రవేశించి ఉన్న వాయుదేవుడు దివ్యమంత్ర పాదాన్ని బోధించగా, సూర్యాగ్నులు, మద్గీయం అనే పక్షి మిగిలిన మంత్రపాదాలను ఉపదేశించాయి. వాటి ప్రభావంతో జాబాలి దివ్యతేజస్వి, బ్రహ్మజ్ఞాన సంపన్నుడయ్యాడు. ఆ వెలుగును గమనించిన గురువు, 'నీవు బ్రహ్మజ్ఞానివి అయినట్లు నీ ముఖ వర్చస్సు చెబుతోంది. నేను ప్రత్యేకంగా బోధించన వనరంలేదు' అని ఆశీర్వదించాడు. అయినా జాబాలి తృప్తి చెందలేదు. 'గురుదేవా! దేవతలు నాకు చేసిన ఉపదేశం మీ కరుణా కటాక్షాల వల్లనే. వారు ఎంత ప్రచ్ఛన్నంగా ఉపదేశించినా, గురుముఖత అభ్యసించినప్పుడే సార్థకత అని పెద్దలు చెబుతారు. కనుక మీరు బ్రహ్మజ్ఞానం అనుగ్రహించండి' అని వేడుకోవడంతో గురువు ఆనందంగా ఉపదేశం చాడు. అనంతరం చిత్రకూట పర్వత ప్రాంతంలో జపతప స్వాధ్యాయ పరుడై, నుబ్రహ్మణ్య ఆరాధనతో పరతత్వ రహస్యాలను అవగతం చేసుకొన్నాడు. సామవేదంలోని 'జాబాల్యుపనిషత్తు' తత్వం, పలు ధర్మాలతో పాటు విభూతి, రుద్రాక్ష మహిమలను వివరిస్తుంది. విభూతి ధారణతో జ్ఞానం అలవడు తుందని పిప్పలాద మహర్షి కుమారుడు పైప్ప లాదునికి బోధించాడు. శివుడు పశుపతికాగా, జీవులందరికి పశువులనే పేరు సార్థకమవుతుందని వ్యాఖ్యానించాడు.

– రామచంద్ర రామానుజ

వివేకానంద సూక్తిశతి

Men in general lay all the blame of life on their fellow men, or, failing that, on God, or they conjure up a ghost, and say it is fate. where is fate, and what is fate? we reap what we sow. We are the makers of our own fate.

పరులపల్ల తమకు బాధ కలుగు నటంచు
నిందవేతురెపుడు మందమతులు
తాము చేయుపనులె తమకు కష్టము దెచ్చు,
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్

తూర్పు-పడమర

ఆమె "నాకెందుకో మాధురి పెళ్లి చేసుకొని వెళిపోతోందంటే బాధగా ఉంది. పెళ్లి అయిపోతే పూర్వం అంతా ఫ్రీగా ఉండలేము.. నిజం చెప్పాలంటే మాధురి నా అనుంగు నేస్తం. 6వ తరగతి నుంచి ఇద్దరం కలసి చదువుకున్నాము. ఇద్దరం ఒకే బెంచీలో కుర్చునేవాళ్లం. కలిసి భోజనం చేసేవాళ్లం.

మా అమ్మకి కూడా మాధురంటే ప్రాణం. మా ఇద్దర్నీ కవలలనీ పిలిచేవారు.. అటువంటిది పెళ్లి చేసుకొని వెళ్లిపోతుందన్న చేదు నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నాను" అంది చెమర్చిన కళ్లను తుడుచుకుంటూ...

"నాకూ బాధగా ఉంది.. ఇన్నాళ్లు నా ఆనందాల్ని, బాధల్ని చెప్పుకునేటందుకు సమీర ఉండేది. దానిని చూస్తే చాలు నాకు ఎక్కడలేని ధైర్యం వచ్చేస్తుంది. నేనేమో పెళ్లి చేసుకొని వెళ్లిపోవటం, ఇదేమో చదువు కోసం అమెరికా వెళుతుండటం..ఇవి మా మధ్య దూరం పెంచటానికే వచ్చినట్లున్నాయి. నేను దానితో చెప్పలేదు కానీ అది అమెరికా వెళ్లడం నాకు సుతరామూ ఇష్టం లేదు. దానికి నాలాగ ఆర్థిక సమస్యలూ, కుటుంబ సమస్యలూ ఏమీ లేవు. అదిక్కడే హాయిగా చదువుకుంటే బాగుంటుందనీ నా కోరిక. ఈ కోరికలోను స్వార్థం ఉంది. అది దూరంగా వెళ్లిపోతే నేను తట్టుకోలేను. అది నెల రోజుల్లో అమెరికా వెళుతుందని తెలిసిన

గన్నవరపు నరసింహమూర్తి

దగ్గర్నుంచి ఏం చెయ్యాలో తోచటం లేదు. ఒంటరినైపోతానన్న బెంగ ఎక్కువవుతోంది" అంది మాధురి;

మాధురి మాటల్లో నాకు వేదన ధ్వనించింది. ఆమె వైపు చూడగానే నాకాశ్చర్యం వేసింది. ఆమె కళ్లల్లో నీళ్లు. దుఃఖాన్ని బయటకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాన్ని కళ్ల నీళ్లు బయటకొస్తూ వమ్ము చేస్తున్నాయి.

"మాధురీ... బాధపడకు... జీవితాన్ని పడవ ప్రయాణంతో పోలుస్తారు.. అది మనం అనుకున్న తీరం చేరదు. దానికి ఎదురు గాలి, ప్రవాహ వేగం, తెరచాప... ఇలా ఎన్నో కారణాలు. అందుకే జీవిత ప్రస్థానాన్ని ఏటికెదురీదడం లాంటిదంటారు. మరీ ముఖ్యంగా స్త్రీ జీవితాన్ని నదితో పోలుస్తారు. కొండల్లో పుట్టి, లోయల్లో ఉరికి, మైదానాల్లో గంభీరంగా, వరదల్లో ఉరుకుతూ, కడలిలో కలిసి దాని ప్రస్థానం ముగుస్తుంది. ఇసుకు తిన్నెలెదురైనా, గిరులు తిరిగిపొమ్మన్నా, లోయల్లో దిగిపోయినా, పాయలుగా విడిపోయినా సాగర సంగమం వరకూ దాని గమనం ఆగిపోదు. స్త్రీ జీవితం కూడా అంతే.అది మన చేతిలో లేదు.కాకపోతే మనుషుల మధ్య బంధాలు మనల్ని కట్టిపడేస్తాయి. వాటి నుంచి అంత త్వరగా బయట పడలేము" అనీ ఆమెను ఓదారుస్తూ చెప్పాను.

నా మాటలకు ఇద్దరూ కాసేపు మౌనం దాల్చేరు... ఆ తరువాత మాధురి "వంశీ! మొదట్లో సమీర నీతో ఎక్కువగా మాట్లాడుతున్నప్పుడు నాకు ఎవరైనా ఏమనుకుంటారేమోనని బాధపడేదాన్ని. మగవాళ్లతో స్నేహం మంచిది కాదనీ నా కనిపించేది. కానీ నీతో 5 సంవత్సరాల స్నేహం ఆ నమ్మకం తప్పని రుజువు చేసింది. నిజంగా నీలాంటి ఆత్మీయుడైన వ్యక్తి చాలా అరుదుగా ఉంటారు. కల్మషం లేని మనస్తత్వం, వెనుకడుగు వేయని వ్యక్తిత్వం, ఇతరులకు సహాయపడాలనే ధృక్పథం. ఇవన్నీ మాకు నిన్ను ఆత్మీయుడిని చేశాయి. అందుకే నీతో మాట్లాడితే ఆనందం, ధైర్యం కలుగుతాయి. నీ గురించి తెలిసిన వారెవ్వరూ తప్పు పట్టుకోరు. అంత గొప్పది నీ వ్యక్తిత్వం. నువ్వు, సమీర నా పెళ్లికి రావడం నాకు చాలా ఆనందంగా, గర్వంగా ఉంది."అంది నవ్వుతూ...

ఆమె మాటలు నన్ను కదిలించాయి. ఎప్పుడు మౌనంగా, ముగ్ధలా ఉండే మాధురి ఈ రోజు ఇంత ధైర్యంగా మాట్లాడుతుంటే ఆనందం కలిగింది.ఇంతలో చీకటి పడటంతో ఇంటి దారి పట్టాము..

ఆ రాత్రి 12 గంటలకు మాధురి పెళ్లయ్యింది. ఊళ్లో జనాలు బాగా వచ్చారు. సమీర మాధురి పక్కనే కూర్చొని ఆ వివాహ కార్యక్రమాలను మనస్ఫూర్తిగా ఆస్వాదించింది.. ఆ మర్నాడు మేము ఇంటికి వచ్చేసాము...

నెలరోజుల తరువాత సమీర అమెరికా వెళ్లి కాలిఫోర్నియో దగ్గర ఏదో ప్రైవేట్ యూనివర్సిటీలో ఎమ్ఎస్‌లో చేరింది. శ్రీరామ్, మధు కూడా అమెరికాలో ఏవో యూనివర్సిటీల్లో సీట్లు వస్తే వెళ్లిపోయారు. మా స్నేహితుల్లో నేను మాధురే ఇండియాలో ఉండిపోయాము.

నేను కూడా ఆంధ్రాయూనివర్సిటీలో ఎమ్‌టెక్‌లో చేరాను. ఐఐటీలో సీటొచ్చినా అమ్మనాన్నలకు దూరంగా వెళ్లడం ఇష్టం లేక విశాఖలోనే చేరాను. అక్కడే ఒక స్టడీ సెంటర్లో సివిల్స్ కోచింగ్ తీసుకోవడం మొదలు పెట్టాను...

సమీర అమెరికా వెళ్లిన తరువాత అక్కడ విషయాలన్నీ తెలియబరుస్తూ మెయిల్ పెట్టింది. వారానికోసారి నాతో మాట్లాడుతోంది. అక్కడ యూనివర్సిటీలో చదువు చెప్పే పద్ధతి వేరనీ, ఎక్కువగా మనమే ప్రొఫెసర్లతో ఇంటరాక్ట్ అయి చదువుకోవాలనీ, అది కొంచెం కష్టంగా ఉందనీ చెప్పింది.

నేను హాస్టల్లో చేరాను. సాయిల్ మెకానిక్స్ ప్రొఫెసర్లు అప్పుడప్పుడు వచ్చి పాఠాలు చెబుతున్నారు. క్రితం సంవత్సరం ముగ్గురు ప్రొఫెసర్లు పదవీ విరమణ చెయ్యడంతో ఫాకల్టీ తగ్గిపోయారు. అందుకే చాలా క్లాసులు జరగడం లేదు. ఒకరోజు మా బాచ్‌లోని ఐదుగురం హెడ్డుగారిని కలిసి కోర్సు సరిగ్గా నడవడం లేదనీ, సెమిస్టరు దగ్గర పడుతోందనీ చెబితే తాత్కాలికంగా ప్రొఫెసర్లను నియమిస్తామనీ చెప్పారు కొన్ని క్లాసులను ఆయనే స్వయంగా తీసుకోవడం మొదలుపెట్టారు.

సాయంత్రాల పూట సివిల్ సర్వీసెస్

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన



కోచింగ్‌కి వెళ్లడం మొదలు పెట్టాను. నేను ఇంజనీరింగ్ కాకుండా తెలుగు సాహిత్యాన్ని ఆప్షనల్‌గా తీసుకున్నాను. ఇంజనీరింగ్ అయితే చాలా చదవవలసి ఉంటుంది. రోజూ గ్రంథాలయానికి వెళ్లి తెలుగు సాహిత్యం చదవటం మొదలు పెట్టాను. వాటితో పాటు బీటెక్ ఇంజనీరింగ్‌లో చదివిన పుస్తకాలను మళ్లీ చదవటం మొదలు పెట్టాను. ఎందుకంటే ఒక పేపరు పూర్తిగా సివిల్ ఇంజనీరింగ్ మీద ఉంటుంది.. ప్రతీ శనివారం నాడు మా ఊరు వెళుతున్నాను. నాన్నగారి ఆరోగ్యం రాను రాను క్షీణించసాగింది. ఒకసారి విశాఖపట్నం తీసుకు వచ్చి అపోలో హాస్పిటల్లో చూపిస్తే కొన్ని మందులు రాసిచ్చేరు.. అతను, సమీర వాళ్ల నాన్న అంటే మా మేన మామ ఇద్దరూ రెండు సంవత్సరాల క్రితమే పదవీ విరమణ చేసారు. పూర్వం నాన్నగారు పొలానికి వెళుతుండేవారు. కానీ ఇప్పుడు ఆరోగ్యం సరిగ్గా లేక ఇంటి పట్టునే ఉంటున్నారు. నేను దసరా శలవులకు వచ్చినపుడు రోజు పుస్తకాలను మా పొలానికి తీసికెళ్లి చెరువు గట్టు మీద చింతచెట్టు కింద కూర్చొని చదువుతుండేవాడిని. అప్పుడు నాకు సమీర గుర్తుకు వస్తుండేది.

నేనూ, సమీర పదేళ్లు కలిసి చదువుకోవడం వల్ల బాగా చనువు ఏర్పడటం వల్ల ఈ మధ్య నేను ఎక్కడికి వెళ్లినా ఆమే గుర్తుకు వస్తోంది. మా ఇంజనీరింగ్ కాలేజీలోని లేబొరేటరీ పక్కన చెట్టు కింద బెంచీలను చూసినా, బీచ్‌కి వెళ్లినా, మా ఊరు ఏటిక, పొలానికి..ఇలా ఎక్కడికి వెళ్లినా ఆమె గుర్తుకు వస్తున్నది. అప్పుడు నా మనసు భారంగా అయిపోతుంటుంది. ఆ మధ్యనే కాంటీన్‌కు వెళితే సమీర గుర్తుకు వచ్చి టీ తాగబుద్ధి కాలేదు. బీటెక్ చదివినపుడు వారానికి రెండు రోజులు మేమిద్దరం అదే కాంటీన్లో టీ తాగుతూ కబుర్లు చెప్పుకునే వాళ్ళం. బీచ్‌కు వెళ్లి సముద్ర కెరటాలను చూస్తే సమీర కెరటాలతో ఆడుకున్న దృశ్యం వెంటాడుతున్నది. సమీరకు సముద్రం, ప్రకృతి, జలపాతాలంటే ఎంతో ఇష్టం– ముఖ్యంగా నీటిని చూస్తే చాలు ఆమె తనను తాను మరచిపోతుంది... మా ఊరు ఏటి ఒడ్డున మేమిద్దరం ఎన్నోసార్లు చీకటి పడేదాకా కబుర్లు చెప్పుకునే వాళ్లం. కానీ ఇప్పుడు ఆమె నాకందనంత, కనిపించనంత దూరంలో ఉంది. ఆమె అక్కడ, వేల మైళ్ల దూరంలో నేనిక్కడ..మళ్లీ కలుస్తామా? నాకైతే నమ్మకం లేదు. ఒకసారి అమెరికా వెళ్లిన వాళ్లు తిరిగి రారనీ అంటారు. సమీర కూడా అంతేనా?... వాళ్ల నాన్న అక్కడే ఏ తెలుగు కుర్రాడినో చూసి పెళ్లి చేసేస్తాడు. మళ్లీ ఇక్కడికొస్తే నేనామె పెళ్లి చెడగొడతానేమోనని అతని బెంగ...

నేను ఒంటరిగా ఉన్నప్పుడు సమీర గుర్తుకు వచ్చినప్పుడల్లా కృష్ణశాస్త్రి విరహ గీతం గుర్తుకు వస్తుంటుంది...

"నీవు వచ్చు మధురక్షణమేదో కాస్త
ముందు తెలిసెనా?
అందముగా నీ కనులకు విందులుగా
వాకిటనే సుందర మందార కుంద
సుమదళములు పరవనా!
దారి పొడవునా మంచున తడిసిన
పారిజాత సుమములపై నడిచిన
నీ అడుగుల గురుతులె నిలిచె నా కోసము"

అనీ మనసు ప్రశ్నిస్తుంటుంది; నేను కూడా ఆమె వచ్చే రోజు కోసం నిరీక్షిస్తున్నాను. అయినా రాదేమోనన్న నిరాశ. వచ్చినా కలవలేనేమోనన్న మీమాంస. విరహము కూడా సుఖమే కాదా అన్నాడో కవి. అది తీయని బాధ.

రెండు సంవత్సరాలు గడిచాయి. ఆ మధ్య కాలంలో చాలా సంఘటనలు జరిగిపోయాయి. నాన్నగారు అనారోగ్యంతో మంచం పట్టి మమ్మల్ని వదలి వెళ్లిపోయారు. నా ఎం.టెక్ చదువు పూర్తైంది. జియో టెక్నికల్ ఇంజనీరింగ్ మీద అమెరికా లోని మెసచూట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సెమినార్ ఉందనీ, దానికి తాను వెళ్లలేకపోతున్నాననీ, నన్ను వెళ్లమని మా ప్రొఫెసర్ రాఘవరావుగారు చెప్పడంతో వెళ్లాలా? వద్దా? అన్న ఆలోచనలో పడ్డాను.

(సశేషం)

అత్యంత నాటకీయ పరిణామాల మధ్య ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. అమెరికా, ఈజిప్టు, ఖతార్ దేశాలు రోజుల తరబడి ఇరు వైరి వర్గాల మధ్య నెరపిన మధ్యవర్తిత్వం సత్ఫలితాన్ని ఇచ్చింది. కాల్పుల విరమణ మూడు దశలుగా ముందుకు వచ్చింది. ఇజ్రాయెల్ నుంచి అపహరించుకొచ్చి, 471 రోజుల పాటు బందీలుగా చేసుకున్న వారిలో ముగ్గురు యువతులను హమాస్ మిలిటెంట్ల మూక స్థానిక కాలమానం ప్రకారం జనవరి 19న, అంటే ఆదివారం ముందుగా అనుకున్నట్టు ఉదయం ఎనిమిదిన్నరకు బదులుగా మూడు గంటలు ఆలస్యంగా పదకొండున్నర గంటలకు విడిచిపెట్టింది. ఇది జరిగిన దాదాపు ఏడు గంటల తర్వాత తన దగ్గర

మొత్తానికి

అప్పటి దాకా విషాదపు చీకటి అలముకున్న ఇరు ప్రాంతాల ప్రజల ముఖాలు చాలా కాలం తర్వాత సూర్య కిరణం తగిలిన కమలంలా ఆనందంతో విచ్చుకున్నాయి. రహదారులన్నీ పరస్పరం అభినందించుకుంటూ, ఆలింగనం చేసుకునే వారితో నిండిపోయాయి. అప్పటిదాకా ఏ క్షణాన నెత్తిమీదకు ఏ బాంబు వచ్చి పడుతుందో అని బిక్కుబిక్కుమంటూ శరణార్థి శిబిరాల్లో బతుకులు సాగిస్తున్న పాలస్తీనియులు ఇంతకాలపు విధ్వంసంలో ఉందో లేదో తెలియని వారి ఇళ్ల దారి పట్టారు.

ముల్లు గర్రతో పొడిస్తేనే కానీ ఎంతటి కొమ్ములు తిరిగిన ఎనుము ఐనా మాట వినేది.. ముందుకు కదిలేది.. సేద్యాన్ని సుసాధ్యం చేసేది. అలాంటప్పుడు బీడు కూడా బంగారమౌతుంది. అలా కానప్పుడు మూడు కాలాలు పంటలు పండించే మాగాణి కూడా ముళ్ల పొదలును ఒంటి నిండా మొలిపించుకొని మరుభూమౌతుంది. దాదాపు 15 నెలల క్రితం అంటే 2023, అక్టోబరు 7న ఉదయాన్నే ఇజ్రాయెల్‌పైకి మిడతల దండులా విరుచుకుపడింది హమాస్ ముష్కర మూక. నిదుర కళ్లతో ఉలిక్కిపడి లేచిన ఇజ్రాయెల్‌కు ఏం జరుగుతున్నదీ అవగతం చేసుకునేలోగా 1,200 మందిని వారిలో అత్యధికంగా అభం శుభం తెలియని అమాయక పౌరులను పొట్టనపెట్టుకుంది హమాస్. మరో 250 మందిని బందీలుగా అపహరించుకొని పోయింది. నరమేధాన్ని మొదలెట్టింది మదమెక్కిన హమాస్ ముష్కర మూక అయితే అహంకారం కొద్దీ దానికి ఆజ్యం పోసి అగ్గిని మరింత రగిల్చి దాడి మీద దాడితో గాజాను మట్టి దిబ్బలా చేసింది ఇజ్రాయెల్. అప్పట్నుంచి ఇజ్రాయెల్ స్వయంగా చెప్పుకున్నట్టుగా 17,000 మంది హమాస్ మిలిటెంట్లను కలుపుకొని హమాస్ నమ్మబలికినట్టుగా పిల్లలు, మహిళలతో సహా మొత్తంగా 46,000 మంది పాలస్తీనియులు చనిపోయారు. దాదాపు 17 లక్షల మంది పాలస్తీనియులు నిరాశ్రయులైపోయారు. అలా పశ్చిమ ఆసియాలో చోటు చేసుకుంటున్న విపరిణామాలు అంతర్జాతీయ సమాజానికి కంటి మీద కునుకు లేకుండా చేశాయి. అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాలైతేనేమీ, అభివృద్ధి చెందుతున్న దేశాలైతేనేమీ వీటితో పాటుగా బీదా బిక్కీ దేశాలైతేనేమీ వాటిలో కొన్ని ఇజ్రాయెల్‌కు అండగా, మరికొన్ని హమాస్‌కు మద్దతుగా నిలిచాయి. అంతకుముందు అంటే అమెరికా లాంటి దేశాలు బతిమాలగా బామాలగా నవంబరు 21, 2023,న నాలుగు రోజులపాటు కాల్పుల విరమణకు వైరి వర్గాలు అంగీకరించాయి. ఒప్పందానికి లోబడి ఇజ్రాయెల్ నుంచి బందీలుగా పట్టుకొచ్చిన 250 మందిలో 110 మందిని హమాస్ విడిచిపెట్టింది. అదే సమయంలో తన దగ్గర ఖైదీలుగా ఉన్న 240 మంది పాలస్తీనియులను ఇజ్రాయెల్ విడిచిపెట్టింది. అలా మొదలైన కాల్పుల విరమణ వారం రోజులపాటు కొనసాగింది. అయితే హమాస్ ఉగ్రమూకను మొదలుకంటా కాలరాచేంతవరకు యుద్ధాన్ని ఆపే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు నెతన్యాహూ. 2023, డిసెంబర్ 1, 2023న గాజాపైకి మరోసారి దాడులను మొదలు పెట్టింది ఇజ్రాయెల్.

ఈలోగా గాజాకు సంఘీభావం తెలుపుతూ ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్వింది లెబనాన్‌కు చెందిన హెజ్‌బొల్లా ఉగ్రమూక. ఇందుకు దీటుగా లెబనాన్‌పై దాడికి దిగిన ఇజ్రాయెల్ ఒక్క రోజులోనే అంటే సెప్టెంబర్ 23, 2024న లెబనాన్‌లో 550 మందిని మట్టుపెట్టింది. అంతకు కొద్దిరోజుల ముందు అత్యంత నాటకీయంగా పేజర్లు, వాకీటాకీలు పేలిపోయిన ఘటనలో హెజ్‌బొల్లా అగ్రనేత హస్సన్ నస్రల్లా హతమైపోయాడు. వీటన్నింటికి తోడు యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్ పాలస్తీనియులకు సంఘీభావం తెలుపుతూ, కాల్పుల విరమణకు పట్టు బడుతూ 2023, నవంబర్ నుంచి ఎర్ర సముద్రంలో ఓడలపై దాడులకు తెగబడ్డారు. రెండు నౌకలను ముంచేశారు. ఒకదాన్ని స్వాధీనం చేసుకున్నారు. కనీసం నలుగురు నావికులను చంపేశారు. అలా 100కు పైగా నౌకలపై దాడి చేశారు. వాటిలో ఇజ్రాయెల్‌తో పాటుగా అమెరికా, ఇంగ్లండ్ దేశాలకు చెందిన నౌకలు కూడా ఉన్నాయి. అలాగే ఎర్ర

ఖైదీలుగా ఉన్న 90 మంది పాలస్తీనియులను ఇజ్రాయెల్ విడిచిపెట్టింది. అంతకు కొద్దిరోజుల ముందు కాల్పులు విరమించుకోకుంటే నా విశ్వరూపం చూపిస్తానంటూ రెండోసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలకు అధ్యక్షుడైన డోనాల్డ్ ట్రంప్ ఇచ్చిన తీవ్ర హెచ్చరికతో పాటుగా ఈ నెల 20వ తేదీకి ముందు అధ్యక్షుడిగా ఉన్న జో బైడెన్ చెప్పుకున్నట్టుగా ఆయన హయాంలో ఇరు వర్గాల మధ్య ఓ ఒప్పందం కుదుర్చుకోవడానికి చేసిన సుదీర్ఘ కాలపు ప్రయత్నాల వల్లనైతేనేమీ, ట్రంప్, బైడెన్‌లలో ఇంతటి ఘనత ఎవరిదైనప్పటికీ అటు ఇజ్రాయెల్‌లోనూ ఇటు గాజాలోనూ పండుగ వాతావరణం నెలకొంది.

కాల్పుల విరమణ

సముద్రం గుండా అమెరికా నుంచి భారత్‌కు వెళుతున్న ఒక వాణిజ్య నౌకకు దగ్గర్లో పేలుడు సంభవించింది. ఇది అంతర్జాతీయ షిప్పింగ్‌పై పెను ప్రభావం చూపింది. హౌతీ రెబల్స్ దాడికి భయపడి నౌకలు రూటు మార్చడంతో నౌకలు ప్రయాణించే దూరంతో పాటు ఖర్చు కూడా పెరిగిపోయింది. ఇదంతా అమెరికా లాంటి దేశాలను చికాకు పరిచింది. మొత్తమ్మీద యుద్ధాన్ని నివారించే దిశగా ఓ కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చడంలో

సామ, దాన, భేదోపాయలన్నీ ఎందుకూ పనికి రాకుండా పోయాయి. ఇక మిగిలింది దండోపాయమే. ఇలాగేతై లాభం లేదని ములుగర్ర పట్టుకున్నది అమెరికా. తోడుగా ఈజిప్ట్, ఖతార్ దేశాలు. ఇజ్రాయెల్, హమాస్ రెంటిని అదుపులో పెట్టకపోతే పశ్చిమాసియా, మధ్య ప్రాచ్యంతో పాటు యావత్ ప్రపంచానికీ నేలా, నింగీ, నీరు ఇలా మూడింటా ముప్పే. ఈలోగా 2024, నవంబర్‌లో అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో పాటుగా ఆ దేశపు మాజీ రక్షణ మంత్రి యోవ్ గల్లాంట్ గాజాలో యుద్ధ నేరాలను పాల్పడ్డారనే అభియోగంపై వారిద్దరిపై అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. కోర్టు తీర్పును గౌరవిస్తామని అనేక దేశాలు చెప్పినప్పటికీ అమెరికా దాన్ని తోసిపుచ్చింది. మరోవైపు గాజాలో కాల్పుల విరమణ కోసం జరుగుతున్న మంతనాల్లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ యంత్రాంగంలోని అధికారులతో పాటుగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌కు చెందిన అధికారులు కూడా చురుకుగా పాల్గొనసాగారు. ఇదిలా సాగుతుండగా డిసెంబర్ రెండవ తేదీన ట్రంప్ సోషల్ మీడియా చేసిన ఓ హెచ్చరిక అంతటా సంచలనం సృష్టించింది. హమాస్ వర్గాల్లో కలవరం పుట్టించింది. ఇంతకు ట్రంప్ చేసిన హెచ్చరిక ఏమిటంటే.. అమెరికా అధ్యక్షుడిగా తాను అధికార పగ్గాలు చేపట్టేలోగా గాజాలో బందీలను విడుదల చేయని పక్షంలో నరకాన్ని చవిచూస్తారు అని.

ఎట్టకేలకు జనవరి 15న మంతనాలు చేస్తున్న వారు ఒక కాల్పుల విరమణ ఒప్పందానికి చేరుకున్నారనే వార్త పాలస్తీనా, ఇజ్రాయెల్ పౌరులకు కొత్త ఊపిరి పోసింది. జనవరి 18న కొందరు మంత్రులు వ్యతిరేకించినప్పటికీ సదరు ఒప్పందానికి ఇజ్రాయెల్ మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది.

విడుదలైనా భావోద్వేగాలకు బందీలే..!

మొదటి దశలో భాగంగా విడుదల ఆ ముగ్గురు కన్నవారికి దూరంగా, కనికరం లేని హమాస్ మిలిటెంట్ల కర్కశ నిర్బంధంలో అత్యంత భారంగా 471 రోజులపాటు బందీలుగా ఉన్నారు. మరికాసేపట్లో స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటారనగా ఆ మాత్రం భాగ్యానికి కూడా నోచుకోని విధంగా వారి పేర్ల జాబితాను ఇజ్రాయెల్‌కు అప్పగించడంలో హమాస్ జాప్యం చేసింది. అయినవారిని చేరుకుంటాము కదా అని ఆశపడుతున్న ముగ్గురు యువతులకు క్షణమొక యుగమైంది. అక్కడ ఇజ్రాయెల్‌లో బందీలుగా విముక్తి పొందిన వారిని మనసారా హత్తుకొని ఆనందబాష్పాలు కురిపించాలని ఎదురు చూస్తున్న వారి కుటుంబ సభ్యులకూ అంతే నిరాశ ఎదురైంది. ఉదయం ఎనిమిదన్నర కాస్త పదకొండున్నర అయ్యింది. మూడు గంటలు ఆలస్యంగా విడుదల చేస్తున్న ముగ్గురు యువతులు పేర్లను హమాస్ సోషల్ మీడియాలో ఉంచింది. ఆ ముగ్గురు 24 ఏళ్ల రోమి గోనెన్, 28 ఏళ్ల ఎమిలీ డమరి, 31 సంవత్సరాల డొరొన్ స్టెయిన్ బ్రెషెర్. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ వచ్చే ఆరు వారాల్లో విడుదల చేయాల్సిన 33 బందీల్లో ఈ ముగ్గురూ ఉన్నారు. సాయుధులైన హమాస్ మిలిటెంట్లు తోడురాగా గుమిగూడిన జనం మధ్య రెడ్ క్రాస్ ప్రతినిధులను ముగ్గురు యువతులు చేరుకున్నారు. అనంతరం ఇజ్రాయెల్‌లో అత్యంత భావోద్వేగ పూరితమైన వాతావరణంలో వారి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ముందుగా అందరికన్నా వయసులో

చిన్నదైన రోమి గోనెన్ విషయానికి వస్తే ఇజ్రాయెల్‌లో క్ఫార్ వెరడిమ్‌లో ఆమె ఉంటోంది. నృత్యమంటే ఆమెకు ఆరో ప్రాణం. అందుకనే 12 ఏళ్ల పాటు నేర్చుకుంది. సొంతంగా నృత్య ప్రదర్శనలు ఇచ్చి, అనతికాలంలోనే నృత్య దర్శకురాలిగా అవత రించింది. అంతలోనే దురదృష్టం వెన్నంటిన ఆ దుర్దినాన నెగెవ్ ఎడారిలో జరుగుతున్న నోవా ఫెస్టివల్‌కు వెళ్లింది. ఫెస్టివల్‌పైకి హమాస్ మిలిటెంట్లు విరుచుకుపడ్డారు. పారిపోవడానికి ప్రయత్నిస్తున్న రోమీని మిలిటెంట్లు చుట్టుముట్టారు. ఆమెను అపహ రించుకుపోయారు. విడుదలైన తర్వాత రోమి అన్న మొదటి మాట ఆనందంతో నర్తించాలని ఉంది అని.

ఇక వెటర్నరీ నర్సుగా పనిచేస్తున్న డొరోన్ సంగతి మరీ దయనీయమైనది. ఆమెను కిబ్బుట్జ్ క్ఫర్ అజాలో ఆమె ఉంటున్న అపార్ట్‌మెంటు నుంచి హమాస్ మిలిటెంట్లు అపహరించారు. మిలిటెంట్ల రాకను పసిగట్టిన ఆమె వాట్సప్ ద్వారా కుటుంబ సభ్యులను, స్నేహితులను కాంటాక్ట్ చేసింది. వాళ్లు నన్ను పట్టుకున్నారు అంటూ ఆమె పంపించిన వాయిస్ మెస్సేజ్ ఆమె నుంచి వచ్చిన చివరి మెస్సేజ్. జంతువుల పట్ల డొరోన్ చూపించే ప్రేమ ఆమెను వెటర్నరీ నర్సుగా మార్చింది. విడుదలైన తర్వాత కుటుంబ సభ్యులను కలుసుకున్న సమయంలో ఆమె పొందిన ఆనందం మాటలకు అందనిది.

బ్రిటిష్ – ఇజ్రాయెల్ జాతీయురాలైన ఎమిలీ డమరీ కూడా డొరోన్ ఉంటున్న ప్రాంతానికి చెందినదే. ఆమెను కూడా హమాస్ మిలిటెంట్లు ఇంట్లో ఉండగా దాడి చేశారు. ఆమె చేతిపైన కాల్చారు. ఆ దాడిలో ఆమె చేతికున్న రెండు వేళ్లు తెగిపోయాయి. ఆదివారం వారి నుంచి విడుదలై నప్పుడు కూడా ఆమె తన అరచేతికి కట్టు కట్టుకొని ఉంది. విడుదలైన తర్వాత తన తల్లిని కలుసుకున్న ప్పుడు ఆనందంతో వస్తున్న కన్నీళ్లను ఎమిలీ ఆపుకోలేకపోయింది. అమ్మను గట్టిగా ఆలింగనం చేసుకుంది. తన సోదరుడితో వీడియో కాల్‌లో మాట్లాడింది. ఇలా విడుదలైన ముగ్గురు యువతులు కూడా తమ విడుదలకు కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

బ్రిటిష్ – ఇజ్రాయెల్ జాతీయురాలైన ఎమిలీ డమరీ కూడా డొరోన్ ఉంటున్న ప్రాంతానికి చెందినదే. ఆమెను కూడా హమాస్ మిలిటెంట్లు ఇంట్లో ఉండగా దాడి చేశారు. ఆమె చేతిపైన కాల్చారు. ఆ దాడిలో ఆమె చేతికున్న రెండు వేళ్లు తెగిపోయాయి. ఆదివారం వారి నుంచి విడుదలై నప్పుడు కూడా ఆమె తన అరచేతికి కట్టు కట్టుకొని ఉంది. విడుదలైన తర్వాత తన తల్లిని కలుసుకున్న ప్పుడు ఆనందంతో వస్తున్న కన్నీళ్లను ఎమిలీ ఆపుకోలేకపోయింది.

కట్టుబడికి ఏదీ పెట్టుబడి?

ఇజ్రాయెల్ పాలకులకు, హమాస్ మిలిటెంట్లకు మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదరడంతో ఏడాదికి పైగా గాజా స్ట్రిప్‌లో శరణార్థి శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ ఉన్న ప్రజలు ఇక వారి సొంత ఇళ్లకు వెళ్లవచ్చనే మాట అంతటా వినిపిస్తోంది. కానీ 15 నెలల పాటు జరిగిన యుద్ధంలో అన్నిరకాలుగా దెబ్బ తిన్న గాజా, తదితర ప్రాంతాలు మరుభూమిని తలపిస్తున్నాయి. హమాస్ మిలిటెంట్లను నామ రూపాల్లేకుండా చేయడానికి ఇజ్రాయెల్ నేలపై నుంచే కాకుండా గగనతలం నుంచి కూడా జరిపిన భీకరదాడిలో అనేక నగరాలు శిథిలాలతో నిండిపోయిన బీదు భూముల్లా మారిపోయాయి. వరుస బాంబులదాడికి నేలమట్టమైపోయిన భవనాల తాలూకు శకలాలు అన్ని దిక్కులకు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. తాటి చెట్టంత నాగళ్లతో తొవ్వించి నట్టుగా ప్రధాన రహదారులు పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయాయి. కీలకమైన తాగునీటి సరఫరా సాక్షాత్తూ భగీరథుడు వచ్చినా కానీ బాగుపడలేనంత దీనావస్థకు చేరుకుంది. ఆస్పత్రుల్లో అనేకం శిథి లాలు బాసి చాలా కాలమైంది. ఇదంతా ఎప్పుడు ఎలా బాగుపడుతుంది అని అడిగితే ఎవ్వరూ బదులివ్వలేని పరిస్థితిలో ఉన్నాయి ఈ నగరాలు. ఉపగ్రహాలు అందించిన సమాచారం మేరకు గాజాలో దాదాపు 69% భవనాలు ధ్వంసమైపోయాయనే ఒక అంచనాకు ఐక్యరాజ్యసమితి – ఐరాస చేరుకుంది. అలా ధ్వంసమైపోయినవాటిలో 2,45,00 పై చిలుకు ఇళ్లు కూడా ఉన్నాయి. యుద్ధం మొదలైన తొలి నాలుగు నెలల్లో ధ్వంసమైపోయిన గాజా 18.5 మిలియన్ డాలర్లు నష్టపోయిందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.

50 మిలియన్ టన్నులకుపైగా శకలాలు గాజాలో పేరుకుపోయాయని ఐరాస పేర్కొంది. కాస్త అటూ ఇటూగా చెప్పాలంటే ఇది గిజా గ్రేట్ పిరమిడ్ సైజుకు పన్నెండింతలు పెద్దగా ఉంటుంది.

100కు పైగా ట్రక్కులు పగలనక రాత్రనక పనిచేసినా కానీ మిలియన్ల టన్నుల కొద్దీ శకలాలను పూర్తిగా లేకుండా చేయడానికి పదిహేనేళ్లు పైనే పడుతుంది. యుద్ధానికి ముందు 23 లక్షల మందికి గూడు లాంటి ఆ చోటులో ప్రస్తుతం కాస్తయినా జాగా లేకుండా పోయింది. అయితే శకలాలను ఎంతో జాగ్రత్తగా తొలగించాలి. ఎందుకంటే వాటిలో పెద్ద మొత్తంలో పేలకుండా మిగిలిపోయిన పేలుడు సామాగ్రి, ఇతర హానికరమైన సామాగ్రితో పాటుగా మానవ అవశేషాలు పోగుపడ్డాయి. వైమానిక దాడుల్లో చనిపోయిన వేలాది ప్రజల మృతదేహాలు భవన శిథిలాల కింద భూస్థాపితమైపోయాయని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. శిథిలాలను తొలగించి ఇళ్లను తిరిగి నిర్మించడానికి బిలియన్ల కొద్దీ డాలర్లు కావాలి. అదే సమయంలో ఇళ్ల నిర్మాణానికి భారీ యంత్రాలను, భవన నిర్మాణ సామాగ్రిని అక్కడికి తరలించాల్సి ఉంటుంది. ఉభయుల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అంటున్నారే కానీ దెబ్బ తిన్న ప్రాంతానికి ప్రభుత్వ ఏర్పాటుపై, పాలకులు ఎవరనే దానిపై అమెరికా నుంచి దోహా దాకా ఏ ఒక్క నేత పెదవి విప్పడం లేదు. గాజాను తిరిగి నిర్మించడానికి దాతల అండ దండలు ఎంతో అవసరం. కానీ ఒక ప్రభుత్వ మంటూ లేని ప్రాంతాన్ని ఆదుకోవడానికి దాతలెవరైనా ముందుకు వస్తారా అంటే ప్రస్తుతానికి చెప్పడం కష్టమే. హమాస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సూచనలు కనుచూపు మేరలో కనిపించడంలేదు. అలాగని హమాస్ అధికారంలో కొనసాగడం ఇజ్రాయెల్‌కు ఏ మాత్రం ఇష్టం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో గాజాను బాగుచేయ డానికి అవసరమైన పెట్టుబడులు సమకూర్చడానికి అంతర్జాతీయ దాతలెవరూ ముందుకు రారు. ఎందుకంటే ఆ ప్రాంతం గడచిన 20 ఏళ్లలో ఐదు యుద్ధాలను రుచి చూసింది కాబట్టి. ఇలాంటి పరిస్థితుల్లో గాజా పౌరులకు శాశ్వత ఆవాసాలుగా శరణార్థి శిబిరాలు మిగిలిపోయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. అదే జరిగినపక్షంలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఏ మాత్రం విలువ ఉండదు.

– జాగృతి డెస్క్

నిజాం పోరాట యోధ గౌరమ్మ అస్తమయం

నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న యోధులలో చివరి వరస కూడా మన మధ్య నుంచి నిష్క్రమించింది. ఖమ్మం జిల్లా అనంతారం గ్రామానికి చెందిన పోరాట యోధురాలు ఇనుకొండ గౌరమ్మ సంక్రాంతి రాత్రి (14-1-2025), ఉత్తరాయణ పుణ్యకాలంలో తుదిశ్వాస విడిచారు. నిండు నూరేళ్ల జీవితం చూసిన గౌరమ్మ చివరిదశలోను ఏ ఆసుపత్రికి వెళ్లే అవసరం లేకుండా, ఏ మందులతో పని లేకుండా, ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా అంతిమశ్వాస విడిచారు.

నిజాం రాజ్యంలో జరిగిన అకృత్యాలకు, రజాకారులకు వ్యతిరేకంగా సాగిన మహత్తర పోరాటంలో భర్త ఇనుకొండ నారాయణతో పాటు ఇనుకొండ గౌరమ్మ భాగస్వాములయ్యారు. తానూ కారం, కొడవలి ధరించి, సాటి స్త్రీలకు కూడా ఇచ్చి గౌరమ్మ గ్రామంలో జరిగిన పోరాటంలో అగ్రభాగాన నిలిచారు. నారాయణ జైలుకు వెళ్లారు. గౌరమ్మది బాగా చిన్న వయసు. అయినప్పటికీ ఆంధ్ర ప్రాంతంలోని పుట్టినింటికి వెళ్లకుండా అనంతారంలోనే ధైర్యంగా నివసిస్తూ, స్వయంగా వంట చేసి జైలులో ఉన్న వారికి అందించారు.

రజాకారులతో పోరాడిన తరంలోని మహిళలలో గౌరమ్మ దాదాపు ఆఖరివారు అనవచ్చు. పది మంది పిల్లలని, ఆస్తిని కాపాడుకుంటూ భర్త ఆశయాన్ని గౌరవిస్తూ జీవించారు. భర్త పోయినప్పటికి ముప్పై సంవత్సరాలు ఆమె స్వగ్రామంలోనే తనదైన శైలిలో జీవించారు.

వృద్ధాప్యంలోనూ నగరాలలో ఉన్న కొడుకుల దగ్గరకు వెళ్లేందుకు అంగీకరించలేదు. అలా అని కూతురు వద్ద ఉండడం కూడా పద్ధతి కాదన్న అభిప్రాయంతో ఊళ్లోనే స్వతంత్రంగా జీవించారు. మెట్టినింటి ఊరిలోనే, భర్త సమాధి పక్కనే తన కట్టెనూ ఉంచాలని చివరిక్షణం దాక గడిపారు. తెలంగాణ పోరాటస్ఫూర్తి చివరివరకు ఆమెలో ప్రతిబింబించింది. జీవితంలో ఆమె ఏనాడూ నైరాశ్యానికి గురి అయినట్టు కనిపించలేదు. కరువు కాటకాల కాలంలో భర్తకీ పిల్లలకీ ఆహారం అందించి తాను పస్తులున్న సంగతి వింటే కళ్లు చెమరుస్తాయి. తన కుటుంబానికి, పరివారానికి, గ్రామానికి తానే పెద్ద దిక్కుగా అందరిని కలుపుకుంటూ జీవించి స్ఫూర్తిదాయకంగ నిలిచారు. భర్తకి తోడుగా కర్తవ్య నిర్వహణ చేయడమే తన శక్తి అని, పరివారమే తన బలమని గౌరమ్మ చెబుతూ ఉండేవారు.

ఆమె జీవనం, మరణం ఈ శ్లోకాన్ని గుర్తుకు తెస్తాయి:

"అనాయాసేన మరణం
వైదైన్యంచ జీవనం
అంత్యకాలే తవాసానిధ్యం
దేహిమే పరమేశ్వర"

–ప్రొఫెసర్ ఇనుకొండ లక్ష్మి
(ఇనుకొండ గౌరమ్మ కోడలు)

మాధవ సేవాసమితి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...

కరీంనగర్ : మాధవ సేవాసమితి ఆధ్వర్యంలో జనవరి 19న కరీంనగర్‌లోని, వడ్డెర బస్తీలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఆయా బస్తీలలోని ప్రజలు భారీగా తరలివచ్చి ఈ వైద్యసేవలను వినియోగించుకున్నారు. ఈ శిబిరంలో కరీంనగర్ ప్రముఖ వైద్యులు, విభాగ్ సహ సంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులుతోబాటు, ఇతర ప్రముఖ వైద్యులు, వారి సహాయకులు పాల్గొన్నారు.

శిబిరంలో రక్త పరీక్షలు నిర్వహించి, మధుమేహం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. రక్త నమూనా సేకరించకుండానే హిమోగ్లోబిన్ పరిణామములు తెలియజేసే ఒక కొత్త పరికరంతో వివరాలు తెలియజేయడంతోపాటు, బస్తీలో అనారోగ్యంతో బాధపడుతున్న 128 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి, మందులు కూడా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బస్తీ ప్రజలను ఉద్దేశించి డాక్టర్ ఎల్. శేషాశైలజ ప్రసంగిస్తూ ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ కనబరచకుండా, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్యుల సలహాలు, సూచనల మేరకు జీవితాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. ఈ శిబిరంలో కమిటీ అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి జి.మహేశ్వర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్‌తో పాటు సభ్యులందరు పాల్గొన్నారు. ★

రేడియో

ఆకాశవాణి. తెలుగు వార్తా విభాగం. జోళెపాళెం మంగమ్మ. న్యూస్ రీడర్. 'వార్తలు చదువుతున్నది...' అంటూ ఎంతోమంది శ్రోతలకు వినిపించిన స్వరం. ఇప్పుడు ఆమె జీవించి ఉంటే శత వసంతాలు. రేడియో ప్రసిద్ధురాలిగానే కాదు...సాహిత్య, సామాజిక రంగాల్లోనూ ప్రవీణురాలు. తన ఇంటిపేరు జోలెపాళ్యం, జోలెపాలెం, జోలెపాళెం అని వలు రీతుల్లో 'వినవస్తుంటే' చిరునవ్వుతో స్పందించేవారు. 'నేను రేడియో మంగమ్మని' అంటుండేవారు. ఆ మాటల్లో వినమ్రత, సహనశీలత.అప్పట్లో దేశ రాజధాని నుంచి వార్తలు చదివిన సుప్రసిద్ధులలో ఒకరు. తెలుగు అకాడమీ నుంచి ఉగాది పురస్కృతి విజేత.జనన, మరణాలు రెండూ చిత్తూరు జిల్లా మదనపల్లెలో! ఆ జీవన ప్రస్థానం ఎన్ని మలుపులు తిరిగిందంటే...

మంగమ్మది వ్యవసాయ కుటుంబం. ఆమెకి మాత్రం చదువంటే ఎంతో ఇష్టం. మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ (బీటీ) కళాశాలలో చదివార. అనీబిసెంట్ బ్రహ్మజ్ఞానవాది. మేటి రచయిత్రి, దీటైన వక్త. అసలు పేరు అనీ, బిసెంట్‌ను పెళ్లాడి అనీబిసెంట్ అయ్యారు. పరిణామాల పర్యవసానంగా దివ్యజ్ఞాన సమాజ సభ్యురాలయ్యారు. ఆ పనుల్లో భాగంగానే లండన్ ప్రాంతం నుంచి మన దేశానికి వచ్చి, కేంద్రీయ హిందూ కళాశాల స్థాపనకు దోహదకారిగా నిలిచారు. నాడు 'న్యూ ఇండియా' పత్రిక సహ స్థాపకురాలు. ఆమె జాతీయవాద భావాలకు, జీవిత ఆదర్శాలకు ప్రభావితులయ్యారు మంగమ్మ. అందుకే బి.టి.కాలేజీలో డిగ్రీ చేశారు. పీజీ, బీఎడ్ తర్వాత ఢిల్లీలో డాక్టరేట్ సాధించారు.

విద్యాసంబంధ పరిశోధన చేస్తున్నపుడే, ఆ ప్రక్రియ మీద అనురక్తి పెరిగి ఇతర రంగాలకు విస్తరించింది. తెలుగుతోపాటు తమిళ, హిందీ భాషాంశాల మీదా మక్కువ పెంచుకున్నారు. ప్రత్యేకించి, పద ఉచ్చారణ గురించి. ఆంగ్లం, ఫ్రెంచి భాషల లోతుపాతులు తెలుసుకునేందుకు ప్రాచీన గ్రంథాలెన్నింటినీ సమగ్ర అధ్యయనం చేశారు.

పదాలు, పదబంధాలు, వాక్యాలు, వాటి నిర్మాణ రీతుల పరంగా ఎంతో తెలుసుకున్నారు. తెలుసుకున్నవాటిని ఇతరులకూ వివరించారు. కొంతకాలం బోధన సాగించారామె.

మూలపదాలు, వ్యాకరణం, విశేషణాలను విశ్లేషించే పని చేపట్టారు.మాటను పలికే విధానంలోనే అందం ఉంటుందని, ఉండాలనీ ఆమె నిశ్చిత అభిప్రాయం. అందుకు వీలుగా ఉపన్యాసంపైన చూపు సారించారు. ఆకాశవాణిలో చేరడానికి ముందు, ఆ తర్వాత కూడా బోధన వ్యాసంగానికే సమధిక ప్రాధాన్యమిచ్చారు.

నేషనల్ ఆర్కీవ్స్, లిఖితపత్రాలు / దస్తావేజులు, అలనాటి పద సంపదను భద్రపరిచే స్థలం. సరిగ్గా అదే ప్రాంగణంలో కొన్ని వేలగంటలు గడిపారామె. ఆ పత్రాలను చూస్తూ, చదువుతూ, అవగతం చేసుకుంటూ, విశిష్టతలను తన డైరీలో రాసుకుంటూ.

ప్రాచ్య లిఖిత భాండాగారం అంటే మాటలా? పురాతన వైభవమంతా అక్కడే కదా ఉంటుందీ! భారత రాజధానిలోనిది అతి పెద్ద వ్యవస్థ. ఆ సేవలన్నింటినీ చక్కగా వినియోగించుకున్నారు మంగమ్మ.

ఏ పదాన్ని ఎలా పలకాలో అలాగే పలికేవారు. అందులో ఒడుపు, సొగసు ప్రతిఫలించేది. వాక్యాన్ని ఎలా ఆరంభించి, కొనసాగించి, ముగించాలో ఆమెకు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదు.

ఉచ్చారణకు భావోద్వేగాల జోడింపువైనాన్నీ ఆ గొంతు విని తెలుసుకోవాలి ఎవరైనా! ఇంతటి ప్రతిభ, దక్షత 'వార్తల చదువరి'గా ఆమె స్థానాన్ని సుస్థిరం చేసింది.

తెలుగు భాషలో ముద్రితమైన తొలి పుస్తకాలపైనే దృష్టి. ముద్రణ రంగం గురించిన ప్రత్యేక అభిరుచి. ఈ అన్నింటికీ జోడుగా దేశభక్తి, సాహసిక రీతి. ఆమెలో మరో విభిన్న కోణమూ ఉండేది. భారత రాజ్యాంగం, శాసనసభకు సంబంధించి. పార్లమెంటు సభ్యుల భావవ్యక్తీకరణ హక్కు గురించి వివరాలెన్నింటినో సమీకరించేవారు. హక్కులు, బాధ్యతలు, నిర్దేశక నియమాలు,ఆదేశిక సూత్రాలు.... ఈ పదాల మధ్య ఉండే చిన్నపాటి అంతరాల గురించీ ఎంపీలను ఆసక్తిగా అడిగి తెలుసుకునేవారు. ఆ తెలుసుకున్నవాటి ఆధారంగా వ్యాసరచనలు, సమీక్షలు చేయడం ఇంకో ఇష్టమైన పని.

విద్య, సారస్వతం, పాలన, రాజకీయం–ఈ నాలుగు రంగాలవారికీ మాటల మూటలే ఆస్తులు. ఏది ఎప్పుడూ ఎలా మాట్లాడాలో ఎంత

'మంగమ్మ'!

వార్తలు చదవడం, చరిత్ర అంశాల్ని పరిశోధించి వెలుగులోకి తేవడం. వీటిని సరిసమాన స్థాయిలో నిర్వర్తించినందుకే మంగమ్మ చిరయశస్వి! ఆమె కథకురాలు. 'స్టేషనుకు రండి' శీర్షికలోనూ 'రేడియో స్టేషను' అనే అర్థం స్ఫురిస్తోంది కదూ! అదీ ఆకాశవాణికి, మంగమ్మకీ ఉన్న అవినావభావ అనుబంధం!

బాగా తెలిసి ఉంటే అంత ఉన్నతంగా ఉంటుంది వర్తమానమైనా, భవిష్యత్తు అయినా. ఆమె ఆ మాటే అంటుండేవారు తరచూ.

అనేక సంత్సరాలుగా వార్తలు ఎడిట్ చేస్తూ, న్యూస్ రీడర్‌గా అనేక ప్రయోగాలు చేశారు.పుస్తకాలు రాయడం,వార్తలు చదవడంలో మీకు అభిమాన పాత్రమైనది ఏది? అన్న విలేకరుల ప్రశ్నకు....'రాత, పఠనం – వీటి ఐక్యవేదిక ఆకాశవాణి. దశాబ్దాల చరిత అది. తెలుగు ప్రసారాలు మొదలయ్యాక ఎన్నెన్నో ఘన పరిణామాలు చోటు చేసుకున్నాయి. వీటిల్లో వార్తలకు ఎంతో విశిష్ట స్థానం కాబట్టే నాకు ఆకాశవాణిలో పని చేయడమే ఎంతైనా ఇష్టం. ఎంతో రాయవచ్చు. ఎంతైనా చదవవచ్చు. అయితే ఆ రాతలో అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. వార్తలను చదవడంలో ఎప్పటికప్పుడు అప్రమత్తత వహించాల్సిందే. ఇవన్నీ వరాలుగా లభించాయి నాకు. అదృష్టశాలినని నాకు నేనే అనుకుంటాను. న్యూస్‌రీడర్ బాధ్యతలను అత్యంత పవిత్రంగా భావిస్తాను. నా సహచర వనితా మణులూ ఎందరో ఉన్నారు. కానీ, కాలక్రమణికలో ముందు వరసన చోటు కలగడం నా భాగ్యం' అని వినయపూర్వక సమాధానమిచ్చారు.

రోజువారీ కార్యక్రమ సరళి ఎలా ఉండేదో ఆ కళాకారిణి మాటల్లోనే –

'వార్తాప్రసారం తెల్లవారు జామున ఏడుగంటలకే మొదలయ్యేది. అందుకు కొన్ని గంటల ముందు నుంచీ సంసిద్ధ కావాలి. చాలా ముందుగా నిద్రలేచి ఏఐఆర్‌కి చేరేదాన్ని. అప్పటికే వచ్చి ఉన్న సమాచారాన్ని క్రోడీకరించుకోవటం అసలు పని. అదంతా కాగానే, వార్తాంశాలుగా రాసుకోవడం ప్రారంభమయ్యేది. ఆ వెంటనే న్యూస్ స్టూడియోలో రీడింగ్. అది కొన్ని నిమిషాల్లో పూర్తయ్యేది. అంటే – మొత్తం సంసిద్ధత అంతా 'పావుగంట అయినా ఉండని రీడింగ్' డ్యూటీ కోసమే!

అటు తర్వాత....

కొన్ని గంటల వరకు వ్యవధి లభించేది. మళ్లీ నిర్ణీత సమయానికి వార్తల చదువరి బాధ్యత! ఆలోగా పుస్తక పఠనం. చదవడం అంటే యథాలాపంగా కాదు. రికార్డులు, గణాంకాలు, మూలసమాచారాన్ని ఒక చోటకు తెచ్చుకోవడం. మనకుగా మనం చదువుకోవడం వేరు. వార్తలుగా గుది గుచ్చి శ్రోతలకు అందించడమనేది అదొక తీరు. వీటి మధ్య సమతుల్యం, అన్వయం కోసం శ్రమించేదాన్ని. అయితే అదంతా శ్రమగా అనిపించేది కాదు. ఇష్టంతో చేసింది కనుక సహజ సిద్ధంగానే ఉంటుండేది.

ఎప్పుడూ నూతనత్వం కోసం ప్రయత్నించాను. స్వరం, హెచ్చుతగ్గులు, భావ ప్రకటన, ఉచ్చరించే పద్ధతి, సమయాన్నీ సందర్భాన్నీ అనుసరించి మెలగడం... ఇవన్నీ ఆకాశవాణి నుంచే నేర్చుకున్నాను. ఎప్పుడు ఎంత చిన్న అవకాశం లభించినా, నా అడుగులు ప్రాచీన పత్రాల కేంద్రంవైపు పడేవి. స్టేషన్‌లో సాధన. భాండాగారంలో శోధన. వీటితో రోజులు పరుగులు తీసేవి. ఆ పరుగులో నేను అలిసిందంటూ లేదు. ఎప్పటికప్పుడే ఉత్తేజం పొందాను. నా సంతోషం. సంతృప్తీ ఇదే. వృత్తి, ప్రవృత్తి ఒక్కటై నన్ను నడిపించాయి.'

అధ్యయనంలో 'నోట్సు' రాసుకోవడం ఆమెలోని మరొక విశేషాంశం. అలా ఎన్నెన్నో నోట్సులు, ఫైల్సు, చుట్టూ ఉండేవి. ఒక్కమాటలో చెప్పాలంటే – నిబద్ధత.కేంద్ర సమాచార శాఖలో విధులు. విదేశాంగ విభాగంలో కర్తవ్యాలు. రెడ్‌క్రాస్ సొసైటీలో బాధ్యతలు. చరిత్ర అధ్యయన సంస్థలో భాగస్వామ్య పనులు. ఇవన్నీ ఆమె జీవిత అనుభవాలు.

విద్యారంగ సమున్నతికి ట్రస్టు స్థాపించి ఆధ్వర్యం వహించారు. గ్రామీణ అభివృద్ధి సంస్థకు అధ్యక్షురాలిగా వ్యవహరించారు. న్యాయసేవలు అందించే లోక్ అదాలత్‌లో సైతం తనవంతు సహాయాలు అందించారు.ప్రయోగాత్మక విద్యాకేంద్రం ఉపాధ్యాయ శిక్షణ వ్యవస్థల్లోనూ ఆమెది నిరుపమాన సేవ. ప్రతిఫలాన్ని ఎంత మాత్రమూ ఆశించని తత్వం.

ఫిబ్రవరి 01, 2017న ఆమె వెళ్లిపోయారు. స్వరాన్ని వరంగా మిగిల్చి! అందరి మనసులోనూ ఇప్పటికీ శాశ్వతంగా నిలిచే ఉన్నారు. ముఖ్యంగా 1960 ప్రాంతాల రేడియో శ్రోతలందరికీ!

వార్తలు చదవడం, చరిత్ర అంశాల్ని పరిశోధించి వెలుగులోకి తేవడం. వీటిని సరిసమాన స్థాయిలో నిర్వర్తించినందుకే మంగమ్మ చిరయశస్వి! ఆమె కథకురాలు. 'స్టేషనుకు రండి' శీర్షికలోనూ 'రేడియో స్టేషను' అనే అర్థం స్ఫురిస్తోంది కదూ! అదీ ఆకాశవాణికి, మంగమ్మకీ ఉన్న అవినావభావ అనుబంధం!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

ఇది పరీక్షా

ఫిబ్రవరి, మార్చి భారత విద్యార్థులందరికీ పరీక్షా సమయం. ఆ రెండు నెలలను వార్షిక పరీక్షల సీజన్‌గా పరిగణిస్తారు. మార్కులు, ర్యాంకుల వేటలో విద్యార్థినీవిద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యాలు తమ తమ కృషిని ముమ్మరం చేస్తారు. ఏ వయసులో అయినా పరీక్ష అంటేనే ఒక రకమైన ఒత్తిడికి గురి చేస్తుంది. మంచి ఫలితాలు సాధించాలనే ఆశావహ మానసిక ఒత్తిడి లేదా పాజిటివ్ స్ట్రెస్ ఉన్న యువత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందుతారు. పరీక్షలకు తయారవుతున్న విద్యార్థులు అతిగా ఆలోచిస్తూ, ఏమవుతుందో అనే అనవసర ఆందోళనలు, తీవ్రమైన ప్రతికూల ఒత్తిడులు ఫలితాలను తారుమారు చేస్తాయని తెలుసుకోవాలి.

తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రభావం కూడా విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని పెంచుతుందని గమనించాలి. పరీక్షల్లో తాహతుకు మించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న యువతలో 'పరీక్షల ఆందోళన' తారస్థాయికి చేరి ఫలితాలను మరింత ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. గత పరీక్షల్లో పొందిన మార్కులు లేదా ర్యాంకుల కంటే కొంతైనా మెరుగైన ఫలితాలను సాధించాలనే ఆచరణయోగ్య లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. మన శక్తి సామర్థ్యాలకు మించి మార్కులు లేదా ర్యాంకులు రావాలని ఆశపడడం వల్ల మన చదువులపై ప్రతికూల ప్రభావాలు పడడంతో పాటు గతం కన్న తక్కువ స్థాయిలో ఫలితాలు వస్తాయి.

ఆందోళనల లక్షణాలు

పరీక్షలు అనవసర ఆందోళనలు మన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారితీస్తాయి. తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురి కావడం సాధారణంగా జరుగుతుంది. ప్రతికూల ఒత్తిడి పెరిగిన యువతలో ఏకాగ్రత సడలడం, ఆందోళనలు పెరిగి ఎక్కువ సమయం చదవకపోవడం జరుగుతుంది. పరీక్షలంటే భయం పెరిగిన యువతలో శారీరకంగా అతిగా చెమటలు పట్టడం, వాంతులు, జీర్ణ సంబంధ సమస్యలు, గుండె వేగం పెరగడం, శ్వాస మందగించడం, తల నొప్పి, కోపం పెరగడం, అధిక బీపీ, ప్రతికూల ఆలోచనలు వెంటాడడం, భయ దాడి (పానిక్ అటాక్) లాంటి అవలక్షణాలు కనిపిస్తాయి. భావోద్వేగ ఆందోళన వల్ల అభద్రతా భావం, తన శక్తి మీద నమ్మకం తగ్గడం, నిస్సహాయ స్థితి, ఏదో తెలియని లోపం వెంటాడడం, ప్రతికూల స్వయం భావనలు, అనవసర ఆలోచనలు వెంటాడడం, నిరాశ నిస్పృహలు మేలుకొనడం లాంటి మానసిక ప్రతికూల లక్షణాలు బయటపడతాయి. వీటికి తోడుగా ఏకాగ్రతకు భంగం కలగడం, చంచలత్వం, వాయిదా వేసే ప్రవృత్తి పెరగడం, ఇతర సహచరులతో అనవసరంగా పోల్చుకోవడం, నిద్ర లేమి సమస్యలు సాధారణంగా కనిపిస్తుంది.

ఒత్తిడిని జయించడం ఎలా?

కొన్ని జాగ్రత్తల ద్వారా మనం ఒత్తిడిని జయించే అవకాశం ఉంది.

- రాబోయే పరీక్షలకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకొని చదవడం ప్రారంభించాలి. పరీక్షా ఫలితాల పట్ల అనవసర ఆలోచనలు మన ఏకాగ్రతను మింగేస్తాయి. దీనిని అధిగమించాలి.
- సబ్జెక్టుల వారీగా ప్రణాళికలు రాసుకొని ప్రాధాన్యతాక్రమంలో చదవడం మంచిది. చదివిన పాఠాలు ఎంతవరకు గుర్తు ఉన్నాయో తెలుసుకొనడానికి స్వయం పరీక్షలు రాయాలి.
- చదువుతున్న సమయంలో గంట లేదా రెండు గంటకు ఒకసారి స్వల్ప విరామం తీసుకోవడం, దీర్ఘ శ్వాసలు తీసుకోవడం ఏకాగ్రతను మెరుగు పరుస్తాయి.
- గత పరీక్షలో పొందిన మార్కుల కన్న ఎక్కువ రావాలనే లక్ష్యాలు మంచి ఫలితాలను ఇస్తాయి. నిన్నటి కన్న నేడు మెరుగైతే మనం ప్రగతి బాటన నడిచినట్లే అని నమ్మాలి. మన మీద మనకు నమ్మకం ఉండాలి.
- మనం చదివే చదువుపై అనవసర ప్రతికూల ఆలోచనలకు స్వస్తి పలకాలి. నా శక్తివంచన మేరకు చదువుతున్నాను, నేను మంచి ఫలితాలను సాధించగలను, నేను అనుకున్న ఫలితాలు పొందకపోయినా రానున్న పరీక్షల్లో మెరుగు పరుచుకోగలనులాంటి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఆశావహ ఆలోచనలు మన ప్రతిభను పెంచుతాయి.
- దినచర్యను నిర్ణయించుకొని, మధ్య మధ్య పాలు లేదా పళ్లరసం వంటివి తాగుతూ మానసిక ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి. చక్కెర అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండండి.
- చదవడాన్ని వాయిదా వేయవద్దు.
- మధ్య మధ్య ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి.
- చదువుతున్న పాఠంలోని ముఖ్య అంశాలను అండర్‌లైన్ చేసుకోవడం మంచిది. గ్రాఫ్‌లు, లెక్కలు, డయాగ్రమ్స్, సూత్రాలు, సమీకరణాలు లాంటి అంశాలను చదివే సందర్భంలో రాసుకుంటూ చదవడం మంచిది. ఒకసారి రాస్తే పది సార్లు చదివినట్లే అని తెలుసుకోవాలి.

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

✎ కఠినమైన అంశాలంటూ పక్కన పెట్టడం మంచిది కాదు. ప్రతిరోజు కొన్ని నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించండి.

✎ అవసరమని భావించినపుడు మీకు ఇష్టమైన టీచర్ లేదా సలహాదారుతో మాట్లాడండి.

పరీక్ష రోజు, తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు

పరీక్ష రోజున కనీసం 15-30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి చేరే విధంగా ప్రణాళిక వేసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు అతిగా తినడం మంచిది కాదు. ప్రోటీన్లు అధికంగా ఉన్న నట్స్, గింజలు, చేపలు లాంటి ఆహారం పరిమితంగా తీసుకొండి.

అవసరమనించినపుడు కొద్దిపాటి నీరు తాగండి. పరీక్షకు ముందురోజు సమయానికి నిద్రపోవాలి. సమయానికి చేరలేమేమో అనే ఆందోళనలు మన ఏకాగ్రతకు భంగం కలిగిస్తాయి. పరీక్ష హాలుకు తీసుకుపోవలసిన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్‌లు, ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష హాల్‌లోకి అనుమతించరని గుర్తుంచుకోవాలి. పరీక్ష హాల్‌లో ఒత్తిడి పెరిగినట్లు అనిపిస్తే ఒకటి రెండు నిమిషాలు కళ్లు మూసుకొని, నిశ్శబ్దం పాటించి, దీర్ఘశ్వాసలు కొన్ని తీసుకొని వదలడం చేసిన తర్వాత మళ్లీ రాయడం మొదలు పెట్టండి.

సమాధానాలు రాస్తున్నపుడు సమయపాలన పాటించండి. చివరి నిమిషాల్లో ఆందోళనలు పెరిగే పనులు చేయవద్దు. పరీక్షల్లో రాసేటప్పుడు ఇతర సహచరుల

వైపు చూడవద్దు. మార్కులను బట్టి ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో నిర్ణయించు కొండి. కనీసం 10-15 నిమిషాల ముందు రాయడం పూర్తి చేసి, ఏం రాశామో, ఎలా రాశామో పేపర్‌ను తిరగేసి పరిశీలించండి. ఒకటి రెండు చిన్న ప్రశ్నలకు సమాధానాలు సరిగ్గా రాయకపోయినా దాని గురించి అనవసర ఆందోళన చెందితే రాబోయేపరీక్షలపై దాని ప్రతికూల ప్రభావం పడుతుందని మరువరాదు. నీపై నీకు నియంత్రణ ఉండే విధంగా చూసుకోవాలి. పరీక్ష పూర్తి అయిన తర్వాత ఎలా రాశామో అంచనా వేయవచ్చుగాని, అతిగా దాని గూర్చి ఆలోచించవద్దు.

తల్లితండ్రుల పాత్ర

పరీక్షల పట్ల ఆశావహ ఆలోచనలు మెరుగైన ఫలితాలను అందిస్తాయని, నేను బాగా రాయగలను, ఉత్తమ ఫలితాలను సాధించగలను అనే ఆలోచనలు మన ప్రతిభకు ఊతం ఇస్తాయి. శక్తివంచన మేరకు కృషి చేయడం, పరీక్షలను చక్కగా రాయడం, ఫలితాల పట్ల ముందే అతిగా ఆశలు పెట్టుకోవడం మానండి. ఆత్మవిశ్వాసం పెంచే విధంగా మన మీద మనకు నమ్మకం కలిగి ఉండాలి. తల్లితండ్రులు పిల్లలను అనవసర ఆందోళనలకు గురి చేయవద్దు. శక్తికి మించిన భారాన్ని మోపవద్దు. సమతుల ఆహారం ఇవ్వండి. ఇతర పిల్లలతో పోల్చడం మానేయండి. ప్రేరణాత్మక వాతావరణం కల్పించండి. మార్కులు అతిగా రావాలని ఇబ్బంది పెట్టకండి. ఉత్తమ పుస్తకాలు, చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత, ఏకాగ్రత పెంచే సౌకర్యాల కల్పన చేయడం మరువరాదు. మన పిల్లల శక్తిసామర్థ్యాలను తెలుసుకొని వారికి మార్గనిర్దేశనం చేయడండి.

పరీక్షలు అంటే బ్రహ్మ విద్య కాదని, నీ జ్ఞాపక శక్తికి ఒక పరీక్ష అని, దానితోనే జీవితం ముడిపడి ఉందనే భావనలను చెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసుకోవాలి. పరీక్షలే జీవితం కాదని, జీవితంలో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరిపోద్దాం. వారి ఎదుగుదలకు మన చేయూతను అందిద్దాం. ★

ప్రమాణం

ఉన్నత విద్యను కాపాడుకుందాం!

సమాజంలో వచ్చే మార్పులను, దాని అవసరాలను ముందే గ్రహించి దిశా నిర్దేశం చెయ్యాల్సిన బాధ్యత విశ్వ విద్యాలయాలదే. భవిష్యత్తులో విశ్వమానవాళికి ఉపయోగపడే వివిధ శాస్త్రాలను, ఆయా విభాగాలను ఏర్పాటు చేసి తద్వారా మానవ వనరులను సమకూర్చడంలో యూనివర్సిటీల పాత్ర శ్లాఘనీయం. ఉదాహరణకు, ఆంధ్ర యూనివర్సిటీలోని వాతావరణ శాస్త్ర విభాగం. ఇది భారతదేశంలో మొట్ట మొదటగా స్థాపించిన విభాగం. అనేకమంది ప్రవీణులను ప్రపంచానికి అందించిన ఘనత ఉంది.

యూనివర్సిటీలు సమాజానికి విజ్ఞాన కేంద్రాలుగా విరాజిల్లిన చరిత్ర మన తెలుగు రాష్ట్రాలలో ఉంది. మన యూనివర్సిటీలకు ఇంకొక కోణం కూడా ఉంది. అనేక మంది విద్యార్థి నాయకులను సమాజానికి అందించిన చరిత్ర కూడా వాటికి ఉంది. అనేక సందర్భాలలో, యూనివర్సిటీ విద్యార్థులు, కేవలం తమ సమస్యలకు పరిమితం కాకుండా, ప్రజా సమస్యలను తమపై వేసుకొని వాటిని సాధించిన దాఖలాలు చాలా ఉన్నాయి. జై ఆంధ్ర, ప్రత్యేక తెలంగాణ, అంతకు ముందు గుజరాత్‌లో విద్యార్థుల ఉద్యమం ఇలా ఎన్నో సిద్ధాంతపరమైన సమస్యలకు పరిష్కారం చూపించింది విద్యార్థి ఉద్యమాలే. చదువుకోసం వస్తున్న అనేక మంది విద్యార్థుల ఆర్థిక స్థితిగతులు, వారి వారి ప్రాంతీయ సమస్యలను అధ్యయనం చేసుకొంటూ, ఒక మంచి నేతగా ఆవిర్భవించే అవకాశం యూనివర్సిటీ విద్యార్థులకు ఉండేది. ఉదాహరణకు, అనేక ప్రభుత్వ యూనివర్సిటీలలో మనకు, ఒక మెరిట్ విద్యార్థి, ఒక పేద విద్యార్థి, ఒక దివ్యాంగ విద్యార్థి, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థి, ఇలా ఎంతోమంది తారస పడతారు. వీరిలో ఒకరు, మరొకరికి ప్రేరణగా నిలబడతారు కూడా. ఒక సగటు విద్యార్థి, వీరందరినీ చూసి, తనకు ఎన్ని సమస్యలున్నా, వాటిని మానసికంగా అధిగమించి చదువుకొని సమాజంలో ఎదగాలనే తృష్ణ కచ్చితంగా మనకు కనపడుతుంది. ఇలా యూనివర్సిటీలు మనకు, మానసిక వ్యక్తిత్వ వికాస కేంద్రాలుగా కూడా పనిచేశాయి. ఇక యూనివర్సిటీలలో అధ్యాపకులను చూస్తే, మనం కూడా అంతటివాళ్లం అవ్వాలనే ఆశలు ఉండేవి. బోధన పట్ల నిబద్ధత, ఒక సార్వజనీన విషయాన్ని కొత్త కోణంలో విశదీకరించగలిగే సామర్థ్యం వాళ్లకే సొంతం. తమ పిల్లలకన్నా, తాను పాఠం చెప్పే విద్యార్థులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామనే అధ్యాపకులు ఆ రోజుల్లో కోకొల్లలు. అప్పటి స్వర్ణయుగం నుండి, ఇప్పుడు యూనివర్సిటీలు చాలా దయనీయ పరిస్థితులలో

దర్శనమిస్తున్నాయి. ప్రేరణ, విజ్ఞానం విషయాలు పక్కనపెడితే, కుళ్లు రాజకీయాలకు కేంద్రాలుగా మారిపోయాయి.

భారత ప్రభుత్వ సమాచారం 2020-21 నాటికి భారతదేశంలో 1113 యూనివర్సిటీ, ఆస్థాయి విద్యా సంస్థలు ఉన్నాయి. అందులో, ఆంధ్రప్రదేశ్‌లో 23 రాష్ట్ర ప్రభుత్వ, 7 ప్రైవేటు యూనివర్సిటీలున్నాయి. తెలంగాణలో 17 రాష్ట్ర ప్రభుత్వ, మరి కొన్ని ప్రైవేటు యూనివర్సిటీలున్నాయి. ఈ యూనివర్సిటీలకు అనుబంధంగా వందల ప్రైవేట్ ఇంజ నీరింగ్ విద్యా సంస్థలున్నాయి. పైన పేర్కొన్న అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల కొరత, ఉన్న అధ్యాపకుల్లో నైరాశ్యత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. తాత్కాలిక నియామకాలతో వచ్చిన అధ్యాపకులతో నడిపిస్తున్న యూనివర్సిటీలు ఎన్నెన్నో. ఉన్న కొద్దిమంది అధ్యాపకుల్లో, పరిశోధనలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లకు ప్రతిపాదనలు పంపడంలోను వేగం గణనీయంగా తగ్గటం ప్రస్ఫుటం అవుతోంది. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేంవర్క్ (NIRF) 2024 ఓవరాల్ ర్యాంకింగ్‌లలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ఆంధ్ర యూనివర్సిటీకి మాత్రమే 41వ ర్యాంకింగ్, ప్రైవేట్ యూనివర్సిటీ కేఎల్‌కు 40 వ ర్యాంక్ దక్కాయి. భారత ప్రభుత్వం, ఇటీవలే మొదలు పెట్టిన అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ANIRF) నుండి పార్ట్‌నర్‌షిప్స్ ఫర్ యాక్సిలరేటెడ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ (PAIR) అనే స్కీం కింద రూ. 100 కోట్లు వరకు నిధిని ప్రకటించింది. అయితే ఇందుకు దేశంలోని కొన్ని యూనివర్సిటీలకు హబ్ ఇనిస్టిట్యూషన్ హోదా NIRF ర్యాంకింగ్ ద్వారా కల్పించింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్క రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీ లేకపోవడం శోచనీయం. ఈ హబ్ ఇనిస్టిట్యూషన్స్ జాబితాలో తమిళనాడుకి చెందిన వీఐటీ, కేరళకు చెందిన అమృత విశ్వవిద్యాలయాలు ఉండటం గమనార్హం.

ఇక్కడ మనం ప్రైవేట్ యూనివర్సిటీల పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఈ యూనివర్సిటీల ర్యాంకింగ్ ప్రక్రియలో అవలంబిస్తున్న వివిధ రకాల వ్యూహాలు వారిని ముందుకు నడిపిస్తున్నాయి. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల నిబద్ధత, పనితీరు ప్రసంశనీయం. ఈ ప్రైవేట్ సంస్థల్లో, రకరకాల సమస్యలు; అంటే ఉద్యోగుల జీత భత్యాలు, పనివేళలు, అధికార దుర్వినియోగం ఉన్నప్పటికీ, ఈ యూనివర్సిటీలు దేశంలోని విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా, వారు అనుసరించే పద్ధతులు, క్యాంపస్ నియామకాలు పిల్లలను అక్కడే చేర్పించాలనే ఆసక్తిని తల్లిదండ్రులలో పెంచుతున్నాయి. ఇదే తరుణంలో భారతదేశం, ప్రపంచీకరణలో భాగంగా ప్రపంచంలోని విశ్వ విద్యా లయాలను, మనదేశంలో స్థాపించటానికి ఆహ్వానం పలుకుతోంది. ఈ పోటీతత్వ వాతావరణంలో నిలదొక్కుకోవాలంటే మన రాష్ట్ర విశ్వవి ద్యాలయా లను సన్నద్ధం చెయ్యాల్సిన అగత్యం ఉంది.

రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలంటే, ఏళ్లకొద్దీ, ఖాళీగా ఉన్న అధ్యాపకుల ఉద్యోగాలను, నిపుణులైన వారితో భర్తీ చెయ్యాలి. ఈ ప్రయత్నం, మన ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు జరిగినప్పటికీ, అది సఫలీకృతం కాలేదు. జాతీయ ర్యాంకింగ్ విధానానికి అవసరమైన అన్ని విభాగాలు- టీచింగ్, రీసెర్చ్, గ్రాడ్యుయేషన్ అవుట్‌కమ్, ఇంకా అవుట్ రీచ్‌లలో పరిపూర్ణమైన గణాంకాల కోసం పనిచేయటం లాంటివి వేగ వంతంగా జరగాలి. అధ్యాపక-విద్యార్థి నిష్పత్తి, వినూత్నమైన బోధనా పద్ధతులు, అర్హత ఉన్న అధ్యాపకులు, పరిశోధన విద్యార్థుల నియామకాలు, రీసెర్చ్ పబ్లికేషన్స్, పేటెంట్లు, ప్రాజెక్టులు, దివ్యాంగ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, ఇవన్నీ ర్యాంకింగ్‌కి అవసరమయ్యే విషయాలే. ముఖ్యంగా యూనివర్సిటీ లలో, క్యాంపస్ నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించి, దానికి విద్యార్థులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం ఇచ్చే ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి, క్యాంపస్ లోని ఎక్కువమంది విద్యార్థులు దానిని వినియోగించుకునేలా చెయ్యాలి. ప్రతి యూనివర్సిటీలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, వాటికి తగ్గ తర్ఫీదు విద్యార్థులకు ఇవ్వాలి. ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థలను తరచూ మానిటర్ చేసే విధానాన్ని తీసుకురావాలి. ప్రైవేట్ యూనివర్సిటీలలో, ఉద్యోగుల శ్రమ దోపిడీ, అధికార దుర్వినియోగం, విద్యార్థులపై అనవసర నియమాలు, క్రమశిక్షణ పేరుతో మితిమీరిన సుంకాలను విధించకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా, ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థల్లో, అధ్యాపకుల జీతాలను క్రమబద్ధీకరణ చేయాల్సిన అవరం ఉంది. చాలా విద్యా సంస్థల్లో, అర్హత ఉన్న అధ్యాపకులకు, మరీ హీనంగా జీతాలు ఇవ్వటం, కనీస సమయం ఇవ్వకుండా, వాళ్లని ఉద్యోగంలో నుండి తొలగించటం, ఫాకల్టీ స్ట్రెంగ్త్, ల్యాబ్ సౌకర్యాల విషయంలో వారు అవలంబిస్తున్న మోసపూరిత విధానాలను నియంత్రించే యంత్రాం గాన్ని ఏర్పాటు చెయ్యాలి.

ఇలా చేస్తే, ఉన్నత విద్య, ప్రత్యేకించి యూనివర్సిటీ విద్య బాగుపడి, విద్యార్థుల జీవితాలు పరిఢవిల్లుతాయని చెప్పడానికి సంకోచించ వలసిన అవసరం లేదు.

Dr. Lakshmi Kumar T V, Associate Professor
School of Environmental Sciences
Jawaharlal Nehru University
New Delhi-110068, 8939161699

మహాత్మా రాహుల్

అయోధ్యలో రామమందిర నిర్మాణంతోనే నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని, 1947లో రాలేదని ఆర్ఎస్ఎస్ అధినేత డా.మోహన్‌భాగవత్ చెప్పడం అక్షర సత్యం. కాంగ్రెస్ చెబుతున్నట్టు అది దేశద్రోహం ఎలా అవుతుందో దేశానికి అర్థం కావడం లేదు. అటు రాజ్యాంగం గురించి, ఇటు చరిత్ర గురించి కనీస అవగాహన లేని రాహుల్ గాంధీకే దేశద్రోహం కింద తగిన శిక్షపడాలి. విదేశాలలో కూడా దేశానికి విరుద్ధంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలు కోకొల్లలు. ఇలాంటి అవాకులు చవాకులు వాగడం, చీవాట్లు, మొట్టికాయలు, తినడం; బాబాకు కొత్తేమీ కాదు. అసంబద్ధ ప్రేలాపనలో ఇతగాడు మొనగాడు అన్న ముద్ర ఇదివరకే నమోదు అయింది. కొత్తగా రాజధాని నగరంలో కాంగ్రెసు భవనం ఇందిరాగాంధీ పేరిట వెలిసింది. ఆ సందర్భంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా నిరసనకు ఏకైక లక్ష్యంగా మారింది.

ఆర్ఎస్ఎస్, బీజేపీలతో పాటు భారత రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడతానని లోక్‌సభలో విపక్ష నేత నూతన కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సభలో చెప్పడం విడ్డూరం. రాముడు తప్ప కృష్ణుడు, నానక్, బుద్ధుడు, ఎవరైనా ఫరవా లేదట. రామరాజ్యం అన్నా, రాముడి పేరు విన్నా, రాహుల్‌కి గిట్టదన్న మాట. రామరాజ్యం రావాలని గళమెత్తిన మొదటి వ్యక్తి గాంధీజీ. జీవితాంతం రఘుపతి రాఘవ రాజారాం అంటూ భజన చేసినది బాపూజీ. అలాంటి రామరాజ్యాన్ని కాంగీయులు వ్యతిరేకించడం దేశద్రోహమే కాదు ఆత్మద్రోహం కూడా.

ఆగష్టు 15, 1947న అర్ధరాత్రి స్వాతంత్ర్యం అర్ధాంతరం అని, సమైక్యతకు శరాఘాతం అని, మత రాజకీయానికి నెహ్రూ విధేయులు తీసిన తెర అని ప్రపంచానికి తెలుసు. ఐకమత్యంగా, సత్యాగ్రహం ఆయుధంగా, స్వాతంత్ర్య సమరంచేసి గెలిచి, నిలిచిన బాపూజీ హత్యకు గురికావడానికి నెహ్రూ భజనరాయుళ్లే అసలైన కారణం. దేశాన్ని మత ప్రాతిపదికన విభజించవద్దని, అంతకన్నా తనను రెండు ముక్కలుగా నరకమని మహాత్ముడు

గాంధీ ఏమన్నారో గాంధీ తెలుసుకోవాలి

విలపించాడు. ఎవరూ వినిపించుకోలేదు. నెహ్రూను ప్రధానిగా చేయడమే ఏకైక లక్ష్యంగా ఉద్యమం ఊపందుకున్నది. తొలి స్వాతంత్ర్య దినోత్సవంలో గాంధీజీ లేకపోవడం, మత కలహాలతో అట్టుడికి పోతున్న శ్రీరామ్‌పురానికి (పశ్చిమ బెంగాల్) అంతకు ముందే తరలిపోవడం తెలిసిందే.

దేశ ప్రగతికి, సురాజ్య స్థాపనకు, ఐకమత్యమే ప్రధానం. ఈ ప్రాథమిక సూత్రాన్ని కాంగీయులు విస్మరించారు ఆనాడే. పదవీ వ్యామోహం, అధికార దాహం, అంటకుండా జాతీయ కాంగ్రెస్‌ను రద్దు చేయాలని జాతిపిత ఆదేశించాడు. ఎవరూ పట్టించుకోలేదు. చివరిసారి 1948లో మతకల్లోలాలకు నింసనగా నిరాహారదీక్ష చేపట్టాడు బాపూజీ. ఆయన త్యాగం బూడిదలో పోసిన పన్నీరే అయింది. ఆ తర్వాత, రెండూ వారాలకు మృత్యువు వరించింది. అది హత్య కాదు; ఆత్మహత్య! ఆత్మీయులు, గాంధీయులు, అనుకున్నవారు ఏకమై ఆనాడు రోమన్ సెనేటర్లు సీజర్‌ను హత్య చేశారు. "యూ టూ బ్రూటస్" అంటూ సీజర్ కన్ను మూశాడు. విభజన జరగకపోయి ఉంటే, గాంధీ హత్యకు గురుకావలసిన పరిస్థితి ఎదురు అయ్యేది కాదు. ఐకమత్యం కోసమే ఆయన ప్రాణాలు ధారపోశాడు. రామనామంతోనే ప్రాణాలు అనంతంలో కలిసి పోయాయి. ఈనాడు రామమందిరంవెలిసి రామ రాజ్యం కల సాకారం చేసింది. ఆ రోజే రామ విగ్రహ ఆవిష్కరణ– దేశానికి నిజమైన స్వాతంత్ర్య దినం అవుతుంది.

26.1.2025న భారత్ అమృత కాల మహోత్సవం జరుగుతుంది. అఖండ భారత్‌కు శ్రీకారం కాబోతున్నది. రాజ్యాంగబద్ధంగా, పన్నెండవ నిబంధన ప్రకారం భారత్ రాష్ట్రం అవుతుందిగాని, అమెరికాలా సంయుక్త రాష్ట్రం కాదు, రాష్ట్రాల సమాహారం సంయుక్త రాష్ట్రం– రెండింటికి తేడా ఉన్నది. కేంద్రం మణిహారంలో నాయకమణి, రాష్ట్ర ప్రభుత్వాలు మణిపూసలు. పూసలలో దారంలాంటి కేంద్ర ప్రభుత్వం సార్వభౌమత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలు సామంతం నెరపాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ, నిర్ణయాలు, దేశభద్రత, విదేశీ వ్యవహారాలు కేంద్రం నిర్వహించాలి.

ఇటీవలి కూటమిగా ఏర్పడిన కొన్ని రాష్ట్రాలు కేంద్రం మిథ్య అని, ఇష్టారాజ్యం నెరపాలని ప్రయత్నిస్తున్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి, వేరు వేరు అధికారాలతోపాటు ఏకీభావ అధికారాలను రాజ్యాంగం కేంద్రానికి ఇచ్చింది. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ తిరుగుతున్నట్టుగా, తమ తమ పరిధిలో పరిపాలన సాగిస్తూ, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను రాష్ట్రాలు గౌరవించాలి. దేశ అభ్యుదయానికి, సమైక్య రాష్ట్రప్రగతికి, దోహదం చేసే వ్రణాళికలను, వధకాలను అమలువరిచి సహకరించాలి. గణతంత్రం రాజకీయ కుతంత్రానికి సాయపడే యంత్రాంగం కాకూడదు. భిన్నత్వంలో ఏకత్వానికి భారత రాజ్యాంగం నిదర్శనం.

ఏడు దశాబ్దాలు ఏదో రకంగా రాజ్యం ఏలాలనుకున్న కాంగ్రెస్ నెహ్రూ హయాంలో అనూహ్యమైన రాజ్యాంగ సవరణలు చేపట్టింది. ఓటు బ్యాంకు రాజకీయానికి అనుగుణంగా సోషలిస్టు, సెక్యూలర్ అనే పదజాలాన్ని ప్రవేశపెట్టింది. సమైక్యత, మత సామరస్యం, దెబ్బతినేలా, రాజకీయ చదరంగం చలాయించింది. ప్రచ్ఛన్నంగా శత్రు దేశాలతో చేతులు కలిపి దేశాన్ని విచ్ఛిన్నం చేసి బలహీనపరిచే చర్యలు ఇటీవల వెలుగులోనికి వచ్చాయి. చైనాతో రాహుల్, సోనియాగాంధీలు చేసుకున్న ఆ రహస్యపు ఒప్పందం ఏమిటో ఇప్పటికి తేటతెల్లం కాలేదు. గతంలోపే విపక్ష నాయకుడు మాతృదేశానికి విరుద్ధంగా ప్రవర్తించలేదు. బాధ్యతా రహితంగా ప్రవర్తించడం వల్ల కాంగ్రెస్ అనూహ్యంగా ఎన్నికలలో దేశవ్యాప్తంగా దెబ్బతింటున్నది. దశాబ్దాలుగా సాగిన అవినీతి; కుల,మత వర్గ, విభేదాలకు ప్రతిఫలంగా పరపతిని, పరువు ప్రతిష్ఠలను, పోగొట్టుకుంటున్నది. తిరిగి అధికారాన్ని దక్కించుకోవడానికి ఎంతటి సాహసానికైనా తెగబడుతున్నది. అంభి, జయచంద్రులను తనదన్నేలా చర్యలు చేపడుతున్నది.

భారత రాజ్యాన్ని విరోధించడం అంటే పాలు తాగి తల్లి రొమ్ము గుద్దడమే. బీజేపీ ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గం. ఆర్ఎస్ఎస్ ప్రజా సాంస్కృతిక జీవితాన్ని సంరక్షించే సామాజిక వ్యవస్థ. వీటితోపాటు భారత్‌ను విరోధించడం అంటే ఏ పాటి రాజకీయ వ్యూహ రచనో అర్థం కాదు.

1947లో స్వాతంత్ర్యం సాధించిన బాపూజీ సాక్షిగా దేశానికి స్వాతంత్ర్యం రాలేదనే చెప్పుకోవాలి. దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చినప్పుడే స్వరాజ్యం పూర్ణ స్వరాజ్యం అవుతుందని, స్వాతంత్ర్యం అర్థవంతం అవుతుందని నిర్మొహ మాటంగా గాంధీజీ ప్రకటించాడు. ఆ మాటనే డా. మోహన్ భాగవత్ పునరుద్ఘాటించారు. బాపూజీ కల సాకారం కాబోయే అవకాశాన్ని ప్రార్థించాడు.

రాజ్యాంగం చెల్లుబాటు కాదని భాగవత్ అనలేదు. ఆర్ఎస్ఎస్‌కు త్రివర్ణపతాకం అంటే గౌరవం లేదని రాహుల్ ఎందుకు అనుకుంటున్నాడో అంతుపట్టదు. త్రివర్ణపతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య ఒక దేశభక్తుడు. రాజ్యాంగాన్ని పట్టుకుని ప్రతిపక్ష నాయకుడిగా ప్రమాణం చేసిన రాహుల్‌కు రాష్ట్రాన్నే పణంగా పెడతానన్నందుకు సీతారామన్ తగిన సమాధానమే చెప్పారు.

– నిరామయ



గాంధీ.. నెహ్రూ..

సంభాల్ పరిణామాలతో దుఃఖితులైన ఒక వర్గం ఉన్న మాట నిజం. ఆ వర్గమే హిందువులు. ప్రస్తుతం చరిత్ర పుటలలో నిక్షిప్తమై ఉన్న ఒక నివేదిక ప్రకారం సంభాల్‌లో బాధితులు హిందువులే. ఈ నివేదిక 2024లో, జామా మసీదు సర్వే అనంతర పరిణామాల నేపథ్యంలో తయారయిందని అనుకోవద్దు. అది వందేళ్ల క్రితం1924లో రూపొందింది. నివేదిక రూపకర్తలు హిందూ నాయకులని అలవాటు ప్రకారం అనుకోవద్దు. సంభాల్‌లో బాధితులు హిందువులేనని ఆ నివేదిక ద్వారా తేల్చినది సాక్షాత్తు జవాహర్‌లాల్ నెహ్రూ.

దాదాపు శతాబ్దానికి ముందు సంభాల్‌లో జరిగిన మత కల్లోలాలు దేశ వ్యాప్తంగా నాడు చర్చనీయాంశమయ్యాయి. మహాత్మా గాంధీనీ, భారత జాతీయ కాంగ్రెస్‌ను కూడా అవి కలవరపెట్టాయి. అందుకే ఆనాడు సంభాల్‌లో పరిస్థితిని అధ్యయనం చేసి రావలసిందని గాంధీజీ నెహ్రూను సంభాల్ పంపించారు. నిజ నిర్ధారణ కోసం వెళ్లిన నెహ్రూ 13 పేజీల నివేదికను గాంధీజీకి ఇచ్చారు. సంభాల్‌లోను, చుట్టుపక్కల వారే అధికంగా ఉన్న కారణంగా, కొన్ని ఇతర కారణాల వల్లను ముస్లింలదే అక్కడ పై చేయి అని నెహ్రూ తేల్చారు. సెప్టెంబర్, 1924లో ఈ నివేదికను గాంధీకి నెహ్రూ అందచేశారు. ఎంపిక చేసిన నెహ్రూ రచనలలో గాంధీకి రాసిన ఉత్తరంలో ఈ అంశాలు ఉన్నాయి. ఆ లేఖ పక్కనే నెహ్రూ నివేదిక కూడా ప్రచురించారు. హిందువులకీ ముస్లింలకీ మధ్య రాజీ కుదర్చాలని తనను కోరడం, తనకి అలాంటి ఉద్దేశం లేదని తాను చెప్పిన మాట కూడా అందులో నెహ్రూ ఉటంకించారు. ఈ సందర్భంలోనే నెహ్రూ రాసిన మాటలు చాలా లోతైనవి. తీవ్రంగా ఆలోచింపచేసేవే కూడా. సంభాల్ పర్యటన తరువాత నెహ్రూ గాంధీజీకి రాసిన లేఖలోనే ఈ విషయాలు కూడా ఉన్నాయి. "నేను ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు! హిందువులు నన్ను ఆమోదించడానికి సిద్ధంగా లేరు. కాబట్టి ముస్లింలు ఎందుకు ఆమోదించాలి? తమ విధేయుడు నెహ్రూ" అన్న మాటలు ఆ లేఖలో ఉన్నాయి.

గాంధీజీ సూచన మేరకు సెప్టెంబర్ 8, 1924న నెహ్రూ సంభాల్ చేరుకున్నారు. ఆయన వెంట నిజ నిర్ధారణ సంఘం సభ్యునిగా బారాబంకీకి చెందిన షేక్ బద్రుజ్జామాన్ ఉన్నారు. సహాయ నిరాకరణోద్యమంలో చేరడానికి షేక్ 1920లో అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ చదువును వదిలి వచ్చారు. మొహర్రంతో పాటే, సంభాల్‌లో మరొక వార్షిక ఉత్సవం రావడంతో అక్కడ మత కల్లోలాలు జరిగాయి. తరువాత మూడురోజులు నెహ్రూ ఆ పట్టణంలోనే ఉండి ప్రభుత్వ అధికారులు, దుకాణదారులు, పురోహితులు, సాధువులతో మాట్లాడారు.

నెహ్రూ సందర్శించిన 1924 నాటికీ, 2024 నాటికీ సంభాల్ పట్టణంలో వచ్చిన మార్పులు చెప్పుకోదగినవేమీ లేవు. పరిస్థితి యథాతథంగానే ఉంది. ఇప్పుడూ ముస్లిం జనాభాయే ఎక్కువ. మతానికి సంబంధించి ఎవరు ఉత్సవం నిర్వహించుకున్నా అన్ని వర్గాలను ఘర్షణల భయం వెంటాడుతూనే ఉంది. నాడూ నేడూ కూడా వివాద కేంద్ర బిందువు జామా మసీదే.

1924 నాటి ఘర్షణల గురించి నెహ్రూ అటు ముస్లింలు, ఇటు హిందువుల వాదనలను తన నివేదికలో పొందుపరిచారు. సంభాల్‌తో పాటు లక్నో, అమేథీలలోని మత ఉద్రిక్తతల గురించి కూడా ఆ నివేదికలో నమోదు చేశారు. హిందువులు, ముస్లింల మధ్య చర్చలకు వాతావరణం ఏర్పడిందని, హిందువులకు క్షమాపణలు చెప్పడానికి ముస్లింలు సిద్ధపడ్డారని, కానీ క్షమాపణతోనే హిందువులు తృప్తి పడే విధంగా లేరని ఆ లేఖలో నెహ్రూ స్పష్టం చేశారు.

ఇంతకీ ఘర్షణకు మూలం ఏమిటి? సంభాల్ పట్టణంలో ఏటా ఒక మేళా నిర్వహించేవారు. ఆ తేదీలలోనే మొహర్రం కూడా వచ్చేది. 1923లో హిందువులు, ముస్లింల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. మొహర్రం సమయంలో మేళా నిర్వహించబోమని హిందువులు హామీ ఇచ్చారు. కానీ తరువాతి సంవత్సరం ఆ హామీని అమలు చేయలేదు. ఆగస్ట్ 9, 1924న మొహర్రం ఊరేగింపు జరిగింది. పాత అలవాటు మేరకు కొందరు హిందువులు కూడా ఇందులో పాల్గొన్నారు. కానీ ఆగస్ట్ 11న ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. హిందువులు తమ ఆలయాలలో వాద్యాలు మోగించడం ముస్లింలకు నచ్చలేదు. రాత్రి 9 కంటే ముందు వాద్యాలు వాయించవద్దని గుళ్ల నిర్వాహకులను ముస్లింలు ఆదేశించారు. అయినా వాద్యాలు ఆగలేదు. దీనితో రెండు గంటల పాటు ఘర్షణలు జరిగాయి. 17 మంది హిందువులు గాయపడ్డారు. రెండు దేవాలయాలపై దాడి జరిగింది. ప్రాథమిక నివేదికలను బట్టి హిందువులే బాధితులని అర్థమవుతుందని నెహ్రూ అంచనాకు వచ్చారు. రెండు హిందూ దేవాలయాలను అపవిత్రం చేశారు. హిందువులే బాగా దెబ్బలు తిన్నారు. ఆ దెబ్బలు ఇంకా తగ్గలేదు కూడా. అయితే ఒక్క మహమ్మదీయుడు కూడా గట్టిగా గాయపడిన దాఖలాలు లేవు. కొందరికి మాత్రం చిన్న చిన్న గాయాలు తగిలాయి అని నెహ్రూ గాంధీకి రాసిన లేఖలో వివరించారు. అయినా, హిందువులు ముస్లింల అఘాయిత్యాల గురించి కొన్ని అతిశయోక్తులు చెప్పారని, తమను దాడి చేసే విధంగా హిందువులే ప్రేరేపించారని ముస్లింలు చెప్పారని

'సంభాల్' సంభాషణ

నెహ్రూ రాశారు. సంభాల్ పురాణ ప్రసిద్ధమైన నగరమని, కల్కి ఇక్కడే జన్మిస్తాడని నమ్ముతారని నెహ్రూ కూడా ఆనాడే పేర్కొన్నారు. మొరాదాబాద్‌లో కూడా నిరంతరం హిందూ ముస్లింల మధ్య ఉద్రిక్త వాతావరణమే ఉంటుందని కూడా నెహ్రూ ప్రస్తావించారు. జామా మసీదును పృథ్వీరాజ్ నిర్మించిన అందమైన ఆలయమని నెహ్రూ వ్యాఖ్యానించడం గమనించదగినది. ఇటీవల వినిపిస్తున్న కథనాల ప్రకారం ఆ ఆలయాన్నే సంభాల్ పట్టణంలో ముఖ్య మసీదుగా మార్చారని కూడా నెహ్రూ రాశారు.

ఈ నివేదికలో నెహ్రూ చాలా నిజాయతీగా పలు అంశాలను నమోదు చేశారని అనిపిస్తుంది. మత విశ్వాసాలు ప్రజలను హింసకు పురిగొల్పుతున్న తీరు పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులే తమ ఆలయాలను అపవిత్రం చేసుకుని, విగ్రహాలను పగలకొట్టారని ముస్లింలు చెప్పడం అసలు నమ్మదగినదిగా లేదని నెహ్రూ రాశారు. దీనిని నమ్మాలంటే చాలా పెద్ద రుజువులు కావాలని కూడా వ్యాఖ్యానించారు. ఆ రాత్రి (దాడులు జరిగిన రాత్రి) హిందువులు తమ ఇళ్లలోకి వెళ్లిపోయి తలుపులు బిడాయించుకుని, ఎప్పుడు తెల్లవారుతుందా అని బిక్కు బిక్కుమంటూ ఎదురు చూశారని పేర్కొన్నారు. మొరాదాబాద్ కూడా హిందూ ముస్లిం ఘర్షణలకు పుట్టినిల్లని నెహ్రూ రాశారు. అందుకే ఇక్కడ ఎంత ప్రయత్నించినా కాంగ్రెస్ బలపడలేదని కూడా అంగీకరించారు.

ఇది 13 పేజీల నివేదికే అయినా చాలా అంశాలను నెహ్రూ విశదీకరించారు. సంభాల్‌లో 1919-1920 ప్రాంతంలో హిందూ మహాసభ శాఖ ఏర్పడిందని, జనంపై దాని ప్రభావం నామమాత్రమని నెహ్రూ పేర్కొన్నారు. అది అఖిల భారత స్థాయిలో అల్లర్లు రేపే స్థాయిలో లేదని కూడా అంగీకరించారు. అయితే మహాసభ కార్యకలాపాలు ముస్లింలను గణనీయంగానే చీకాకు పరిచి ఉంటాయని పేర్కొన్నారాయన. అప్పటికే ముస్లింలకీ, హిందువులకీ మధ్య సరిహద్దుల గొడవలు, ఆలయాల ఆస్తుల వివాదాలు, శ్మశాన సరిహద్దుల సమస్యలు ఉన్నాయి. తాను రూపొందించిన సంభాల్ నివేదికను నెహ్రూ సెప్టెంబర్ 12, 1924న గాంధీజీకి అందించారు. సంభాల్, అమేఠీ, కోహత్, గుల్బర్గాలలో హిందూ ముస్లిం ఐక్యతను ఆకాంక్షిస్తూ గాంధీజీ ఆ సెప్టెంబర్ 17న నిరాహార దీక్ష ప్రారంభించారు. 21 రోజుల పాటు ఈ నిరశన వ్రతం జరిగింది. అప్పటికి అల్లర్లు శాంతించాయి.

సందర్భం వచ్చింది కాబట్టి చరిత్రలో దారుణమైన సంఘటనగా చెప్పదగిన కోహత్ మత ఘర్షణల గురించి ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఇది నీఫా ప్రాంతంలో ఉంది. 1924లో సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు అక్కడ మత ఘర్షణలు జరిగాయి. కృష్ణాష్టమికి ఎవరో కృష్ణుడిని తూలనాడుతూ కవిత రాశారు. దానికి సమాధానంగా సనాతన ధర్మ సభకు చెందిన జీవన్‌దాస్ భజనల సంకలనం విడుదల చేశాయి. అందులో జమ్ముకు చెందిన ఒక కవి రాసిన భజన కీర్తన కూడా ఉంది. దాని ప్రకారం ముస్లింలందరినీ అరేబియా తోలేయడం మంచిదని రాశారు. అలాగే కాబాలో విష్ణు దేవాలయాన్ని నిర్మించాలని కూడా రాశారు. దీనితో చెలరేగిన అల్లర్ల వల్ల కోహత్ పట్టణాన్ని మొత్తం హిందువులు రెండు రోజులలో ఖాళీ చేయవలసి వచ్చింది.

– జాగృతి డెస్క్

చక్కెర వ్యాధికి సంప్రదాయ జీవన విధానమే మందు

మధుమేహ వ్యాధికి భారతదేశం కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రపంచ డైయాబెటిస్ రాజధానిగా కూడా దేశం అపఖ్యాతి మూటగట్టుకుంది. వయసుతో నిమిత్తం లేకుండా మధుమేహ బాధితులు కనిపిస్తున్నారు. దీనికి పరిష్కారం లేదా? ఉందనే చెబుతున్నారు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్. జనవరి 9వ తేదీన జస్టిస్ చంద్రచూడ్ బెంగళూరులో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేమీ న్యాయశాస్త్ర సంబంధమైనది కాదు. డైయాబెటీస్‌కు సంబంధించినది. మధుమేహాన్ని తగ్గించుకోవడానికి, లేదా రాకుండా చూసుకోవడానికి ఉన్న ఏకైక మార్గం మన పూర్వికుల తరహాలో జీవించడమేననీ, వారు అనుసరించిన ఆహార సంస్కృతిని అనుసరించడమేననీ ఆయన చెప్పారు. మొత్తంగా మన ముందు తరాలవారి జీవన శైలిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బెంగళూరులోని నారాయణ నేత్రాలయలో జరిగిన 'డైయాబెటిస్ నో మోర్' అన్న పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. డాక్టర్ భుజంగ శెట్టి ఈ పుస్తకం రాశారు. కాలపరీక్షకు నిలిచిన మన పూర్వికుల జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా మధుమేహ వ్యాధిని దరి చేరనీయకుండా ఉంచవచ్చునని ఈ సందర్భంగా మాజీ ప్రధాన న్యాయమూర్తి అన్నారు. పౌష్టికాహారం, క్రమం తప్పని వ్యాయామం, ఒత్తిడిని క్రమబద్ధం చేసుకోవడం, మానవ సంబంధాల నిర్వహణ, పంచదార, మద్యం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం అనే 8 సూత్రాలను మరచి పోరాదని ఆయన చెప్పారు. మన సంప్రదాయం మేరకు చిరుధాన్యాల వంటలు తినడం, మన నానమ్మలు, అమ్మమ్మలు చేసిన వంటకాలను మళ్లీ ప్రారంభించడం ఇంకా మంచి మార్గమని ఆయన అన్నారు. ★

కుంభమేళాలో కొలువైన కలియుగ దైవం

సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానాల పాలకమండలి–తితిదే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ రాజ్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతున్న మహా కుంభమేళాలో నెలకొల్పిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నమూనా ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇలాగే 2013లో జరిగిన మహా కుంభమేళాలో కూడా తితిదే శ్రీవారి నమూనా ఆలయాన్ని నెలకొల్పింది. తితిదే వర్గాల ప్రకారం అప్పట్లో ఏర్పాటు చేసిన గుడిని, గుడిలో జరిగిన ఉత్సవాలను ఇంచుమించు 80 లక్షల మంది భక్తుల దర్శించు కున్నారు. అప్పటి స్ఫూర్తితో రూ. 3.75 కోట్ల వ్యయంతో గంగా నది ఒడ్డున దారాగంజ్ ప్రాంతంలో నాగవాసుకి ఆలయానికి దగ్గర్లో యూపీ ప్రభుత్వం కేటాయించిన దాదాపు మూడు ఎకరాల స్థలంలో నమూనా గుడిని నెలకొల్పింది తితిదే. అనంతరం జనవరి 12న వేద పండితుల సమక్షంలో నమూనా ఆలయంలో ఆగమ శాస్త్రానుసారం సంప్రోక్షణ, ప్రతిష్ట జరిగాయి. మరుసటి రోజు నుంచి అంటే 13 నుంచి దేవదేవుని దర్శించుకునే అవకాశాన్ని భక్త జనానికి అధికారులు కల్పించారు. పవిత్ర త్రివేణి సంగమ స్థలిలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామికి కుంభమేళా సంపూర్ణ మయ్యేంత వరకు ఉదయాన్నే సుప్రభాత సేవ నుంచి రాత్రి ఏకాంత సేవ వరకు అన్ని రకాలైన నిత్యసేవా కైంకర్యాలను అర్చకులు నిర్వహిస్తున్న. అంతే కాకుండా దేశవిదేశాల నుంచి వచ్చే భక్తుల కోసం జనవరి 18,26 తేదీల్లో అలాగే ఫిబ్రవరి 3,12 తేదీల్లో తిరుమలేశునికి అత్యంత వైభవంగా కల్యాణోత్సవాలను జరువుతున్నారు. అదే సమయంలో శ్రీవారి దివ్యప్రసాదం లడ్డూలను భక్తులకు అందు బాటులో ఉంచారు.

రూ.1,296కే హెలికాప్టర్ రైడ్

కుంభమేళాకు వచ్చే భక్తులు భూతలం నుంచి మాత్రమే కాకుండా గగనతలం నుంచి సైతం పవిత్ర ప్రయాగరాజ్‌ను వీక్షించే అరుదైన అవకాశాన్ని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కల్పించింది. ఫిబ్రవరి 25వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ సౌకర్యాన్ని భక్తులు ఒకరికి రూ. 1,296 ను ఆన్‌లైన్ ద్వారా చెల్లించడం ద్వారా పొందవచ్చు. ప్రయాగరాజ్‌లో నిర్దేశిత హెలీపాడ్ల వద్ద హెలికాప్టర్లు అందుబాటులో ఉంటాయి. హెలికాప్టర్ రైడ్ కావాలనుకునే భక్తులు ప్రభుత్వ అధికారిక ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్ https://upstdc.co.in/ లోకి ఎంటర్ కావాలి. రైడ్ ఏ తేదీన ఏ సమయానికి చేయాలనేది సెలెక్ట్ చేసుకున్న తర్వాత ఆన్‌లైన్‌లో పేమెంట్ జరపాలి. రైడ్ బుకింగ్‌ను నిర్ధారిస్తూ సంబంధిత వ్యక్తి ఇ–మెయిల్‌కు టికెట్ వివరాలు అందుతాయని అధికారులు తెలిపారు.

విదేశీ ప్రతినిధుల

కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆహ్వానం మేరకు కుంభమేళాలో వేర్వేరు దేశాలకు చెందిన 21 మందితో కూడిన ప్రతినిధుల బృందం పాలుపంచుకుంది. యూఏఈ, ఫిజీ, ట్రినిడాడ్, టొబాగో, ఫిన్లాండ్, శ్రీలంక, గయానా, దక్షిణాఫ్రికా, మలేషియా, సింగపూర్, మారిషస్ దేశాలకు చెందిన వారు బృందంలో ఉన్నారు. అధికారులు అరియల్‌లోని టెంట్ సిటీలో బృందానికి బస ఏర్పాటు చేశారు. అనంతరం పవిత్ర త్రివేణి సంగమంలో స్నానమాచరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమూహ కార్యక్రమంగా యూఏఈ నుంచి వచ్చిన సల్లీ ఎల్ అజాబ్ కుంభమేళాను వర్ణించారు. ఏర్పాట్లు బేషుగ్గా ఉన్నాయని మెచ్చుకున్నారు. ప్రయాగరాజ్‌ను సందర్శించి, పవిత్రమైన నదీ జలాల్లో స్నానం ఆచరించాలనే తన చిరకాల స్వప్నం నేటికి సాకారమైందని గయానా దేశానికి చెందిన డేనేష్ పెర్ సెయాడ్ అన్నారు. కుంభమేళాను సందర్శించాలని తన దేశంలో కనపడినవారందరికీ చెబుతుంటానని తెలిపారు.

పర్యావరణ హితానికి ఆర్

ప్రయాగరాజ్‌లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని నెలకొల్పడానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ – నడుం బిగించింది. ప్లాస్టిక్ సంచులు, ప్లేట్లకు బదులుగా గుడ్డ సంచులు, స్టీలు కంచాలు వాడాలని కుంభమేళా సందర్శకులకు పిలుపునిచ్చింది. ఒక సంచీ–ఒక కంచం నినాదాన్ని భక్త జన సందోహం లోకి తీసుకొని వెళ్లింది. కేవలం పిలుపునివ్వడంతో, నినాదాన్ని తీసుకొని వెళ్లడంతో సరిపుచ్చక వాటిని స్వయంగా పంచడానికి ఆర్ఎస్ఎస్ ఉపక్రమించింది. ఇప్పటికే దాదాపు 70,000 గుడ్డ సంచులను భక్తులకు, సందర్శకులకు పంచిపెట్టినట్టు ఆర్ఎస్ఎస్ అఖిల

ఐఐటీ బాంబే నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పట్టా పొంది అనంతరం ఆధ్యాత్మిక బాట పట్టిన హర్యానా రాష్ట్రానికి చెందిన బాబా అభయ్ సింగ్ ఐఐటీ బాబాగా కుంభమేళాలో భక్త జనసందోహాన్ని ఆకట్టుకుంటున్నారు. అధునాతన శాస్త్ర సాంకేతిక అంశాలను జోడించి మరీ అత్యంత సులభ శైలిలో బాబా చేస్తున్న ఆధ్యాత్మిక బోధనలు యాత్రికులను ఆలోచనలో పడేస్తున్నాయి. అందరూ ఐఐటీయన్ల లాగానే బాబా అభయ్ సింగ్ కూడా మొదట్లో కొన్ని బహుళజాతి కంపెనీల్లో లక్షలు తెచ్చి పెట్టే ఉద్యోగాలు చేశారు. అయితే అవి ఆయనకు అంతగా రుచించలేదు. ఆ తర్వాత ఫొటోగ్రఫీ రంగాన్ని ఎంచుకున్నారు. కోర్సులు చేశారు. దాంతో కుటుంబ సమస్యలు మొదలయ్యాయి. విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో ఇంటిని విడిచిపెట్టి వెళ్లాలనే ఆలోచన ఆయనలో మొదలైంది. నిద్రలేని రాత్రులతో పాటు అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ అవన్నీ ఆయనలో జ్ఞాన తృష్ణను రగిలించాయి. సంస్కృతంలో ఆధ్యాత్మిక

అత్యవసరానికి వాటర్ అంబులెన్సు.. అండర్ వాటర్ డ్రోన్లు

45 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణి సంగమ స్థలిలో పవిత్ర స్నానాలు ఆచరించనున్న నేపథ్యంలో మహా కుంభమేళాకు వేదికగా అవత రించిన ప్రయాగ రాజ్ జిల్లా కట్టుదిట్టమైన భద్రతా చక్రవ్యూహంలో ఉంది. 1,000 మందికి పైగా పోలీసులు ప్రయాగ్ జిల్లాను పొరుగు జిల్లాలకు కలిపే ఏడు రూట్లలో 102 చెక్ పాయింట్ల వద్ద మోహరించారు. ఐదు వజ్ర వాహనాలు, డ్రోన్లు, అండర్‌వాటర్ డ్రోన్లు, 2,700 కృత్రిమ మేధ – ఏఐ ఆధారిత కెమెరాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిత్యం పహరా కాస్తున్నాయి. కుంభమేళాలో తొలిసారి అన్నట్టుగా వాటర్ అంబులెన్సును త్రివేణి సంగమం పరిసరాల్లో ఏర్పాటు చేశారు. ఈ అంబులెన్సు నీటిపై తేలియాడే ఆస్పత్రి. జాతీయ విపత్తు నిర్వహణ బలగం– ఎన్డీఆర్ఎఫ్ వాటర్ అంబులెన్సును సమకూర్చింది. ఆక్సిజన్ సిలిండర్లు, ఎమర్జెన్సీ మందులు, మానిటర్లు, ఇతర వైద్య అత్యవసరాలతో పాటుగా వైద్యులు, ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు ఈ అంబులెన్సులో నిత్యం అందుబాటులో ఉంటారు. అవసరార్థులకు అత్యంత వేగంగా ప్రాథమిక చికిత్స, తదితర వైద్య సేవలను వాటర్ అంబులెన్సు అందిస్తుందని, కుంభమేళా సంపూర్ణమైన తర్వాత వారణాసిలోని ఎన్డీఆర్ఎఫ్ సెంటర్ వద్ద అంబు లెన్సును ఉంచుతా మని ఎన్డీఆర్ఎఫ్ డీఐజీ మనోజ్ శర్మ తెలిపారు.

పవిత్రస్నానం

ఎస్ఎస్ సంచులు, కంచాలు

భారతీయ సహ–సర్‌కార్యవాహ కృష్ణ గోపాల్ తెలిపారు. అంతేకాకుండా కుంభమేళాలో పంచడం కోసమని దేశం నలుమూలాల నుంచి 20 లక్షల స్టీలు కంచాలు, లోటాలు సేకరిస్తున్నట్టు చెప్పారు. అలా సేకరించినవాటిని అన్ని లంగర్లు, ఆహార కేంద్రాల వద్ద పంచిపెడతామని తెలిపారు. తద్వారా పవిత్ర ప్రయాగరాజ్‌లో ప్లాస్టిక్, థర్మోకోల్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిలుపదల చేయడానికి తాము సంకల్పించినట్టు ఆయన చెప్పారు.

వందేళ్లుగా కుంభమేళాకు..

1896, ఆగస్టు 8న జన్మించిన స్వామి శివానంద సరస్వతి గడచిన వందేళ్లుగా క్రమంతప్పకుండా ప్రయాగరాజ్‌లో జరిగే కుంభమేళాలో పాల్గొని పవిత్ర స్నానమాచరిస్తున్నారు. 129 ఏళ్ల వయసులో అబాలగోపాలానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. యోగా గురువుగా పేరొందిన స్వామి కాశీ ఘాట్‌ల వద్ద యోగ సాధన చేయడానికి తోడు ఆసక్తి గలవారికి యోగా నేర్పిస్తుంటారు. 2022, మార్చి 21న భారత ప్రభుత్వం స్వామి సదానంద సరస్వతిని పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. తనకు తల్లితండ్రులు పెట్టినపేరు స్వామి శివానంద్ అని ఆయన తెలిపారు. పవిత్రులైన సాధువులు, సంతులు పెద్ద సంఖ్యలో వస్తారు కాబట్టి ప్రయాగరాజ్, నాసిక్, ఉజ్జయినీ, హరిద్వార్‌లలో జరిగే ప్రతి కుంభమేళాకు తాను క్రమం తప్పకుండా వస్తుంటానని చెప్పారు. వారి ఆశీస్సులు తీసుకుంటానని తెలిపారు. కోరికలు లేకపోవడం, పేదల సేవకు జీవితాన్ని అంకితం చేయడం తన జీవిత రహస్యమని ఆయన తెలిపారు. ఆయన దైనందిన జీవితం క్రమశిక్షణను, ఆధ్యాత్మిక పథంలో సాగడానికి కావాల్సిన నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. స్వామి ప్రతిరోజూ తెల్లవారుజామున 3 గంటలకు నిద్ర లేస్తారు. ఒక గంటసేపు ధ్యానం చేస్తారు. కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత మరో గంటసేపు యోగాభ్యాసం చేస్తారు. ప్రతి ఒక్కరూ రోజులో కనీసం అర గంట సేపైనా యోగ సాధన చేయాలని ఆయన అన్నారు. ఆహారపు అలవాట్ల విషయానికి వస్తే స్వామి శివానంద సరస్వతి కేవలం ఉడికించిన ఆహారాన్ని మాత్రమే భుజిస్తారు. నూనె, ఉప్పు, చక్కెరకు ఆయన తీసుకునే ఆహారంలో చోటు ఉండదు.

ఐఐటీ నుంచి ఆధ్యాత్మిక పథానికి..

పుస్తకాలను ఆసాంతం చదివారు. మనస్తత్వ శాస్త్రాన్ని మధించారు, మనిషిలో జాగృదావస్థకు, సుషుప్త జాగృదావస్థకు మధ్య సంబంధాలను తెలుసుకోవడంలో నిమగ్నమయ్యారు. ఇస్కాన్ బోధనలు, జిడ్డు కృష్ణమూర్తి తత్వం ఆధ్యాత్మిక యాత్రను సాగించడంలో బాబా అభయ్ సింగ్‌కు ఎంతగానో ఉపకరించాయి. శాస్త్రీయ దృక్పథానికి, ఆధ్యాత్మిక అవగాహనకు మధ్య హద్దులను చెరిపివేయడంలో అవన్నీ ఆయనకు ఎంతగానో దోహదపడ్డాయి. కుంభమేళా వద్ద తనను ఆశ్రయించిన వారిలో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడం కోసం యోగ, వైదిక సూత్రాలతో పాటుగా పలు పంథాలను ఐఐటీ బాబా అనుసరిస్తున్నారు. ఆధ్యాత్మికంగా అంతర్ముఖం కావడానికి శాస్త్రీయ అవగాహనను జోడించి మరీ అందరికీ అర్థమయ్యేలా బాబా చేస్తున్న బోధనలు ఆధ్యాత్మిక సాధకులకు నరికొత్త మార్గాన్ని చూపుతున్నాయి. ★

కథ

ఐదు వందల మందికి పైగా ఉన్న ఆ కార్యాలయంలోని ఉద్యోగస్తులందరికీ ఆ వార్త షాక్ కలిగించింది. ఆ విషయం తెలిసిన వెంటనే ఉద్యోగస్తులందరూ శోకసముద్రంలో మునిగిపోయారు.

ఉదయం పదయ్యేసరికల్లా కంప్యూటర్ల ముందు కూర్చుని లాగిన్ అయ్యి, పనుల్లో తలమున కలయ్యేవారు. అందుకు విరుద్ధంగా, కార్యాలయంలోని సీసీ కెమెరాలు తమ వంక చూస్తున్నా చలించకుండా ఆ వార్త గురించే మాట్లాడుతూ ఉండిపోయారు.

కార్యాలయంలోని అన్ని విభాగాల ఉద్యోగస్తులూ గుంపులు గుంపులుగా చేరారు.

"ఎందుకు జరిగింది? ఎలా జరిగింది?" అంటూ చర్చల్లో పడిపోయారు.

అదో సాఫ్ట్‌వేర్ కంపెనీ.

ఒక విదేశీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న స్వదేశీ కంపెనీ. ఆ సంస్థలో పనిచేసే వారిలో ఇంచుమించు అందరూ కంప్యూటర్ సైన్స్... ఎలక్ట్రానిక్స్... ఇంజనీరింగ్ చేసినవారే...

ఈ మధ్యకాలంలో కృత్రిమ మేధ, అంటే 'ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్' అనే కొత్త టెక్నాలజీలో నిపుణులైనవారు ఆఫీసులో ఉన్నారు.

ఆ ఐదు వందల మందికీ తలలో నాలుక మందస్మిత. పేరుకు తగ్గట్టు ఎప్పుడూ నవ్వుతూనే ఉంటుంది.

ఉదయం ఉద్యోగస్తులంతా ఆఫీసుకు చేరక మునుపే ఆమె సీట్లో కూర్చుంటుంది. ఆమెది హెచ్.ఆర్. డిపార్ట్‌మెంట్. ఉద్యోగస్తుల జీతభత్యాలు, వారికి రావలసిన ఇంక్రిమెంట్లు... అలాగే వారికి అనారోగ్యం కలిగితే అవసరమయ్యే ఆరోగ్య పాలసీల గురించి ఆమె సలహాలిస్తుంది. అంతేకాదు, ఎవరికి ఏ సందేహమొచ్చినా, ఆమెనే సంప్రదిస్తారు.

"ఈ అమ్మాయికి ఇన్ని తెలివితేటలు ఎలా వచ్చాయి? ఆమె ఉద్యోగం చేసేది హెచ్.ఆర్. డిపార్ట్‌మెంట్లోనే అయినా, ఆఫీసులో ఎవరు ఏ పని చేయాలో, ఎలా చేయాలో తనే దిశా నిర్దేశం చేస్తుంది. ఆమెకు కలిగిన విషాదం ఏమిటో? ఎందుకు ఈ పని చేసిందో? ఆమె మరణవార్తని హెచ్.ఆర్.ఎమ్. డిపార్ట్‌మెంట్లో పనిచేసే ఆమె బాస్ వసుంధర ఎలా తట్టుకుంటుందో? కారణం.. వసుంధరకి, మందస్మితకి తేడా చూడలేరు వాళ్లు. ఒకే ప్రాణం, రెండు దేహాలు వాళ్లవి. వాస్తవానికి వసుంధర ఆమెకు ఆఫీసులో బాస్, హెచ్.ఆర్.ఎమ్. టీమ్‌కు హెడ్. అయినా మందస్మితని తన కిందస్థాయి ఉద్యోగిలా కాకుండా, సొంత కూతురిలాగానే చూసుకుంటుంది వసుంధర.

ఉదయం ఆఫీసుకు వచ్చినప్పటి నుంచి, వసుంధర వెంటే నీడలా ఉంటూ ఆమె చెప్పిన పనులన్నీ చేస్తుంది మందస్మిత.

అలా ఆఫీసులో అంతా పనులు మానేసి మందస్మిత గురించి ఆలోచనల్లో ఉన్న సమయంలో ఆ ఆఫీసు అంతటికీ బాస్ అయిన షణ్ముఖరావ్, తన కేబిన్‌లో కూర్చుని, తనూ ఆలోచనలో పడ్డాడు. ఎదురుగా అతని పి.ఏ. మహాలక్ష్మి. అతనితో మాట్లాడుతూ హఠాత్తుగా..."వసుంధరా మేడం నోట్లోంటి ఊడిపడినట్టే ఉంటుందండి మందస్మిత" అంది.

యక్షానం తక్షానతి

డా॥ఎమ్.సుగుణరావు

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో విశిష్ఠ బహుమతి పొందిన రచన

"అవును... అది వాస్తవమే కదా! మందస్మిత ఈ ఆఫీసుకు వచ్చినప్పటి నుంచి వసుంధర గారే ఆమెకు శిక్షణ ఇస్తున్నారు" అన్నాడు.

"వసుంధరా మేడం మా అపార్ట్‌మెంట్‌లోనే ఉంటున్నారు సార్... ఆవిడ దినచర్యంతా నాకు కంఠోపాఠం" అంది పి.ఏ.

"అవునట! మన ఆఫీసులో ఇంత క్రమశిక్షణగా ఉంటుందో, ఇంట్లో కూడా అన్నీ పద్ధతి ప్రకారం జరిగేటట్టు చూస్తుందట" అన్నాడు షణ్ముఖరావు.

"జరిగేటట్టు చూడటం కాదు సార్, తనే స్వయంగా చేస్తుంది. వసుంధర గారు ఉదయమే లేచి, కాఫీ చేసి ఇంట్లో అందరికీ ఇస్తారు. వాళ్లమ్మాయి కూడా ఆవిడతోపాటే ఉంటుంది. కూతురు, అల్లుడూ ఇద్దరివీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలే. ఐదేళ్ల మనవడు ఉన్నాడు. ఆవిడ భర్త యూనివర్సిటీలో ప్రొఫెసర్. ఆయన ఉదయమే మార్నింగ్ వాక్‌కి వెళ్లిపోతారు" అంది మహాలక్ష్మి.

"ఈవిడ వాకింగ్‌కి వెళ్లదా?" అడిగాడు షణ్ముఖరావు.

"ఇంట్లోనే ఆవిడ వాకింగ్... ఇంక పొద్దుట పూట వాకింగ్‌కి ఆవిడకు తీరిక ఎక్కడ దొరుకుతుంది! అందరికీ టిఫిన్లు తయారు చేయడం, ఆఫీసుకు వెళ్లేవారికి మధ్యాహ్నం లంచ్ బాక్స్ సర్దడం. దాంతోపాటు మనవడిని తనే స్కూల్లో డ్రాప్ చేస్తుంది."

"మరి కూతురేం చేయదా?" అన్నాడు షణ్ముఖరావు.

"కూతురు, అల్లుడు... ఇద్దరివీ నైట్ షిఫ్ట్‌లు... రాత్రంతా వర్క్ చేసొచ్చి, పగలు నిద్రపోతారు." అంది మహాలక్ష్మి.

"అయ్యో! మొత్తం భారమంతా తన మీదేసు కుందన్నమాట!" అన్నాడు షణ్ముఖరావు.

"కొన్ని విషయాలు చెబితే మీరు ఆశ్చర్యపోతారు" అంది మహాలక్ష్మి.

"మనవడికి హోంవర్క్ ఈవిడే చేయించాలి, అలాగే స్కూల్లో మనవడి స్టూడెంట్, పేరెంట్ టీచర్ల మీటింగ్‌కి ఈవిడే వెళుతుంది. ఇలా ఇంట్లో అష్టావధానం చేసి, మళ్లీ ఆఫీసుకు వచ్చి, ఇక్కడ భారమంతా నెత్తినేసుకుంటుంది" అంది మహాలక్ష్మి.

"మందస్మిత గురించి తెలిసి, ఆవిడ సెలవు పెట్టిందా?" అనడిగాడు షణ్ముఖ రావు.

"అంతే అయ్యుంటుంది సార్..." అంది మహాలక్ష్మి.

ఆ మాటలకు ఆలోచనల్లో పడ్డాడు షణ్ముఖ రావు. తన సీట్లోంచి లేచి, కేబిన్‌లో అటూ ఇటూ తిరిగాడు.

"మనం వెంటనే వసుంధర గారింటికి వెళ్లాలి. ఆవిడ ఎలా ఉందో చూద్దాం. రండి నా కారులో వెళదాం" అన్నాడు షణ్ముఖరావు.

"సరే సార్..." అంటూ మహాలక్ష్మి కేబిన్‌లోంచి బయటకు వచ్చిన షణ్ముఖరావుని అనుసరించింది.

బాస్ కేబిన్‌లోంచి బయటకు రాగానే, అంతవరకూ పనులు మానేసి మందస్మిత గురించిన చర్చల్లో ఉన్నవారంతా ఇహంలోకి వచ్చి, తమ పనుల్లో మునిగిపోయారు.

అరగంట తర్వాత షణ్ముఖరావు, మహాలక్ష్మితో కలసి వసుంధర ఇంటికి చేరుకున్నాడు.

షణ్ముఖరావు కారు వంద ఇళ్లున్న గేటెడ్ కమ్యునిటీలోకి ప్రవేశించగానే, అదే సమయంలో బయటకు వెళ్తున్న వసుంధర భర్త సతీష్ కారు కనిపించింది.

షణ్ముఖరావు గబగబా కారుదిగి, అతని కారును ఆపాడు.

"సతీష్‌గారూ... మేము మీ ఇంటికే వస్తున్నాం" అన్నాడు.

"వసుంధర నిద్రపోతోంది. ఇంట్లో ఎవరూ లేరు. ఇప్పుడు దేనికి?" అన్నాడు సతీష్.

"మేడం నిద్రపోతున్నారా! ఒకసారి చూసొద్దామని" అంది మహాలక్ష్మి

సతీష్ వారివంక ఇబ్బందిగా చూసి 'నేను యూనివర్సిటీకి వెళ్లే టైం అయ్యింది. తను నిద్రపోతోంది. మీరు మరోసారి వస్తే బాగుంటుందేమో!" అన్నాడు.

"లేదు సార్... వసుంధర గారిని అర్జెంటుగా చూడాలి." అన్నాడు షణ్ముఖ రావు.

"సరే... నేను లేటుగా వస్తానని, యూనివర్సిటీకి ఫోన్ చేస్తానులే" అంటూ అయిష్టంగానే చెప్పి, తన కారును వెనక్కి తిప్పాడు.

షణ్ముఖరావు కారును, డ్రైవర్ పార్క్ చేసిన తర్వాత, వసుంధర భర్త సతీష్‌తో కలసి వారి అపార్ట్‌మెంట్ దగ్గరకి చేరుకున్నారు ముగ్గురూ.

“మందస్మితను మీరు చూసేవుంటారు. ముట్టుకుని చూస్తేనేగాని మరమనిషి అని తెలియదు. ఆ రోబోని దక్షిణ కొరియా నుంచి తెప్పించాం. మందస్మిత మొహంలో 62 హావభావాలు ప్రకటించగలదు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, విజువల్ డేటా ప్రోసెసింగ్, ఫేషియల్ రికగ్నేషన్, వాయిస్ రికగ్నేషన్ వంటి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ మీద ఈ రోబో పనిచేస్తుంది.

సతీష్ తలుపు తీసి, వాళ్లని కూర్చోమని ‘ఇంకా తను నిద్రపోతూనే ఉంది” అన్నాడు.

“ఉదయం నుంచి ఇంకా లేవలేదా?” అనడిగింది మహాలక్ష్మి.

“లేచింది. మాకందరికీ కాఫీలు ఇచ్చింది. అలాగే స్కూలుకు వెళుతున్న మనవడికి, నాకు లంచ్ బాక్స్‌లు సర్దింది. అమ్మాయి, అల్లుడు నైట్ షిఫ్ట్ చేసొచ్చి నిద్రపోతున్నారు. ఈ రోజు ఆఫీసుకు సెలవు పెట్టాను, అలసటగా ఉంది అని పడుకుంది” అన్నాడు సతీష్?

“మేడం ఎలా ఉన్నారు?” అన్నాడు షణ్ముఖరావు.

“బాగానే ఉంది! ఎందుకలా అడుగుతున్నారు?” అన్నాడు సతీష్ ఆశ్చర్యంగా.

“తన కొలిగ్ ఆత్మహత్య చేసుకుంటే, ఆవిడ బాధపడకుడా ఉంటారా?” అన్నాడు షణ్ముఖరావు.

“కొలీగా... చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారు.” అంటూ నవ్వాడు సతీష్.

“లేదులెండి... మందస్మితతో మేడంకి చాలా అటాచ్‌మెంట్ ఉంది. పైగా మందస్మితను తీర్చిదిద్దింది మేడంగారే! ఎంతసేపయ్యింది మేడం నిద్రపోయి?” అన్నాడు షణ్ముఖరావు.

“నేను వచ్చేముందే. అసలు పగలెప్పుడూ నిద్రపోదు. ఒక అరగంట అయ్యుంటుందేమో” అన్నాడు సతీష్.

“ఒకసారి లేపండి, నాకెందుకో భయంగా ఉంది” అన్నాడు షణ్ముఖరావు.

“మీరు చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారు. ఆవిడ నిద్రపోతుందని చెప్పాను కదా!” అన్నాడు సతీష్.

వాళ్లిద్దరూ అలా మాట్లాడుకుంటుండగానే మహాలక్ష్మి, వసుంధర బెడ్‌రూమ్ దగ్గరకు వెళ్లి “మేడం... మేడం...” అని పిలిచింది.

ఆ గదిలో మంచంమీద, అసలే తెల్లగా ఉండే వసుంధర, మరింత తెల్లగా, రక్తం లేనట్టుగా ఒక పిండి బొమ్మలా కనిపించింది, తను వేసుకొన్న ఆ నైటీలో.

ఆ గదిలోకి వచ్చిన సతీష్, “వసూ... వసూ...” ఆమె భుజాల్ని కదిపాడు.

ఆమె కళ్లు తెరవలేదు.

అంతవరకూ ప్రశాంతంగా ఉన్న సతీష్ మొహంలోని భయాన్ని గమనించారు ఆ ఇద్దరూ.

వేగంగా నడుస్తూ, పక్కగదిలో పడుకొని ఉన్న కూతుర్ని, అల్లుడ్ని లేపి తీసుకొచ్చాడు.

కళ్లు నులుముకుంటూ, నిద్ర మొహాల్తో వచ్చిన ఆ ఇద్దరూ, సతీష్ వంక చూశారు.

“అమ్మ లేవట్లేదు” అన్నాడు సతీష్ కూతురుతో కంగారుగా.

“అలసటగా ఉంది, నిద్ర పట్టటం లేదు.. అంటూ మా దగ్గరున్న నిద్రమాత్రల సీసా అడిగింది అమ్మ.

రాత్రిళ్లు డ్యూటీ చేసొచ్చి, పగలు నిద్రపట్టక పోతే, నేనూ, మా ఆయన అప్పుడప్పుడు వేసుకుంటాం”

కూతురు ఆ విషయం చెప్పగానే “మైగాడ్” అన్నాడు సతీష్.

అతనలా షాక్ తినడానికి కారణం, ఆమె బెడ్ పక్కన ఉన్న నిద్ర మాత్రల సీసా, ఖాళీగా ఉంది.

“మీరిచ్చినప్పుడు ఎన్ని మాత్రలున్నాయి?” అన్నాడు సతీష్, కూతురి వంక భయంగా చూసి.

“దాదాపు అరడజను మాత్రలు పైగానే ఉన్నాయి.” అంది కూతురు.

వెంటనే సతీష్ అంబులెన్స్‌కి ఫోన్ చేశాడు.

పావుగంటలో అంబులెన్స్ వారింటికి రావడం, వసుంధరను ఆస్పత్రికి తీసుకెళ్లడం జరిగింది.

వారం రోజుల తర్వాత ఆస్పత్రి నుంచి క్షేమంగా బయటకు వచ్చిన వసుంధరని చూడ్డానికి, షణ్ముఖరావు, ఆమె ఆఫీసు సహచరులు వారింటికి వచ్చారు.

వసుంధర లోపల గదిలో పడుకుంది.

వసుంధర భర్త సతీష్, వంటగదిలోంచి కాఫీ కప్పులతో వచ్చి కాఫీ కప్పులందించడం, షణ్ముఖరావుతో పాటు మిగతా వారికి కూడా ఆశ్చర్యం కలిగించింది.

ఆ ఇంటికి వచ్చిన సందర్శకులు ఎదురు చూడని దృశ్యం ఇది.

కాఫీ తాగడం పూర్తిచేసిన షణ్ముఖరావు వంక చూసి

“మీతో రెండు నిమిషాలు మాట్లాడాలి సార్” అన్నాడు సతీష్.

భార్య పడుకున్న గదిలోకి కాకుండా, కూతురు, అల్లుడు ఉండే బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లాడు.

“మీ అమ్మాయి లేదా?” అనడిగాడు షణ్ముఖరావు.

“అల్లుడు, కూతురు డ్యూటీలైలు మార్చుకున్నారు. ఇప్పుడు వారికి పగలు డ్యూటీ. మనవడిని స్కూల్లో వారే దింపుతున్నారు.” చెప్పాడు సతీష్.

ఆ గదిలో షణ్ముఖరావును కూర్చోబెట్టి, అతని రెండు చేతులూ పట్టుకుని

“మీకు నేను చాలా థాంక్స్ చెప్పాలి. ఆరోజు మీరు గనుక రాకపోతే, ఎక్కువ మోతాదులో నిద్రమాత్రలు వేసుకున్న నా భార్య చనిపోయేది. మా ఇంటి దీపాన్ని మేము కోల్పోవాల్సి వచ్చేది. అసలు మీకు ఆ సమయంలో మా ఇంటికి రావాలని ఎందుకు అనిపించింది? మీరు రాకపోయుంటే నేను ఆఫీస్‌కు వెళ్లి పోయేవాడిని. నైట్ వర్క్ చేసొచ్చిన కూతురు, అల్లుడు కూడా గమనించక పోయేవారు. అలా నా భార్య నిద్రలోంచి, శాశ్వత నిద్రలోకి జారుకునేది.” అలా చెప్తున్నప్పుడు అతని కళ్లు తడిశాయి.

అతని వంక జాలిగా చూసి ‘మా ఆఫీసులో పనిచేసే మందస్మిత సూసైడ్ చేసుకుంది. దాని ప్రభావం వసుంధర గారిమీద ఉంటుందేమో అని అనిపిం చింది.”

“అలా ఎలా? ఆత్మహత్య చేసుకున్నది మనిషి కాదు, మరమనిషి. ఒక హూమనాయిడ్ రోబో. మీరు మందస్మిత అని పేరుపెట్టి, ఆమెను మీ ఆఫీసులో ఒక సహచర ఉద్యోగిగానే ట్రీట్ చేస్తున్నారు. అఫ్‌కోర్స్ మందస్మిత పూర్తిగా వసుంధర కంట్రోల్‌లో ఉంటుంది. రోబో ఆత్మహత్య చేసుకోవడం వల్ల వసుంధర ఆత్మహత్య ప్రయత్నం చేసిందా?” అన్నాడు సతీష్ ఆశ్చర్యంగా.

“మందస్మితను మీరు చూసేవుంటారు. ముట్టుకుని చూస్తేనేగాని మరమనిషి అని తెలియదు. ఆ రోబోని దక్షిణ కొరియా నుంచి తెప్పించాం. మందస్మిత మొహంలో 62 హావభావాలు ప్రకటించగలదు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, విజువల్ డేటా ప్రోసెసింగ్, ఫేషియల్ రికగ్నేషన్, వాయిస్ రికగ్నేషన్ వంటి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీమీద ఈ రోబో పనిచేస్తుంది. అయితే ఈ రోబో మా ఆఫీసుకు వచ్చినప్పటి నుంచి వసుంధర గారు ఆ రోబోకి పనులు అప్పగించడం దగ్గర్నుంచి, ఎంత క్రమశిక్షణతో పనిచేయాలో, ఎన్ని వందల మందికి సమాధానం చెప్పాలో తనే స్వయంగా ఆ డేటాను ఫీడ్ చేసింది. పని ఒత్తిడి, ఉద్యోగంలో జరిగే కార్యాలయంలో వేధింపులు వంటివి భరించలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు గురించి మనం వింటూ ఉంటాం. భావోద్వేగాలు, మానసిక సంఘర్షణలు మనుషులకు మాత్రమేనా? అవి తయారు చేసే మర మనుషులకు ఉంటాయా? ఇది నిజమే అని నిరూపితమైంది.

దక్షిణ కొరియాలోని ఒక కంపెనీలో విధులు నిర్వహించే రోబో ఆత్మహత్య చేసుకున్న వార్తలు మనం విన్నాం. ఇప్పుడు ఆత్మహత్య చేసుకున్న మందస్మితది రోబో చేసుకున్న రెండో ఆత్మహత్య. మందస్మిత

ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ నిర్విరామంగా పనిచేస్తుంది. అంత ఒత్తిడితో పనిచేసిన ఆమెకి విధులు ముగించిన తర్వాత కూడా, రాత్రంతా తనలోకి డేటా పంపబడుతుంది. మా కంపెనీలో ఉద్యోగుల ఇన్ అండ్ ఔట్ దగ్గర, ఎలివేటర్స్ దగ్గర, లిఫ్ట్ దగ్గర నుంచుని సలహాలు, సూచనలు ఇస్తుంది. ఆఫీసులోని సిబ్బందికి కావాల్సిన టీ, కాఫీలతో పాటు వివిధ విభాగాలకు ఫైల్స్ అందజేస్తుంది. ఆత్మహత్య చేసుకునే ముందురోజు సాయంత్రం రోబో ఆఫీసులో పరధ్యానంగా తిరుగుతూ కనిపించిందని ఉద్యోగులు గమనించారు. ఉదయం తొమ్మిది గంటలకు రోబో స్తబ్దుగా అయిపోయింది. ఏ సంకేతాలూ లేకపోవడంతో ఆఫీసు సిబ్బంది వెళ్లి చూడగా, బాల్కనీ నుంచి కిందకి దూకినట్లు అనిపించింది. అప్పుడు ఆ రోబోలోని డేటాను ఎనాల్సిస్ చేయగా, అధిక పనిభారంతో రోబో ఆత్మహత్య చేసుకున్నట్టుగా మా ఎనలిస్ట్‌లు ధ్రువీకరిస్తున్నారు. అయితే... ఈ సందర్భంగా నాకు ఒక విషయం గుర్తుకొస్తోంది. ఇది ఎడారుల్లో జరిగే విషయం. ఎడారుల్లో నివసించేవారు ఒంటెల్ని ప్రయాణ సాధనంగా వాడతారు. దూర ప్రయాణాలు చేసేటప్పుడు ఎక్కువ రోజులకు సరిపడే నీరు, ఆహారాన్ని ఆ ఒంటెతో మోయిస్తారు. ఆ ఒంటెలు చేత ఎంత బరువు మోయించ వచ్చో తెలుసుకోవాడానికి ఒక పద్ధతి ఉంటుంది. ఒంటెని ఒక నాలుగు ఇటుకల మీద నిలబెడతారు. ఒక్కో కాలు ఒక్కో ఇటుక మీద ఉంటుంది. అలా నుంచోబెట్టి, దానిమీద బరువులు వేయడం మొదలెడతారు. ఒక దశలో ఇటుకలు నన్నగా పగుళ్లు ఇవ్వడం మొదలవుతుంది. మొదటిసారి పగలడం గమనించగానే, బరువు వేయడం ఆపేయాలి. ఆపైన ఒక్కటంటే ఒక్క గడ్డిపోచ బరువేసినా, ఆ ఒంటె కూలిపోయి, చనిపోతుంది. అరటన్ను పైగా బరువు మోసినా ఒక్క గడ్డిపోచ వల్ల దాన్ని భరిచేశక్తి దాటి కుప్పకూలిపోతుంది. ఇది జంతువులకే కాదు, మర మనుషులకే కాదు, మనుషులకూ వరిస్తుంది. ఈ శాస్త్రీయ సూత్రానికి మానసిక శాస్త్రవేత్తలు 'లాస్ట్ స్ట్రా ఆన్ ది కేమిల్స్ బ్యాక్' అని పేరు పెట్టారు.''

షణ్ముఖరావు చెప్పడం ముగించకుండానే ఆ గదిలోకి సతీష్ కూతురు ప్రవేశించింది, చేతిలో డైరీతో.

ఆమె కన్నుల నుంచి అశ్రుధారలు...

''ఏంటమ్మా ఏమైంది?'' అన్నాడు సతీష్ కంగారుగా.

తండ్రికి డైరీని అందజేసింది.

భార్య రాసిన ఆ డైరీని చదివిన సతీష్ కన్నీరు జలజలా రాలింది.

''అవును మీరేం చెప్పబోతున్నారో మాకర్థ మయ్యింది. వసుంధర ఆత్మహత్య ఎందుకు చేసుకో బోయిందో, మీరెలా ఊహించారో నాకు పూర్తిగా అవగతమైంది.'' అన్నాడు సతీష్, షణ్ముఖరావు వంక చూసి.

ఒక్కక్షణం ఆగి చెప్పడం మొదలెట్టాడు. ''అవును. 'నువ్వే నేను, నేనే నువ్వు' అనుకుంటూ వసుంధర మందస్మితతో మమేకమయ్యింది. వసుంధర ఇంట్లో ఉన్నంతసేపూ ఇంట్లోవారి అవసరాలు తీర్చడం కోసం పనిచేస్తూనే ఉంటుంది. ఎవరినీ ఏ పనీ చేయనివ్వదు. ఇంటి భారమంతా మోసే ఆమె, ఆఫీసులోనూ పనుల్తో తలమునకలవుతుంది. ఇంట్లో పనిచేసినట్టే ఆఫీసులోనే అవిశ్రాంతంగా పనిచేస్తుంది. మనం ఏం విత్తుతామో అదే దక్కుతుంది అంటారు. 'యద్భావం తద్భవతి'లోని పరమార్థం అదే. వసుంధర తన ఆత్మనే మందస్మితలో ప్రవేశపెట్టింది. అయితే మీరు చెప్పినట్టు మనిషైనా, మరమనిషైనా, జంతువైనా ఒక స్థాయి దాటిన తర్వాత ఏ కొద్ది ఒత్తిడిని భరించలేరు. వసుంధర విషయంలో అదే జరిగింది. ఆఫీసు పని ఒత్తిడి, ఇంటిపని ఒత్తిడి తట్టుకోలేకపోయింది. ఆ ఒత్తిడిలో నిద్రమాత్రలు వేసుకొని శాశ్వతంగా నిద్రలోకి జారుకోవాలనుకుంది.''

సతీష్ తన సంభాషణను ముగించకుండానే

వసుంధర ఇంట్లో ఉన్నంతసేపూ ఇంట్లోవారి అవసరాలు తీర్చడం కోసం పనిచేస్తూనే ఉంటుంది. ఎవరినీ ఏ పనీ చేయనివ్వదు. ఇంటి భారమంతా మోసే ఆమె, ఆఫీసులోనూ పనుల్తో తలమునకలవుతుంది. ఇంట్లో పనిచేసినట్టే ఆఫీసులోనే అవిశ్రాంతంగా పనిచేస్తుంది. మనం ఏం విత్తుతామో అదే దక్కుతుంది అంటారు. 'యద్భావం తద్భవతి'లోని పరమార్థం అదే.

''నేను అడ్డు వస్తున్నందుకు క్షమించండి. మందస్మిత ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ఏమిటో అర్థమైన తర్వాత నేను మొదటిగా భయపడింది వసుంధర గారి గురించే. నిరంతరం వసుంధర గారిని అనుకరించి, అనుసరించే మందస్మితలో ఆత్మహత్య చేసుకోవాలనే భయంకరమైన ఆలోచన ఎలా వచ్చింది? మందస్మితలోని ఫీలింగ్స్‌ని, మరమనిషైనా ఆ రోబో చర్యల్ని, ప్రతి చర్యల్ని నియంత్రించేది వసుంధరగారే కదా! అలా ఆలోచిస్తూనే నేను భయపడ్డాను. మందస్మితలో మొదలైన సూసైడల్ టెండెన్సి గురించిన ఆలోచనలు వసుంధరవే. మందస్మిత పూర్తిగా వసుంధర గారి ఆలోచనలతోటి, ఆమె బ్రెయిన్‌తోనే పనిచేస్తుంది.'' అన్నాడు షణ్ముఖరావు.

''అవును. మీరు చెప్పింది వాస్తవమే. ఈ డైరీలో తను రాసింది అదే.'' అంటూ చదవడం ప్రారంభించాడు.

'నేను నిరంతరం టెన్షన్ పడుతూ ఉంటాను. ఇంట్లోవారికి, బయటవారికి కూడా నా సహాయ సహకారాలు అందాలని ఆశిస్తాను. స్వయంగా మా ఆయనకు కప్పు కాఫీ ఇవ్వాలి. ఇంట్లో వాళ్లకు నా చేతులతో వండిపెట్టాలి. మనవడిని స్కూల్లో దింపాలి. అదేవిధంగా అవసరాలూ తీర్చాలి. అయితే నేను ఈ రెండు పనులూ చేయలేకపోతున్నాను. చేయలేననే ఒత్తిడి నాకు మరింత భారంగా అనిపిస్తోంది. నాలాంటి మనస్తత్వం ఉన్న మహిళలకు రిటైర్మెంట్ చావుతోటే. అందుకే చావడానికి నిర్ణయించాను. ఇది నేను సొంతంగా తీసుకున్న నిర్ణయం. ఇందులో ఎవరికీ సంబంధం లేదు. ఇట్లు వసుంధర'

ఇది డైరీలో వసుంధర రాసుకున్న మరణ వాగ్మూలం'' అన్నాడు సతీష్.

''సమయానికి మనం మెలకువగా ఉండడంతో ఆమె చావును ఆపగలిగాం. ఇప్పటికైనా మనం ఆమె ఆవేదనను, అంతర్మథనాన్ని గుర్తించాలి. పండ్లు కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు...శక్తివంచన లేకుండా పనిచేసేవసుంధరగారి లాంటి వర్కోహాలిక్‌లకు మా ఆఫీసుల్లో పని చెప్తారు. అయితే ఇప్పటి నుంచి ఆ పనిని అందరూ షేర్ చేసుకుంటాం'' అన్నాడు షణ్ముఖరావు.

''అవును వసుంధరని ఆఫీసులోనే కాదు, ఇంట్లోనూ వంటింటి కుందేలుగా మార్చేశాం. ఆమె చేసే పనిని మిగతావారందరూ చేయాలని నిర్ణయించుకున్నాం. ఇది మేమే కాదు, వసుంధరలాంటి గృహిణుల గంటల బతుకుల నుంచి వారిని విముక్తి చేయడానికి ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులందరూ తీసుకోవాల్సిన నిర్ణయం.'' సతీష్ చెప్పడం ముగించాడు.

అంతలో ఆ గదిలోకి వచ్చిన వసుంధర అందరివంకా చూసి, చిన్నగా నవ్వి 'మీరంతా కాఫీలు తాగారా?'' అంది

''మావి అయిపోయాయి...నీకోసం కాఫీ తీసుకొస్తానుండు'' అంటూ వంటగదిలోకి వెళ్తున్న భర్తవంక ఆశ్చర్యంగా చూస్తూండిపోయింది వసుంధర.

వచ్చేవారం కథ..
భారతి అనే నేను
– దుద్దుంపూడి అనసూయ

కాకోరి.. నులి వెచ్చటి

ఆగస్ట్ 9, 1925.

ఆ వెన్నెల రాత్రిలో షహరాన్‌పూర్ రైలు మార్గంలో నంబర్ 8 రైలు లక్నో వెళుతోంది. అంతకు ముందు రాత్రి హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు వేసుకున్న ప్రణాళిక ప్రకారం లక్నోకి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకోరి అనే చిన్న పట్నంలో ఆ రైలును చైన్ లాగి ఆపేశారు. గార్డు పెట్టెలో ఉన్న రూ. 8,000 తమ స్వాధీనం చేసుకున్నారు. ఇదే కకోరి కుట్ర కేసు.

భారత స్వరాజ్య సమర చరిత్రలో కాకోరి కేసుకు ప్రత్యేక స్థానం ఉంది. చరిత్ర పార్శ్వపుస్తకాలలో తగిన చోటు లభించకున్నా, ఒక ఉత్తేజకర సంఘటనగా దేశభక్తులు భావిస్తారు. తీవ్ర జాతీయవాద పంథాకు ఇదొక కొండగుర్తు. తరువాత ఆ తరహాలో విప్లవ కార్యకలాపాలకు ప్రభుత్వం ధనాన్ని స్వాధీనం చేసుకోవడం మొదలయింది. 1925లో కాకోరి ఘటన జరిగింది. అంటే ఇది కాకోరి కుట్ర కేసు శతాబ్ది ఉత్సవాల సమయం.

లక్నోకు సమీపంలో కాకోరి ఉంది. బ్రిటిష్ ఇండియా మీద జరిపిన తిరుగుబాటులో భాగంగా హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ ఈ సాహసం చేసింది. తరువాత ఇదే హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీగా అవతరించింది. దేశ స్వాతంత్ర్యం కోసం తీవ్ర జాతీయవాదం, హింసాయుత పంథాను అనుసరించిన సంస్థ ఇది. ఇదే సంస్థ సభ్యులు రామ్‌ప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లాఖాన్ ఈ సాహసానికి వెనుక ప్రణాళికలో కీలక పాత్ర పోషించారు. తమ పోరాటానికి కావలసిన నిధుల కోసం, ఆయుధాలు కొనుగోలు చేయడానికి వారు ఈ సాహసం చేశారు. 1922లో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని హఠాత్తుగా నిలిపివేయడంతో దేశ యువతలో తీవ్ర నైరాశ్యం నెలకొన్నది. అదే తీవ్ర జాతీయవాదం రూపంలో బయటపడింది. గదర్‌పార్టీ పంథాను చాలామంది అనుసరించడం ఆరంభించారు. ఒకనాడు భారత జాతీయ కాంగ్రెస్‌లో పనిచేసిన వారు ఎందరో గాంధీజీ నిర్ణయాన్ని సహించలేక హింసాయుత పంథాలోకి వెళ్లిపోయారు. హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపన కూడా అలాంటిదే.

షహరాన్‌పూర్ మార్గంలో వెళ్లే నంబర్ 8 రైలును ఆపి అందులో వెళుతున్న డబ్బును స్వాధీనం చేసుకోవాలని ఆగస్ట్ 8, 1925న విప్లవకారులు పథకం వేశారు. అన్ని రైల్వే స్టేషన్‌లలోను వచ్చిన డబ్బును లక్నో చేర్చడానికి గార్డు గదిలో దాచి పెట్టారు. దానిని మొత్తం తమ స్వాధీనం చేసుకున్నారు. రైలులో ఉన్న ప్రయాణికులకు హాని తలపెట్టడం విప్లవకారుల ఉద్దేశం కాదు. కానీ గార్డులకీ, విప్లవకారులకీ మధ్య జరిగిన కాల్పులలో అహ్మద్ అలీ ఒక ప్రయాణికుడు చనిపోయాడు. ఇతడు వేరే బోగీలో ఉన్న తన భార్యను చూడడానికి వెళుతూ తూటా తగిలి చనిపోయాడు. దీనితో ఈ కేసును హత్య కేసుగా నమోదు చేశారు.

డబ్బును స్వాధీనం చేసుకునే పథకం రచించారు. తరువాత ఇక వేట మొదలయింది. రామ్‌ప్రసాద్ బిస్మిల్‌ను షాజహాన్‌పూర్‌లో ఆ సంవత్సరం అక్టోబర్ 26న అరెస్టు చేశారు. డిసెంబర్ 7,1926న అష్ఫాఖుల్లాను అరెస్టు చేశారు. మే 21,1926న విచారణ మొదలయింది.

డబ్బును తమ పరం చేసుకున్న తరువాత విప్లవ కారులు లక్నో పారిపోయారు. రామ్‌ప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ ఆజాద్, స్వరణ్‌సింగ్, సచీంద్ర బక్షి, కేశవ్ చక్రవర్తి, మన్మథనాథ్ గుప్తా, ముకుందలాల్, బన్వారీలాల్, కుందన్‌లాల్, ప్రణవేశ్ ముఖర్జీ కలసి ఈ రైలులో

విప్లవకారుల తరఫున గోవిందవల్లభ్ పంత్, చంద్రభాను గుప్తా, గోపీనాథ్ శ్రీవాస్తవ, ఆర్ఎం బహదూర్‌జీ, కృపాశంకర్ హజేలా, బీకే చౌధురి, మోహన్‌లాల్ సక్సేనా, అజిత్‌ప్రసాద్ జైన్ వాదించారు. రామ్‌ప్రసాద్ బిస్మిల్ మాత్రం తన కేసు తానే వాదించుకున్నాడు. కాకోరి కుట్ర కేసు లేదా దోపిడీ

రామ్‌ప్రసాద్ బిస్మిల్

'సర్ఫరోషికీ తమన్నా' వంటి విప్లవగీతాన్ని తన గళంతో మారుమోగించిన వారు రామ్‌ప్రసాద్ బిస్మిల్. ఆయన ఎంత గొప్ప విప్లవకారుడో, అంత గొప్ప కవి. బిస్మిల్ ఆయన కలం పేరు. అంటే గాయపడిన అని అర్థం. మరొక అర్థం కూడా ఉంది. అదే అవిశ్రాంత పథికుడు. జూన్ 11, 1897న ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లాలో పుట్టారు. తల్లి మురళీధర్, తల్లి మూల్‌మతి. బిస్మిల్ ఆర్య సమాజ్ సభ్యుడు. జాతీయ కాంగ్రెస్ మితవాద భావాలతో, మార్గంతో సరిపడక మాతృవేది అనే విప్లవ సంస్థను నెలకొల్పాడు. ఆయన మీద మరొక కుట్ర కేసు కూడా ఉంది. అదే మొయిన్‌పురి కేసు. నిషిద్ధ సాహిత్యం పంచినందుకు ఈ కేసు (1918) పెట్టారు. దేశప్రజలకో సందేశం, మొయిన్‌పురి ప్రమాణం పేరుతో రెండు కరపత్రాలు ఆయన పంచారు. ఆయనను కాకోరి కుట్ర కేసుతో డిసెంబర్ 19, 1927న గోరఖ్‌పూర్ జైలులో ఉరితీశారు.

ప్రజలకు పట్టని ప్రదర్శనశాల

కాకోరి రైల్వే స్టేషన్‌లో 1925 నాటి చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఒక వస్తు ప్రదర్శన శాల ఏర్పాటు చేశారు. వీటిలో విప్లవకారులు డబ్బు తీసుకున్న ఇనప్పెట్టె, రైళ్ల రాకపోకలను తెలియచేసే గంట, ఈ ఘటనను వివరించే 18 పత్రాలు ఇందులో ఉన్నాయి. ఆజాదీ కా అమృతోత్సవ్ సందర్భంగా కాకోరి స్టేషన్‌కు కొత్త మెరుగులు దిద్దారు. కానీ ఈ ప్రదర్శనశాలను వీక్షించడానికి సంవత్సరానికి 20 నుంచి 30 మందికి మించి రావడం లేదు. ఆగస్ట్ 15 సందర్భంగాను, ముగ్గురు విప్లవకారులను ఉరితీసిన డిసెంబర్ మాసంలో తప్ప మిగిలిన కాలాలలో ఎవరూ ఇటు వైపే రారని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక రైల్వే ఉద్యోగి చెప్పడం విశేషం. ప్రభుత్వం ఎంత శ్రద్ధ చూపుతున్నా ప్రజలు స్పందించడం లేదని ఆయన అన్నారు. అందుకే స్వతంత్ర సమర చరిత్రలోని ఒక కీలక ఘట్టం ఇలా ఊరూ పేరూ లేకుండా ఉండిపోయిందని ఆయన వాపోయారు. అసలు ఇక్కడ ఇలాంటి ఒక ప్రదర్శన శాల ఉందన్న సంగతి కూడా చాలామంది స్థానికులకే తెలియదని ఆయన చెప్పారు.

నెత్తుటి ఝరి

కేసు లేదా కాకోరి కండ్‌కు సంబంధించి 40 మంది సమర యోధులను అరెస్టు చేశారు. వీరిలో చంద్రధర్ జోహ్రీ, శీతాల సాహి, జ్యోతిశంకర్ దీక్షిత్, భూపేంద్రనాథ్ సన్యాల్, దామోదర్ స్వరూప్‌సేథ్, రామ్‌నాథ్ పాండే, దేవదత్ భట్టాచార్య, యోగేశ్ చంద్ర చటర్జీ, గోపీ మోహన్, రామ్‌దత్ శుక్లా ఉన్నారు. జూలై 1927లో తీర్పు వెలువడింది. 28 మంది క్రియాశీలక సభ్యులను దోషులుగా చేర్చారు. సరైన సాక్ష్యాధారాలు లేనందున 15 మందిని నిర్దోషులగా విడిచిపెట్టారు. రామ్‌ప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా, ఠాకూర్ రోషన్‌సింగ్, రాజేంద్ర లాహిరిలకు మరణదండన విధించారు. సచీంద్ర బక్షీ, సచీంద్రనాథ్ సన్యాల్‌లను అండమాన్ జైలుకు పంపించారు. మన్మథనాథ్ గుప్తాకు 14 సంవత్సరాలు, రామ్‌కిషన్ ఖాత్రి, ముకుంద లాల్, రాజ్‌కుమార్ సింగ్, ఓవింద్ చరణ్‌కర్, యోగేశ్ చంద్ర చటర్జీలకు పదేళ్ల వంతున కారాగార శిక్ష విధించారు. సురేశ్ చరణ్ భట్టాచార్య, విష్ణు శరణ్ దబ్లిష్‌లకు ఏడేళ్లు వంతున జైలు శిక్ష పడింది. ప్రేమ్‌కృష్ణశర్మ, భూపేన్‌నాథ్ సన్యాల్‌కు ఐదేళ్లు వంతున శిక్ష పడింది. కేశబ్ చక్రవర్తికి 4 ఏళ్ల జైలు శిక్ష విధించారు. వీరిని వేర్వేరు జైళ్లకు పంపినప్పటికీ తమ పోరాట పటిమను వీడలేదు. తమకు మెరుగైన సదుపాయాలు ఉండాలని ఆందోళన చేశారు. మరణ దండన పడిన ఆ నలుగురిని 1927 డిసెంబర్ 17–19 తేదీల మధ్య ఉరి తీశారు.

కాకోరి ఉదంతం ఉత్తర భారతదేశంలో తీవ్ర జాతీయవాదులకు కొంత నిరాశను మిగిల్చింది. కానీ వారి ఆవేశాన్ని చల్లార్చలేకపోయింది. దీని తరువాత ఇదే పంథాలో బ్రిటిష్ ఇండియాలో చాలా దాడులు జరిగాయి. బిజయ్‌కుమార్ సిన్హా, శివవర్మ, జయదేవ్ కపూర్ (అంతా ఉత్తరప్రదేశ్‌వారు), భగత్‌సింగ్, భగవతి చరణ్ వోహ్రా, సుఖదేవ్ (పంజాబీలు) హిందుస్తాన్ రివల్యూషనరీ అసోసియేషన్ పునరుద్ధరించాలని నడుం కట్టారు. దీనికి చంద్రశేఖర్ ఆజాద్‌ను నేతను చేయాలని భావించారు. వీరిలో కొందరు సామ్యవాద సిద్ధాంతంపట్ల ఆకర్షితులయ్యారు కూడా. ఈ ఉద్దేశంతోనే 1928 సెప్టెంబర్ 9,10 తేదీలలో ఢిల్లీలోనే ఫిరోజ్‌షా కోట్ల మైదానంలో సమావేశమయ్యారు. అదే హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌గా అవతరించింది.

అష్ఫాఖుల్లా ఖాన్

అష్ఫాఖుల్లా ఖాన్ కూడా షాజహాన్‌పూర్ జిల్లాకు చెందినవారే. ఆయన పఠాన్ భూస్వామి కుమారుడు. షఫీకుల్లా ఖాన్, మఝురున్నిసా తల్లిదండ్రులు. ఖాన్ ఏడో తరగతి చదువుతుండగా పాఠశాల మీద పోలీసులు దాడి చేశారు. మెయిన్‌పురి కుట్ర కేసులో సభ్యుడైన రాజారాం భారత్యా అదే తరగతిలో ఉన్నాడు. అతడిని అరెస్టు చేశారు. ఆ ఘటనే ఖాన్ ఉద్యమంలో చేరడానికి ప్రేరణ కలిగించింది. మెయిన్‌పురి కుట్ర కేసులో ఉన్న రామ్‌ప్రసాద్ బిస్మిల్‌ను వెళ్లి కలుసుకుని తన కోరిక చెప్పాడు. ఈయన కూడా కవే. హస్రత్ అనే మారు పేరుతో కవిత్వం రాసేవాడు. కాకోరి కుట్ర కేసుతో ఈయనను ఫైజాబాద్ జైలులో డిసెంబర్ 19, 1927న ఉరి తీశారు.

రాజేంద్రనాథ్ లాహిరి

కాకోరి కుట్ర కేసులో మరణ దండన పడిన మరొక విప్లవ వీరుడు రాజేంద్రనాథ్ లాహిరి. బెంగాల్ ప్రెసిడెన్సీలోని లాహిరి మోహన్‌పూర్ (ప్రస్తుతం బాంగ్లాదేశ్‌లో ఉంది)ఆయన పుట్టారు. క్షితిశ్ మోహన్ లాహిరి కుమారుడాయన. ఆయన మీద దక్షిణేశ్వర్ బాంబు కుట్ర కేసు కూడా ఉంది. తరువాత బెంగాల్ నుంచి బెనారస్ వచ్చి చదువు ప్రారంభించారు. తరువాత ఉదంతంతో ఉరిశిక్ష పడింది. ఆయనను గోండా జిల్లా జైలులో డిసెంబర్ 17, 1927న ఉరి తీశారు.

‘ఉడుకు నెత్తురు లేకుంటే అదీ ఒక దేహమేనా?

‘సర్ఫరోషికి తమన్నా’ ఉర్దూలో వెలువడిన గొప్ప దేశభక్తి గేయం. ఉడుకు నెత్తురు లేకుంటే అదీ ఒక దేహమేనా? అని ప్రశ్నించాడు ఈ గీతంలో కవి. బిస్మిల్ అజమాబ్దిల్ ఉర్దూ అనే కవి రాశారు. 1921లో రాసిన ఈ గేయానికి శాశ్వతత్వం కల్పించిన మహనీయుడు రామ్‌ప్రసాద్ బిస్మిల్. ఈ గేయానికి గళమిచ్చిన ఆ గళాన్ని తరువాత ఉరితాడు చుట్టేసింది. ఈ గేయం మొదట ‘సాఖి’ అనే పత్రికలో వెలువడింది. రామ్‌ప్రసాద్ బిస్మిల్‌కే కాదు, చంద్రశేఖర ఆజాద్, భగత్‌సింగ్, అష్ఫాఖుల్లా ఖాన్ వంటి వారి త్యాగాల వెనుక ఈ గేయం ప్రభావం కనిపిస్తుంది. ‘సర్ఫరోషి కి తమన్నా అబ్ హమారే దిల్ మే హై...’ అంటూ సాగే ఈ సుదీర్ఘ గేయం అనువాదం చూద్దాం. మా గుండెలలో విప్లవించాలన్న ఆకాంక్ష మందుతోంది, ఇక శత్రువు (ఆంగ్లేయుడు) ఏం చేయగలడో చూస్తాం అంటూ సవాలు విసురుతూ సాగే ఈ కవిత చదవడం మంచి అనుభవం. దాని స్వేచ్ఛానువాదం:

మా గుండెలలో విప్లవకాంక్ష జ్వలిస్తోంది
మమ్మల్ని ఉరితీసే వాడి చేతుల సత్తువేమిటో మనమూ చూద్దాం!

అయినా నీవెందుకు అలా మౌనంగా ఉండాలి?
ఎవరిని చూసినా అలాగే మౌనంగా ఉంటున్నారు
ఈ దేశ, ఈ జాతి అమరవీరుడా! నీ కోసం నన్ను నేను అర్పించుకుంటాను
నీ శత్రువు కూడా నీ శౌర్యాన్ని శ్లాఘిస్తున్నాడు
సంఘర్షించాలన్న ఆకాంక్ష మా గుండెలలో ఉంది

ఆశలనే తంత్రులు నా చేతి నుంచి జారిపోకూడదని కోరుకుంటున్నాను
మా స్వప్నాలు మమ్మల్ని నిరాశ పరచకూడదని ప్రార్థిస్తున్నాను
అయినా క్రూరత్వంతో ఛిద్రమైతే అవీ ఆశలేనా?
అయినా క్రూరత్వంతో ఛిదమైపోతే అవీ ఆశలేనా?

మీ స్వర్ణాకృతికి మేం సరికొత్త నేపథ్యమిస్తాం
మా నెత్తురుతో మిమ్మల్ని అలంకరిస్తాం
నా దేశమా! నీ కోసం జీవితాన్ని త్యాగం చేస్తాను
నా దేశమా! నీ కోసం జీవితాన్ని త్యాగం చేస్తాను

మేం సుగంధాలమై మీ పొలాలలో గుబాళిస్తాం
రేపటి తరాలు పాడుకునే పాటలకు బాణీలమవుతాం

సమయం వచ్చినప్పుడు మేమేమిటో చూపిస్తాం
ఓ నీలాకాశమా!
మేం చేసేదేమిటో ఇప్పుడే ఎందుకు చెప్పాలి!
మా గుండెలలో ఉన్నదేమిటో ఇప్పుడే ఎందుకు విప్పాలి!
నెత్తుటి ఆశ, ప్రతీకారాలతో సాగడానికే ఇందులోకి వచ్చాం
మా జన్మభూమి మీద ప్రేమతో శత్రువు ఎదుటికి వెళతాం
సంఘర్షించాలన్న ఆకాంక్ష మా గుండెలలో ఉంది

శత్రువు కూర్చుని తుపాకీ ఎత్తితే
మేం కూడా అందుకు సిద్ధం, మా గుండెలు చూపిస్తాం
మా జాతి అవసరం కోసం నెత్తుటి హోలీ ఆడతాం
సంఘర్షించాలన్న ఆకాంక్ష మా గుండెలలో ఉంది

గుండెలలో సమరోత్సాహం ఉంటే ఏ కత్తీ కరాలను ఖండించలేదు
ఇప్పటివరకు ఎత్తిన శిరస్సులను వంచలేదు
అందుకోసం మన అంతరాళాలలో జ్వాలలు రేగుతూ ఉండాలి
సంఘర్షించాలన్న ఆకాంక్ష మా గుండెలలో ఉంది

ఉడుకు నెత్తురు లేకుంటే అదీ ఒక దేహమేనా?
ఒడ్డున నావలో కూర్చున్నవాడు పెను తుపానుకు ఎలా ఎదురొడ్డుతాడు?
సంఘర్షించాలన్న ఆకాంక్ష మా గుండెలలో ఉంది
శత్రువు చేతులలోని దమ్మేమిటో ఇప్పుడు మేం చూస్తాం.

– జాగృతి డెస్క్

సరికొత్త చరిత్రకు సింధు సై!

భారత బ్యాడ్మింటన్ శిఖరం పీవీ సింధు 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో ఏదో ఒక పతకం సాధించాలని కలలు కంటోంది. ఇప్పటి వరకూ కుమారి సింధుగా సాధించిన ఘనతను శ్రీమతి సింధుగానూ కొనసాగించాలని ఆశపడుతోంది...

ఒలింపిక్స్ బ్యాడ్మింటన్లో సింధు సాధించినన్ని పతకాలు మరే భారత క్రీడాకారిణి సాధించలేదు. 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన సింధు 2024 పారిస్ ఒలింపిక్స్ ప్రారంభరౌండ్లలోనే దారుణంగా విఫలమయ్యింది. పైగా 2024 సీజన్లో సింధును వరుస వైఫల్యాలు ఉక్కిరిబిక్కిరి చేశాయి. అయితే.. ఇటీవలే వివాహజీవితంలోకి అడుగుపెట్టిన సింధు 2028లో లాస్ ఏంజెలిస్‌లో జరిగే ఒలింపిక్స్‌లో ఏదో ఒక పతకం సాధించగలనన్న ధీమాతో ఉంది.

29 సంవత్సరాల వయసులోనే ఫిట్ నెస్ సమస్యలు ఎదుర్కొన్న సింధు 33 సంవత్సరాల వయసులో ఒలింపిక్స్ పతకం సాధించడం సంగతి అటుంచి.. అసలు ఒలింపిక్స్‌కు అర్హత సాధించ గలదా? అన్న సందేహాన్ని బ్యాడ్మింటన్ పండితులు, క్రీడావిశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సింధు మాత్రం రానున్న మూడేళ్లకాలంలో తాను గాయాల బారిన పడకుండా పూర్తిస్థాయిలో ఫిట్ నెస్‌ను కాపాడుకోగలిగితే ఏదో ఒక పతకం సాధించడం ఏమంత కష్టం కాబోదన్న ధీమాతో ఉంది.

గత విజయాల ప్రేరణతో....

క్రీడలు ఏవైనా.. క్రీడాకారుల జీవితాలలో గెలుపు, ఓటమి ఓ భాగమని, ఆడిన ప్రతిసారీ విజయం సాధించాలని, ఏదో ఒక పతకం నెగ్గి తీరాలన్న నియమం ఏదీలేదని సింధు చెబుతోంది. గత దశాబ్దకాలంలో తాను ఒలింపిక్స్, ప్రపంచ బ్యాడ్మింటన్, కామన్వెల్త్ గేమ్స్, ఆసియాక్రీడలతో సహా పలు అంతర్జాతీయ పోటీలలో 16 పతకాలు సాధించానని, గతంలో సాధించిన విజయాలు, పతకాలు తనకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయని సింధు ప్రకటించింది. విజయాలను చూసి పొంగిపోయినా.. పరాజయాలను గుర్తు చేసుకొని తాను కృంగిపోనని స్పష్టం చేసింది. 2024 ఒలింపిక్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్స్‌లోనే పరాజయం పొందడం తనను ఏమాత్రం నిరాశకు గురి చేయలేదని, తనలో పతకాల దాహం ఏమాత్రం తగ్గలేదని సింధు ఆత్మవిశ్వాసంతో చెబుతోంది.

శిక్షకులను మార్చుతూ వచ్చినా...!

హైదరాబాద్ గోపీచంద్ అకాడమీ నుంచి అంతర్జాతీయ బ్యాడ్మింటన్ దూసుకొచ్చి కళ్లు చెదిరే విజయాలతో ప్రపంచ మేటిగా గుర్తింపు పొందిన సింధు ప్రస్తుతం బెంగళూరులోని పడుకోన్-ద్రావిడ్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతోంది. గత కొద్ది సంవత్సరాలుగా శిక్షకుల సిబ్బందిని మార్చుతూ వచ్చినా సాధించింది అంతంత మాత్రమే. దక్షిణ కొరియా శిక్షకుడు పార్క్ టే సాంగ్, సాయి కోచ్ విధి చౌధరి, ఆల్ ఇంగ్లండ్ చాంపియన్ మహ్మద్ హఫీజ్ హషీమ్‌ల నేతృత్వంలో సాధన చేసిన సింధుకు ప్రస్తుతం అనూప్ శ్రీధర్, లీ హ్యూన్-ఇల్ వ్యక్తిగత శిక్షకులుగా సేవలు అందిస్తున్నారు.

శిక్షకులను తరచూ మార్చడం ద్వారా తాను కొత్త కొత్త విషయాలు నేర్చుకొంటూ ఆటతీరును మెరుగుపరచుకోగలుగుతున్నట్లు సింధు ప్రకటించింది. ఆరేళ్ల చిరుప్రాయంలోనే బ్యాడ్మింటన్ రాకెట్ చేతపట్టిన సింధు ఆల్-ఇంగ్లండ్ ఓపెన్ మినహా మిగిలిన బ్యాడ్మింటన్ ప్రధానటోర్నీలలో ఏదో ఒక పతకం సాధించడంతో పాటు వందకోట్ల రూపాయలకు పైగా ఆర్జించగలిగింది. విశాఖ పట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన రెండెకరాల స్థలంలో తనపేరుతో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ అకాడమీ ద్వారా భావిక్రీడాకారులను తయారు చేయాలని భావిస్తోంది.

అవార్డులు, రివార్డులు

భారత బ్యాడ్మింటన్ చరిత్రలో సింధు సాధించినన్ని అరుదైన, అపురూప విజయాలు మరెవ్వరూ సాధించలేదంటే అతిశయోక్తికాదు. ప్రపంచ బ్యాడ్మింటన్లో ఓ స్వర్ణంతో సహా ఐదు పతకాలు సాధించిన సింధుకు ఆసియా క్రీడలలో రెండు, కామన్వెల్త్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన అరుదైన ఘనత ఉంది. ప్రపంచ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గిన భారత తొలిమహిళగా రికార్డుల్లో చేరింది. ప్రపంచ బ్యాడ్మింటన్లో భారత తొలి విజేత ప్రకాశ్ పడుకోన్ సరసన నిలిచింది. స్విట్జర్లాండ్‌లోని బాసెల్ వేదికగా ముగిసిన 2019 ప్రపంచ బ్యాడ్మింటన్ బంగారు పతకంతో తన కెరియర్‌లోనే అత్యుత్తమ ఘనత సాధించింది. జకార్తా వేదికగా ముగిసిన 2018 ఆసియా క్రీడల మహిళల సింగిల్స్ ఫైనల్స్‌కు చేరడం ద్వారా ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాడ్మింటన్ ప్లేయర్‌గా సింధు నిలిచింది.

2013, 2014 ప్రపంచ బ్యాడ్మింటన్ టోర్నీలలో కాంస్య పతకాలు, 2017, 2018 టోర్నీలలో రజత పతకాలు సాధించిన సింధు.. 2019 టోర్నీలో మాత్రం బంగారు పతకంతో బ్యాడ్మింటన్ ఎవరెస్టును అధిరోహించగలిగింది. 2013లో అర్జున అవార్డు అందుకొన్న సింధును 2015లో పద్మశ్రీ పురస్కారం, 2016లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న పురస్కారాలతో భారత ప్రభుత్వం సత్కరించింది.

అంతేకాదు.. భారత పార్లమెంట్ ప్రశంసలు, ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు అందుకొన్న తొలి తెలుగు క్రీడాకారిణి సింధు మాత్రమే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న సింధు రానున్న నాలుగేళ్ల కాలంలో శ్రీమతి సింధుగా బ్యాడ్మింటన్లో మరిన్ని ఉన్నతశిఖరాలు అధిరోహించాలని కోరుకొందాం.!

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

వైభవోపేతంగా సాగర హారతి

చీరాల : బాపట్ల జిల్లా చీరాలలోని వాడరేవులోని ఆంజనేయస్వామి సన్నిధిలో జనవరి 13న పౌర్ణమి (సంక్రాంతి) సందర్భంగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో సామూహిక సాగరహారతి ఉత్సవం జరిగింది.

ఇంకా స్ఫటిక శివలింగానికి పంచామృతాలతో అఖండ అభిషేకం, మంత్ర పుష్పం సామూహిక సాగర హారతి కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. హిందూ చైతన్య వేదిక రాష్ట్ర సంయోజక్ వెంగళరావు పంచామృత అభిషేకం చేసి హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ చైతన్య వేదిక కార్యకర్తలు, చీరాల ప్రజలు హాజరయ్యారు.

సంఘమిత్ర నిరాశ్రయ బాలుర ఆవాసం 31 వ వార్షికోత్సవం

నంద్యాల : సంఘమిత్ర సేవాసమితి 31 వ వార్షికోత్సవం జనవరి 19వ తేది సాయంత్రం వై.యస్. ఆర్ కళ్యాణమండపం ప్రథమ నంది దేవ స్థానంలో జరిగింది. సేవాసమితి 50 మంది విద్యార్థుల వసతి, భోజనం, విద్య, వైద్యమే కాక వారి పూర్తి బాధ్యతలను చూస్తున్నది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూమా బ్రహ్మానందం రెడ్డి (మాజీ ఎంఎల్ఏ), ప్రధాన వక్తగా ఆలూరి రాఘవేంద్ర (ఆంధ్రప్రదేశ్ ప్రాంత సహ సంపర్క ప్రముఖ్) పాల్గొన్నారు. సంఘమిత్ర సేవా సమితి కార్యవర్గ సభ్యులు, నంద్యాలలోని ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతలు మరవద్దు..

జగిత్యాల : సేవాభారతి నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం ద్వారా సంస్కారం పొంది జీవితాల్లో స్థిరపడ్డ విద్యార్థులు తమ వంతు బాధ్యతగా సమాజానికి సేవ చేయాలని జనవరి 12న (స్వామి వివేకానంద జయంతి సందర్భంగా) జరిగిన వాల్మీకి ఆవాసం పూర్వ విద్యార్థుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ అన్నారు.

వాల్మీకి ఆవాసం ఆవరణలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశం సందర్భంగా చాలా కాలం తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఆవాసంతో గల తమ అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. తమకు పునర్జన్మ ప్రసాదించిన తల్లిలాంటి ఆవాసానికి ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాస కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జనని సకల భాషలకు సంస్కృతంబు..

వైభవంగా సంస్కృత భారతి 5వ సమ్మేళనం

భాగ్యనగర్: సంస్కృతం అన్ని భాషలకు జనని అనీ, భారతీయులందరూ సంస్కృతభాషను నేర్చుకోవాలనీ పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీస్వామి అన్నారు. సంస్కృత భారతి సమ్మేళనంలో ప్రారంభోపన్యాసం చేశారాయన. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్ వంటి 28 దేశాలలో, అమెరికాలోని 39 రాష్ట్రాలలో కార్యాలయాలు కలిగిన సంస్కృత భారతి 3 సంవత్సరాలకు ఒకసారి జరుపుకొనే రాష్ట్ర సమ్మేళనం ఈ సంవత్సరం భాగ్యనగర్ మూసారంబాగ్ లోని అరోరా పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో జనవరి 18, 19 తేదీలలో జరిగింది. సామాన్య జనులకు సంస్కృతభాషతో పరిచయం చేసేందుకు ఏర్పాటుచేసిన ప్రదర్శనలో 930 వస్తువులను సమ్మేళనంలో విద్యార్థులు కుటుంబ సమేతంగా తిలకించారు.

వేద పండితులు, తెలంగాణ సంస్కృతభారతి అధ్యక్షులు బ్రహ్మశ్రీ నరేంద్ర కాప్రే సమ్మేళనం గొప్పదనాన్ని వివరించి, సంస్కృత సంభాషణ ప్రచారం గత 44 సంవత్సరములుగా నిరంతరం జరుగుతున్నదని తెలియచేశారు. భారతీయులందరూ సంస్కృతంలో మాట్లాడుటకు అర్హులనీ, అందరూ సంస్కృతం నేర్చుకొవాలనీ, ప్రజలందరికీ సంస్కృత భాషను నేర్పించేందుకు అందరూ కటిబద్ధులు కావలెనని ఉద్బోధించారు.

ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కాచంద్రశేఖర్ మాట్లాడుతూ మహాకుంభమేళాకు అందరూ వేదాధ్యయనం, యోగ మొదలగునవి తెలుసుకొనుటకే కాక మన గురుపరంపరను, మన సంస్కృతిని తెలుసుకోవడానికి వస్తున్నారని చెప్పారు. ఈ విధమైన భావనలు ప్రపంచ దేశాలలోని ప్రజలకు కలగడానికి కారణం సంస్కృత భాష అని, భారతీయతకు మూలమైన సంస్కృతభాషను మనందరం కాపాడుకోవాలని అన్నారు.

ద్విశతసహస్రావధాని డా.మాడుగుల నాగఫణిశర్మ మాట్లాడుతూ భారతీయులు స్వదేశీయులు కావాలని, భారతీయ భాషలను మాట్లాడటం, భారతీయ వస్తువులను కొనడం వ్రతంగా భావించాలని అన్నారు.

ఇతర పెద్దలు మాట్లాడుతూ మన పర్యావరణాన్ని మనమే సంరక్షించుకోవాలనీ, మన

కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడానికి ప్రతిరోజూ కుటుంబ సభ్యులందరూ రాత్రి భోజనమైనా కలిసి చెయ్యాలనీ చెప్పారు. ఇది ఖర్చు ఏమీ లేకుండా మనమందరమూ చేయకలిగిన సులభమైన కుటుంబ వ్యవస్థ అని చెప్పారు.

ముఖ్య అతిథులుగా విచ్చేసిన అమెరికా సంస్కృత భారతి అధ్యక్షులు నటేశ జానకీరామన్ మాట్లాడుతూ అమెరికాలో సంస్కృత భాషాప్రచారం ఏ విధముగా జరుగుతున్నదో,

జస్టిస్ మాధవీదేవి

అమెరికాలో ఎంత శ్రద్ధగా అందరూ నేర్చుకొనుచున్నారో వివరించారు.

ప్రొ. నీలకంఠం, ఉపాధ్యక్షులు చిలుకమర్రి లక్ష్మీనరసింహాచార్యులు, అఖిలభారత సహ సంఘటన ప్రముఖులు దత్తాత్రేయ వర్ఝిళి సంస్కృత ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

తెలంగాణలోని 33 జిల్లాల నుండి పెద్ద యెత్తున సంస్కృత భారతి కార్యకర్తలు వచ్చి సేవా నిరతులై పాల్గొన్నారు.

జనవరి 19వ తేదీన సమ్మేళనం మహా వైభవంగా ముగిసింది. ముగింపు సభలో సంస్కృతి భారతి అఖిల భారత బాలకేంద్ర ప్రముఖులు ఉపద్రష్ట వెంకటరమణ మాట్లాడుతూ అణుబాంబు కంటే బలమైన ఆయుధం సంస్కృతభాష అని, దానిని కాపాడుకోవడం ద్వారానే భారతీయతను కాపాడుకొనగలమని అన్నారు. తెలంగాణలోనే కాక భారతదేశంలో కూడా చాలామంది సంస్కృతం నేర్చుకొనడానికి ముందుకు వస్తున్నారని, వారందరికీ సంస్కృతం నేర్పేందుకు మనం తయారు కావాలని, అందువల్ల త్వరత్వరగా సంస్కృతం నేర్చుకొని, శిక్షణను ఇవ్వడానికి సిద్ధపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు జడ్జి టి.మాధవీదేవి ప్రసంగిస్తూ, సంస్కృతం సులభమైన భాష అని, రాజ్యాంగం గుర్తించిన భాషలలో ఒకటని గుర్తు చేశారు. భారతీయ భాషలకు మూలం సంస్కృతం. దీనిని అభ్యసిస్తే ఆ భాషలో నిక్షిప్తమైన ఎన్నో వైజ్ఞానిక విషయాలు తెలుసుకునే అవకాశం వస్తుందని అన్నారు. వ్యాజ్యం సంస్కృతంలో వేస్తే తాను సంస్కృతం నేర్చుకొని ఆ భాషలో తీర్పు ఇస్తానని ఆమె అన్నారు. ★

బాల జాగృతి

తెలుసుకుందాం

చింతల వేంకటరమణ దేవాలయం

అనంతపురం జిల్లా తాడిపత్రిలో పెన్నా నది ఒడ్డున వెలసిన ప్రాచీన ఆలయమిది. ఇక్కడి స్వామివారిని చింతల వేంకటేశ్వరస్వామి లేదా చింతల వేంకటరమణస్వామి అని పిలుస్తారు. ఈ ఆలయం సుమారు 5 ఎకరాల స్థలంలో అద్భుత శిల్పకళా సంపదతో విస్తరించి ఉంది. ప్రౌఢరాయల కాలంలో తాడిపత్రిని పాలించిన పెమ్మసాని రామలింగనాయుడు, తిమ్మనాయుడులు 1510 - 1525 మధ్య ఈ ఆలయాన్ని నిర్మించారు. గర్భగుడిలోని మూల మూర్తి విగ్రహం సుమారు 10 అడుగుల ఎత్తులో ఉంటుంది. ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి నుంచి వరుసగా మూడు రోజుల పాటు సూర్యకిరణాలు స్వామి వారి పాదాలను తాకుతాయి. ఈ కిరణాలు స్వామి విగ్రహానికి సుమారు 70 అడుగుల దూరంలో ఉన్న రాతిరథంలోని రంధ్రాల గుండా ప్రవేశించి స్వామివారి మీద పడేలా ఏర్పాటు చేశారు.

కథ

తాబేలు - పక్షి

అనగనగా ఒక ఊరు. ఆ ఊరు చివరన గోదావరి నది ఒడ్డున ఉన్న చెట్టు నీడలో తాబేలు విశ్రాంతి తీసుకోవడానికి వచ్చింది.

విశ్రాంతి తీసుకుంటూ పైకి చూసిన తాబేలుకు ఒక పక్షి గూడు కనిపించింది.

ఇంతలో అక్కడికి పక్షి వచ్చింది. పక్షిని చూసి తాబేలు ఇలా అంది.. "మీ ఇల్లు ఎంత చెత్తగా ఉంది. విరిగిన కొమ్మలతో కట్టుకున్నారు. వర్షానికి, గాలికి ఉంటుందో లేదో తెలియదు, ఇక ఇది మీకేమి రక్షణ ఇస్తుంది. అంతకంటే దారుణమైనది ఏమిటంటే.. దానిని మీరే కష్టపడి నిర్మించుకోవాలి. అదే నాపై ఉన్న గూడును చూడు ఎంత బలంగా ఉందో. ఏ ఇతర గూడు ఇంత గట్టిగా ఉండదు." అంటూ హేళన చేసింది.

తాబేలు మాటలు విన్న పక్షి ఇలా చెప్పింది.. "నేను కట్టుకున్న గూడులో

పద్యం

వగవకు గడిచిన దానికి
పొగడకు దుర్మతులనెపుడు పొసగని పనికై
యొగి దీనత నొందకుమీ
తగ దైవగతిం బొసంగు ధరను కుమారా!

భావం : ఓ కుమార! అయిపోయిన పనిని గురించి చింతించవద్దు. దుష్టులను మెచ్చుకొనవద్దు. నీకు సాధ్యము కాని దానిని పొందలేకపోతినని చింతించుట పనికిరాదు. భగవంతుడు ఇచ్చిన దానితో తృప్తి చెందుము.

శ్లోకం

నాభిషేకో నసంస్కారో సింహస్య క్రియతే మృగైః
విక్రమార్జిత రాజ్యస్య స్వయమేవ మృగేంద్రతా

భావం : అడవిలోని జంతువులు సింహాన్ని పట్టాభిషేక సంస్కారంతో కాని, ఎన్నిక విధానంతో కానీ తమ రాజుగా చేసుకోలేదు. సింహం తన బలపరాక్రమాలతో మృగరాజు పదవి సాధించుకుంది.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

కోల్‌కతా	కృష్ణా
హరిద్వార్	హుగ్లీ
నాసిక్	గోమతి
లక్నో	గంగా
విజయవాడ	గోదావరి

సమాధానాలు : కోల్‌కతా-హుగ్లీ; హరిద్వార్-గంగా; నాసిక్-గోదావరి; లక్నో-గోమతి; విజయవాడ-కృష్ణా

భారత స్వాతంత్ర్య సమరయోధులు

జయశ్రీ రైజి

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సామాజిక కార్యకర్త. 1895 అక్టోబర్ 26న సూరత్‌లో జన్మించారు. 1930లో సహాయ నిరాకరణ ఉద్యమం సమయంలో విదేశీ వస్తువులను విక్రయించే దుకాణాల పికెటింగ్‌లో పాల్గొన్నారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు బ్రిటిష్ అధికారులు అరెస్టు చేసి ఆరు నెలల పాటు జైలు శిక్ష విధించారు. విడుదలైన తర్వాత స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడానికి, వాటి ప్రదర్శనల కోసం మహిళా సహకార దుకాణాలను ఏర్పాటు చేయడానికి సహాయపడ్డారు. స్వాతంత్ర్యానంతరం భారత మొట్టమొదటి లోక్‌సభలో బొంబాయి సబర్బన్ నుంచి ప్రాతినిధ్యం వహించారు. 1985లో మరణించారు.

నాతో పాటు నా కుటుంబం మొత్తం ఉండడానికి చోటు ఉంది. కానీ.. నీ గూడు నీకు తప్ప ఇంక ఎవ్వరికీ రక్షణ ఇవ్వలేదు. నువ్వు తిరగబడితే కనీసం నీ ప్రాణాన్ని కూడా రక్షించలేదు. నీ గూడుతో పోల్చుకుంటే నా గూడు ఎంతో విలువైనది అని బదులిచ్చింది.”

పక్షి మాటలు విన్న తాబేలుకు బుద్ధొచ్చింది. ఇతరులను హేళన చేస్తూ మాట్లాడటం తప్పు అని తెలుసుకుంది.

పక్షికి క్షమాపణలు చెప్పి, అక్కడి నుంచి వెళ్లిపోయింది. ★

జనరల్ నాలెడ్జ్

1. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఎక్కడుంది?
2. ‘దేశభక్త’ అనే బిరుదు కలిగిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు?
3. శాసనాల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?

సమాధానాలు : 1. బెంగళూరు; 2. బాలగంగాధర్ తిలక్; 3. ఎపిగ్రఫీ

మెదడుకు మేత

చూస్తే చిన్నోడు,
వాడి ఒంటి
నిండా నార
బట్టలు?

సమాధానం : జొన్నజొన్న

మంచిమాట

కనిపించేదాన్ని చూడటానికి
కళ్లు ఉంటే చాలు,
కనిపించనిదాన్ని చూడాలంటే
మాత్రం వివేకం కావాలి!

వారఫలాలు

27 జనవరి - 02 ఫిబ్రవరి 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆదాయం మెరుగ్గా ఉంటుంది. అప్పులు తీరి ఊరట చెందుతారు. సమాజంలో విశేష గౌరవం మీ అభిప్రాయాలను ఆమోదిస్తారు. స్థిరాస్తుల విషయంలో వివాదాలు తీరతాయి. ఇంతకాలం పడిన కష్టం ఫలిస్తుంది. ఉద్యోగులకు పనిభారం కొంత తగ్గవచ్చు. రాజకీయ, పారిశ్రామికవర్గాలకు ఇబ్బందులు తొలగుతాయి. 27,28 తేదీల్లో స్వల్ప శారీరక రుగ్మతలు. కుటుంబసభ్యులతో విభేదాలు. రామరక్షాస్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కొన్ని సమస్యలు నేర్పుగా పరిష్కరించుకుంటారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ప్రముఖుల నుంచి ఆహ్వానాలు. స్థిరాస్తి ఒప్పందాలు. మీ సత్తా, శక్తిసామర్థ్యాలను అందరూ గుర్తిస్తారు. సోదరులతో సఖ్యత. ఇంటి నిర్మాణయత్నాలు చేస్తారు. ఉద్యోగులు పనిభారం నుంచి బయటపడతారు. రచయితలు, క్రీడాకారులకు కొత్త ఆశలు. 28,29 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. శ్రీకృష్ణాష్టకం పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

చేపట్టిన కార్యక్రమాలు సజావుగా సాగు తాయి. కొన్ని వివాదాలను నేర్పుగా పరిష్కరించు కుంటారు. శత్రువులు కూడా స్నేహితులుగా మార తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. వాహనాలు, ఇళ్లు కొనుగోలు యత్నాలు. ఆలయాలు సందర్శిస్తారు. ఉద్యోగులకు అనుకున్న హోదాలు రాగలవు. 30,31 తేదీల్లో సన్నిహితులతో తగాదాలు. శారీరక రుగ్మతలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

దీర్ఘకాలిక రుణబాధల నుంచి బయటపడే అవకాశం. దేవాలయాలు సందర్శన. అందరిలోనూ మీ పట్ల గౌరవం. స్థిరాస్తుల వ్యవహారాలలో ఒప్పం దాలు. వ్యాపారులకు పెట్టు బడులు అనూహ్యంగా దక్కుతాయి. పారిశ్రామిక వేత్తలు, కళాకారులకు శుభవార్తలు అందుతాయి. క్రీడాకారులు, పరి శోధకులకు విజయాలు వరిస్తాయి. 1,2 తేదీల్లో అనుకోని ఖర్చులు. స్నేహితులతో విభేదాలు. హనుమాన్ ఛాలీసా పఠించండి..

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. వాహనాలు, భూములు కొనుగోలు. స్థిరాస్తి వివాదాల నుంచి గట్టెక్కుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సేవా కార్యక్రమాలపై దృష్టి. కళాకారులు, రాజకీయ వేత్తలకు చికాకులు, సమస్యలు తొలగుతాయి. 27,28 తేదీల్లో అనుకోని ఖర్చులు. శారీరక రుగ్మతలు. శివపంచాక్షరి పఠించండి.

కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

బంధువుల ప్రేమ మరింత లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు మీలో ఉత్సాహాన్నిస్తుంది. ఆదాయం గతం కంటే మెరుగు. వాహనాలు, భూములు కొనుగోలు. వ్యాపారస్తులకు మరింతగా లాభాలు. రాజకీయవేత్తలకు శుభవర్తమానాలు. రచయితలు, క్రీడాకారులకు కొత్త ఆశలు. 29,30 తేదీల్లో సన్నిహితులతో తగాదాలు. శారీరక రుగ్మతలు. ఆంజనేయ దండకం పఠించండి.

తుల: చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆలోచనలు అంతగా కలసిరాక మదనపడతారు. దైవకార్యాలలో పాల్గొంటారు. స్నేహితుల నుంచి అందిన సమాచారం ఉత్సాహాన్నిస్తుంది. శారీరక రుగ్మతలు కొంత ఇబ్బంది కలిగిస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. వ్యాపారులు ఆశించిన లాభాలు. ఉద్యోగులకు విధుల్లో మనశ్శాంతి . 30,31 తేదీల్లో వృథా ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. అన్నపూర్ణాష్టకం పఠించండి..

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ముఖ్యమైన కాంట్రాక్టులు తప్పిపోతాయి. ఆలయాలు సందర్శిస్తారు. స్థిరాస్తుల సమస్య. శారీరక రుగ్మతలు. కొన్ని ముఖ్య నిర్ణయాలు మార్చుకుంటారు. గృహ నిర్మాణయత్నాలు మందగిస్తాయి. వ్యాపారులకు చికాకులు. ఉద్యోగులకు అదనపు పనిభారం. పారి శ్రామిక, రాజకీయవర్గాలకు ఒడిదుడుకులు. 31,1 తేదీల్లో ధనలాభం.. శుభవార్తలు. స్థిరాస్తి వృద్ధి. లక్ష్మీ నృసింహస్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ప్రారంభంలో కొన్ని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి. ఉద్యోగార్హుల యత్నాలు కొలిక్కి. స్థిరాస్తి వ్యవహారాలలో చికాకులు తొలగుతాయి. ఒక ఆహ్వానం మరింత సంతోషం. రచయితలు, క్రీడాకారులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. 1,2 తేదీల్లో శ్రమాధిక్యం. శారీరక రుగ్మతలు. గణేశాష్టకం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆలోచనలు అమలు చేసేందుకు యత్నిస్తారు. దైవకార్యాలలో పాల్గొంటారు. ఆస్తుల ఒప్పందాలలో కొంత జాప్యం. కాంట్రాక్టులు దక్కే సూచనలు. గృహ సమాజంలో గౌరవమర్యాదలు. వ్యాపారులకు కొంతమేర లాభాలు. ఉద్యోగులకు విధుల్లో బాధ్యతలు పెరుగుతాయి. కళాకారులు, రాజకీయవేత్తలకు కష్టానికి ఫలితం. 28,29 తేదీల్లో వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆదిత్య హృదయం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కొన్ని అప్పులు సైతం తీరే అవకాశం. ఉద్యోగార్హు లకు కొత్త ఆశలు. ఆలయాలు సందర్శిస్తారు. ప్రముఖుల నుంచి శుభవార్తలు. స్థిరాస్తి వివాదాలు తీరుతాయి. వ్యాపారులకు విస్తరణ కార్యక్రమాలు సఫలమవుతాయి, అనుకున్నంత లాభాలు. రాజకీయ, పారిశ్రామికవర్గాలకు శుభవార్తలు. 29,30 తేదీల్లో శారీరక రుగ్మతలు. దూరప్రయాణాలు. సుబ్రహ్మణ్యా ష్టకం పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ప్రముఖులతో పరిచయాలు ఏర్పడవచ్చు.. చిన్ననాటి స్నేహితులతో కష్టసుఖాలు పంచు కుంటారు. నిరుద్యోగులకు అవకాశాలు. ఉద్యోగులకు బాధ్యతల భారం నుంచి కొంత విముక్తి. పారిశ్రామిక, రాజకీయవర్గాలకు కలసివస్తుంది. రచయితలు, క్రీడాకారులు లక్ష్యసాధనలో ముందడుగు వేస్తారు. 30,31 తేదీల్లో స్నేహితులతో తగాదాలు. స్వల్ప శారీరక రుగ్మతలు. ఆకస్మిక ప్రయాణాలు శివాష్టకం పఠించండి.

పదరసం-498



ఆధారాలు

1) విపత్తుల వల్ల నష్టపోయిన వారిని మరొకచోటకు తెచ్చి ఆదుకోవడం (5)

4) చెయ్యడం కుదరదు (4)

6) గుడిలో పెట్టేది (3)

7) రేపటి కోసం దాచుకోవడం (2)

8) అటు నుంచి మొదలు (4)

9) ఒక చెట్టు తిరగబడింది (3)

11) ధైర్యం, ఆయాసం (2)

15) తిరగబడ్డ మహా దానశీలి (3)

16) దీనిని ఇచ్చి పుచ్చుకోవాలంటారు (3)

17) సంప్రతింపులు (4)

19) తిరగబడ్డ సరోవరం (3)

21) యోజనం (3)

23) అటు నుంచి వచ్చిన పల్లకీ (3)

24) తిరగబడ్డ సారం, విషయం లాంటిది (2)

26) డబ్బుతోటి చెప్పే డబ్బు, పది, పదిరూపాయలు (2)

27)....చిక్కినా అందమే అని సామెత (4)

నిలువు

1) అలెగ్జాండర్‌కు చుక్కలు చూపించినవాడు (6)

2) మధ్యేమార్గమైన ఒప్పందం (2)

3) సంస్కృతి తోటిది (4)

4) పుకార్లు (4)

5) ఖైదు (4)

10) ఊటీ అసలు పేరు (6)

12) కార్యాచరణలోకి తేవడం (3)

13) సమావేశం లాంటిది, సభ (3)

14) తెలుగులో "క్యూ" (3)

18) ఉజ్జాయింపుగా వేసే లెక్కలు సరిగా లేవు (4)

20) గొడవ (3)

21) విపత్తు, కష్టం (3)

22) తలపు (3)

25) పనికిరాని భూమి (2)

పదరసం - 497 సమాధానాలు

అ[1]	క్క	సు[2]		సం[3]	బ[4]	రా	లు[5]		అ[6]
ట్టి		లో			బా		దు		తి
ది[7]	న	చ	ర్య		లి		బ[8]	డి	తె
ట్టిం		నా		ఆ[9]	హు	తి[10]			లి
గా		లు[11]	లా	పే		ద్ధ		రా[12]	వి
	అ[13]			క్ష[14]	మా[15]	ప	ణ[16]		
మి[17]	తి		జ[18]		రే		ప[19]	ల్ల	కి[20]
	క్ర[21]	ర్కు	మా	వి	డు		రూ		ల
	మ		జె			మం[22]	ని	దా	కి
జా[23]	ణ		ట్టి[24]	పొ	ట్టి	చి			ల

సంక్రాంతి బరిలో పందెం కోళ్ల మాదిరిగా ఈ యేడాది ముగ్గురు స్టార్ హీరోల సినిమాలు జనం ముందుకు వచ్చాయి. జనవరి 10న రామ్ చరణ్‌తో 'దిల్' రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్' విడుదల కాగా దీనికి మిశ్రమ స్పందన లభించింది. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన 'డాకు మహారాజ్' జనవరి 12న విడుదలైంది. ఆ వెనుకే వెంకటేశ్ హీరోగా 'దిల్' రాజు నిర్మించిన మరో సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం' రిలీజ్ అయ్యింది. విశేషం ఏమంటే బాలకృష్ణ సినిమా 'డాకు మహారాజ్'నూ తెలంగాణలో 'దిల్' రాజే పంపిణీ చేశారు.

పండగ విజేత 'సంక్రాంతికి వస్తున్నాం'

సరిగ్గా 11 సంవత్సరాల క్రితం సంక్రాంతికి 'దిల్' రాజు నిర్మించిన 'ఎవడు' సినిమా జనవరి 12న వచ్చింది. అయితే ఈ సినిమా విజయం సాధించినా, భారీ కలెక్షన్లను కొల్లగొట్టలేకపోయింది. రామ్ చరణ్, అల్లు అర్జున్ కాంబోలో రావడంపై మెగాభిమానులు చాలా అంచనాలు పెట్టుకున్నారు. వాటిని ఇది అందుకోలేకపోయింది. మళ్లీ ఇంతకాలానికి రామ్ చరణ్‌తో తమిళ దిగ్దర్శకుడు శంకర్‌తో సినిమా తీసే ఛాన్స్ 'దిల్' రాజుకు వచ్చింది. రాజీపడకుండా ఈ సినిమాను భారీ స్థాయిలో తీశారు కానీ ఇది నిర్మాతలకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. ఇప్పుడీ లోటును పూడ్చడం కోసం 'దిల్' రాజుకు రామ్ చరణ్ ఓ సినిమాను ఉచితంగా చేయబోతున్నాడనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం సానా బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా చేస్తున్న రామ్ చరణ్ ఆ తర్వాత సుకుమార్ మూవీ చేయాల్సి ఉంది. దీని తర్వాత 'దిల్' రాజుతో సినిమా ఉంటుందని, ఆ ప్రకటన మార్చిలో వస్తుందని అంటున్నారు.

బాలకృష్ణ 'డాకు మహారాజ్' చక్కని విజయాన్ని అందుకుంది. మొదటి మూడు రోజుల్లోనే ఇది రూ. వంద కోట్ల గ్రాస్‌ను దాటేసింది. అంతేకాదు బాలకృష్ణకు వరుసగా నాలుగో విజయాన్ని అందించింది. రెండేళ్ల క్రితం సంక్రాంతి కానుకగా వచ్చిన 'వీర సింహారెడ్డి' చక్కని విజయాన్ని అందుకున్నట్లే ఇదీ అదే స్థాయిలో నిలిచింది. ఇక 'డాకు మహారాజ్' కథ విషయానికి వస్తే... రాయలసీమకు చెందిన సీతారాం అనే ఇంజనీర్ చంబల్‌లోని కొన్ని ప్రాంతాల ప్రజల దాహార్తిని తీర్చాలని కంకణం కట్టుకుంటాడు. అయితే అక్కడి ఠాకూర్లు అందుకు అడ్డుపడతారు. వారి అడ్డు తొలగించి, డ్యాం కట్టి... ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటాడు. ఈ క్రమంలో సీతారాం ఎలాంటి ఆటుపోట్లు తట్టుకోవాల్సి వచ్చింది, ఠాకూర్లతో తలపడే క్రమంలో అతను 'డాకు మహారాజ్'గా ఎలా మారాడు? అక్కడి ప్రజలను తన సైన్యంగా ఎలా మలచుకున్నాడు? దేశాన్ని అస్థిర పరచాలనుకొన్న వారి ఆట ఎలా కట్టించాడు? అన్నది ప్రధానాంశం. సినిమా ఆసాంతం చకచకా వెళ్లిపోతుంది. అయితే విపరీతమైన హింస! బాలకృష్ణ అభిమానులను ఆకట్టుకోవాలనే తాపత్రయంతో దర్శకుడు బాబీ యాక్షన్ సన్నివేశాలను శ్రుతిమించి తీశాడు. అలానే మహిళ పోలీసు అధికారితో డాన్సులు చేయించిన తీరు సైతం అభ్యంతరకరంగా ఉంది, అది డ్రీమ్ సాంగ్ అయినప్పటికీ! ఏదేమైనా మాస్ ఆడియెన్స్‌కు, బాలకృష్ణ అభిమానులకు 'డాకు మహారాజ్' నచ్చే చిత్రమే!

ఇక సంక్రాంతి బరిలో కాస్తంత ఆలస్యంగా దిగిన సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. జంధ్యాల మార్కు కామెడీ సినిమా ఇది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం వెంకటేశ్ కెరీర్‌లో చక్కని విజయవంతమైన చిత్రంగా నిలిచిపోతుంది. ఎందుకంటే ఈ మధ్య కాలంలో వెంకటేశ్‌కు సోలో హీరోగా ఈ స్థాయి విజయం దక్కలేదు. గత యేడాది సంక్రాంతికి విడుదలైన యాక్షన్ మూవీ 'సైంధవ' సైతం పరాజయం పాలైంది. అక్కడక్కడ హాస్యం శ్రుతిమించి, అడల్ట్ కామెడీగా అనిపించినా...ఇవాళ ఓటీటీలో వస్తున్న పచ్చి బూతు సినిమాలు, సన్నివేశాలతో పోల్చితే ఇదేమంత అభ్యంతరకరం కాదనిపిస్తుంది. బేసికల్‌గా అనిల్ రావిపూడి మంచి రచయిత కావడంతో తన హీరోలకున్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని చక్కని సంభాషణలు రాయగలడు. అలాగే వీరి కెరీర్‌ను బేస్ చేసుకుని సన్నివేశాలు సృష్టించగలడు. ఈ సినిమా విషయంలోనూ అదే జరిగింది. ఓ చిన్నపాట క్రైమ్ ఎలిమెంట్‌ను తీసుకుని, దాని చుట్టూ ఫ్యామిలీ రిలేషన్స్ నిర్మించుకుంటూ రెండున్నర గంటల పాటు వినోదాన్ని పంచే ప్రయత్నం చేశాడు అనిల్ రావిపూడి.

ఈ స్క్రిప్ట్ మీద పూర్తి విశ్వాసం ఉండటంతో వెంకటేశ్ కూడా బాగా సహకరించాడు. ఈ సినిమా వెంకటేశ్ ఓ చక్కని పాట కూడా పాడాడు. అలాగే చాలా యేళ్ల తర్వాత సంగీత దర్శకుడు, గాయకుడు రమణ గోగుల సైతం ఓ పాట పాడటంతో సినిమా మ్యూజికల్ హిట్‌గా మారిపోయింది. వెంకటేశ్ మాజీ ప్రియురాలిగా మీనాక్షి చౌదరి, భార్య ఐశ్వర్యా రాజేశ్ చక్కగా నటించారు. ఆయా పాత్రలలో ఒదిగిపోయారు. ఇక వెంకటేశ్ కొడుకు బుల్లి రాజుగా నటించిన రేవంత్‌తో అక్కడక్కడ ముదురు మాటలు మాట్లాడించినా... అందంతా ఓటీటీలో వచ్చే వెబ్ సీరిస్ ప్రభావంగా చెప్పించడం బాగుంది. ఆ మధ్య వచ్చిన వెంకటేశ్ 'రానా నాయుడు' వెబ్ సీరిస్‌నూ పరోక్షంగా విమర్శించినట్టే! మొదటి రెండు సినిమాలకు తమన్ సంగీతం అందిస్తే... ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ ఇచ్చాడు. వెంకటేశ్ నటించిన పలు చిత్రాలు సంక్రాంతి బరిలో నిలిచి అతనికి చక్కని పేరును, కలెక్షన్స్ తెచ్చిపెట్టాయి. వెంకటేశ్ ఐదు సినిమాలకు ఉత్తమ నటుడిగా నంది అవార్డును అందుకుంటే అందులో మూడు చిత్రాలు సంక్రాంతికి విడుదైనవే కావడం విశేషం. అలానే పాతికేళ్ల క్రితం జనవరి 14 వచ్చిన 'కలిసుందాం రా' మూవీ కమర్షియల్ సక్సెస్‌తో పాటు వెంకటేశ్‌ను నంది అవార్డును అందించింది. ఇప్పుడు 'సంక్రాంతికి వస్తున్నాం' సైతం అదే తేదీన విడుదలై ఆ స్థాయి విజయాన్ని పొందడం విశేషం. మొత్తం మీద ఈసారి సంక్రాంతి విజేతగా వెంకటేశ్ నిలిచారు. మరో విశేషం ఏమంటే... ఆరేళ్ల క్రితం సంక్రాంతి బరిలోనే వెంకటేశ్ 'ఎఫ్ 2', బాలకృష్ణ 'కథానాయకుడు', రామ్ చరణ్ 'వినయ విధేయ రామ' చిత్రాలు పోటీపడ్డాయి. అప్పుడూ వెంకటేశ్ సినిమా 'ఎఫ్ -2'నే అగ్రస్థానంలో నిలిచింది. ఇప్పుడు అదే ఫీట్ రిపీట్ అయ్యింది!

అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

ప్రపంచంలోనే అతి పెద్ద టెంట్ సిటీ

మహా కుంభమేళా మహా వేడుక చరిత్రలో నిలిచిపోతుందని చెప్పడానికి చాలా రుజువులు ఉన్నాయి. ప్రయాగ్‌రాజ్‌లో ఆ స్థాయిలోనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం నిర్మించిన టెంట్ సిటీ ప్రపంచంలోనే అతి పెద్దదిగా చరిత్ర సృష్టించింది. ఇందులో లక్షలలో జనం ఉండవచ్చు. సాధారణ ప్రజలు ఉండడానికి ఉచిత టెంట్‌లతో పాటు శక్తిని బట్టి రుసుము చెల్లించి ఉండడానికి కూడా ఏర్పాట్లు చేశారు. దీనికే సంగమ్ సిటీ పేరు పెట్టారు. దీనిని 4000 ఎకరాలలో రూపొందించారు. 45 రోజులు సాగే మేళాలో 40 నుంచి 45 కోట్ల మంది పుణ్యస్నానాలు చేస్తారని అంచనా. ఈ సిటీలో భద్రత కోసం 23 వేలు సీసీ టీవీలు, 67 వేలు వీధి దీపాలు ఏర్పాటు చేశారు. కుంభమేళాను కేవలం ఒక మత కార్యక్రమంగానే ఎవరూ భావించడం లేదు. ఇది భారతీయుల ఐక్యతకు, సనాతన ధర్మంలోని ఏకాత్మతకు నిదర్శనంగా చూస్తున్నారు.

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 14

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.360/-



వెల : ₹.200/-



వెల : ₹.499/-



వెల : ₹.300/-



వెల : ₹.120/-



వెల : ₹.300/-

వెల : ₹.250/-



వెల : ₹.350/-



వెల: PB ₹.399/-



వెల :₹.450/-



వెల : ₹.549/-



వెల : ₹.400/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687